సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com

సూర్య www.suryaa.com 19 వ వసంతంలోకి ...

visit us @ http://epaper.suryaa.com

గురువారం | 18 డిసెంబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 58

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతఋతువు, మార్గశిర మాసం బహుళ పక్షం చతుర్దశి తె.4.26, అనూరాధ రా.8.19, వర్జ్యం రా.2.30 నుంచి 4.16 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.59 నుంచి 10.43 వరకు తిరిగి మ.2.23 నుంచి 3.07 వరకు



## భారత్, ఇథియోపియా
# నేచురల్ పార్ట్‌నర్స్

6 లో

● రెండు దేశాల మధ్య మంచి సంబంధాలు ● ఇథియోపియా దేశ పార్లమెంటులో మోడీ ప్రసంగం ● ఇథియోపియాతో ప్రధాని మోడీ ద్వైపాక్షిక చర్చలు ● పలు కీలక ఒప్పందాలపై సంతకాలు ● ప్రధాని మోడీకి ఇథియోపియాలో ఘనస్వాగతం ● స్వయంగా కారు డ్రైవ్ చేసిన ఇథియోపియా పీఎం అహ్మద్ అలీ

ప్రాంతీయ శాంతి, భద్రత, అనుసంధానంలో భారత్, ఇథియోపియా సహజ భాగస్వాములని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఇథియోపియాలో ఉంటే సొంతింట్లో ఉన్నట్లుందని తెలిపారు. ఈ మేరకు ఆ దేశ పార్లమెంటులో బుధవారరం మోదీ ప్రసంగించారు. ఇథియోపియా, గుజరాత్ రెండు కూడా సింహాలకు ప్రసిద్ధి. ఈ దేశంతో భారత్‌కు సత్సంబంధాలు ఉన్నాయి. ప్రపంచమంతా వసుధైక కుటుంబమైంది. భారతీయ టీచర్లు చాలా మంది ఇథియోపియాలో సేవలు అందిస్తున్నారు. ఇక్కడ అత్యధిక విదేశీ పెట్టుబడిదారులుగా భారతీయులే ఉన్నారు. వీరు వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టి ఉపాధి కల్పిస్తున్నారు" అని మోదీ తెలిపారు. ఇథియోపియా పార్లమెంట్, ప్రజలు, ప్రజాస్వామ్య ప్రయాణం పట్ల తనకు లోతైన గౌరవం ఉందని ప్రధానమంత్రి అన్నారు.

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

● మీడియా, రియల్టీ రంగాల్లో అమ్మకాల ఒత్తిడి ● రికార్డు స్థాయికి చేరిన వెండి ఫ్యూచర్స్ ధరలు ● ఆర్బీఐ జోక్యంతో బలపడిన భారత రూపాయి

## పార్టీ మారినట్లు ఆధారాలు లేవు

● ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను తోసిపుచ్చిన స్పీకర్ ● నేడు మరో ముగ్గురు ఎమ్మెల్యేలపై వెలువరించనున్న తీర్పు



2 లో

## మూడో దశలోనూ
# కాంగ్రెస్‌దే పైచేయి

● 3,752 సర్పంచ్ పదవులకు జరిగిన పోలింగ్ ● పలు చోట్ల టాస్‌లోనూ గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థులు ● పంచాయతీ పోరులో సత్తా చాటిన ట్రాన్స్‌జెండర్ ● రెండు జీపీలలో ఎన్నికలపై న్యాయస్థానం స్టే ● పలు ప్రాంతాలలో కాంగ్రెస్-బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య ఘర్షణ



2 లో

తెలంగాణలో మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ మద్దతుదారులు పైచేయి సాధించారు. మొత్తం 4,158 స్థానాల్లో ఎక్కువ చోట్ల గెలిచి ఆధిక్యాన్ని చాటారు. భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, జగిత్యాల, జయశంకర్ భూపాల్‌పల్లి, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, మంచిర్యాల, నాగర్ కర్నూల్, నల్గొండ, నిజామాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, సంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, కామారెడ్డి, ఖమ్మం, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ మద్దతుదారులు కైవసం చేసుకున్నారు. రాత్రి 8 గంటల వరకు కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవాలతో కలిపి 1850, భారత రాష్ట్ర సమితి 960, భాజపా 180, ఇతరులు 390 సర్పంచ్ స్థానాల్లో గెలుపొందారు. మూడో దశ ఎన్నికల కోసం 182 మండలాల్లో మొత్తం 4,159 గ్రామ పంచాయతీలకు నోటిఫికేషన్ వెలువడగా... అందులో 11 సర్పంచి పదవులకు నామినేషన్లు దాఖలు కాలేదు. 394 పదవులు ఏకగ్రీవమయ్యాయి. రెండు జీపీలలో ఎన్నికలపై న్యాయస్థానం స్టే విధించింది. మిగిలిన 3,752 సర్పంచి పదవులకు బుధవారం పోలింగ్ జరిగింది.

వివరాలు-2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఇది రాష్ట్రానికి
# గర్వకారణం

● ప్రశాంతంగా ముగిసిన పంచాయతీ ఎన్నికలు ● సజావుగా ఎన్నికలు నిర్వహించిన పంచాయతీరాజ్ సిబ్బందికి, ఇతర శాఖలకు అభినందనలు ● నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు ● మంత్రి సీతక్క

గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, సజావుగా, విజయవంతంగా పూర్తి చేసిన పంచాయతీరాజ్ శాఖ సిబ్బందికి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అభినందనలు తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే ఈ కీలక ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ముగియడం రాష్ట్రానికి గర్వకారణమని మంత్రి పేర్కొన్నారు.



2 లో

## పసుపు రైతాంగం సంక్షేమం కోసం
# టర్మరిక్ సమ్మిట్




2 లో

● రైతు ఆధారిత పథకాలకు సమ్మిట్‌లో మేధో మథనం జరగాలి ● పసుపు రైతుకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన బాధ్యత పసుపు బోర్డు తీసుకోవాలి ● వ్యవసాయ ఉత్పత్తులు దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకం ● టర్మరిక్ వాల్యు చైన్ సమ్మిట్ -2025లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

## హైదరాబాద్‌కు చేరుకున్న
# రాష్ట్రపతి ముర్ము



2 లో

● శీతాకాల విడిది కోసం విచ్చేసిన ద్రౌపదీ ముర్ము ● స్వాగతం పలికిన వర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క

శీతాకాలం విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము హైదరాబాద్ చేరుకున్నారు. హకీంపేటలోని ఎయిర్‌ఫోర్స్ శిక్షణ కేంద్రానికి ప్రత్యేక విమానం ద్వారా చేరుకున్న ఆమెకు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క తదితరులు స్వాగతం పలికారు. 18న నిలయంలో విశ్రాంతి తీసుకుంటారు.

## అంతా ఇంతే!




ఇక ధైర్యంగా కండువా వేసుకుని వెళ్లండి

## 24 గంటల్లో వారికి
# వివరాలు ఇవ్వండి



2 లో

● జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజన పిటిషన్లపై తీర్పు రిజర్వ్ ●జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనపై దాఖలైన పిటిషన్లపై హైకోర్టు తీర్పు ● పరిపాలనా సౌలభ్యం కోసమే జీహెచ్ఎంసీలో మున్సిపాలిటీల విలీనం జరిగిందన్న ఏజీ ● ప్రభుత్వాకి కీలక ఆదేశాలు జారీ చేసిన హైకోర్టు

## ప్రజల మద్దతు
# కాంగ్రెస్‌కు ఉండాలి

● ప్రజా పాలనలో సంక్షేమం, అభివృద్ధి జరుగుతోంది ● గ్రామాల అభివృద్ధి అధికార పార్టీతోనే సాధ్యం ● రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి అధికార కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఇందిరమ్మ ప్రజా పాలనలో సంక్షేమం, అభివృద్ధి జరుగుతోందని, ప్రజల మద్దతు కాంగ్రెస్‌కు ఉండాలని సూచించారు. బుధవారం హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన చిగురు మామిడి మండలం ఇందుర్తి గ్రామ సర్పంచ్ చింతపూల నరేందర్, వార్డ్ సభ్యులను హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి పొన్నం అభినందించి, సత్కరించారు.



2 లో



2 లో

## తెలుగు రాష్ట్రాల్లో
# చలి పంజా

● రెండు రోజుల పాటు చలి తీవ్రత పెరిగే అవకాశం ● తెలంగాణలో కొన్ని ప్రాంతాల్లో సింగిల్ డిజిట్‌కు పడిపోయిన ఉష్ణోగ్రతలు




# మూడో దశలోనూ కాంగ్రెస్‌దే పైచేయి



● 3,752 సర్పంచి పదవులకు జరిగిన పోలింగ్ ● పలు చోట్ల టాస్‌లోనూ గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థులు ● పంచాయతీ పోరులో సత్తా చాటిన ట్రాన్స్‌జెండర్ ● రెండు జీపీలలో ఎన్నికలపై న్యాయస్థానం స్టే ● పలు ప్రాంతాలలో కాంగ్రెస్- బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య ఘర్షణ

హైదరాబాద్: తెలంగాణలో మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ మద్దతుదారులు పైచేయి సాధించారు. మొత్తం 4,158 స్థానాల్లో ఎక్కువ చోట్ల గెలిచి ఆధిక్యాన్ని చాటారు. భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, జగిత్యాల, జయశంకర్ భూపాల్‌పల్లి, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, మంచిర్యాల, నాగర్ కర్నూల్, నల్గొండ, నిజామాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, సంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, కామారెడ్డి, ఖమ్మం, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ మద్దతుదారులు కైవసం చేసుకున్నారు. రాత్రి 8 గంటల వరకు కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవాలతో కలిపి 1850, భారత రాష్ట్ర సమితి 960, భాజపా 180, ఇతరులు 390 సర్పంచ్ స్థానాల్లో గెలు పొందారు.

మూడో దశ ఎన్నికల కోసం 182 మండలాల్లో మొత్తం 4,159 గ్రామ పంచాయతీలకు నోటిఫికేషన్ వెలువడగా... అందులో 11 సర్పంచి పదవులకు నామినేషన్లు దాఖలు కాలేదు. 394 పదవులు ఏకగ్రీవమయ్యాయి. రెండు జీపీలలో ఎన్నికలపై న్యాయస్థానం స్టే విధించింది. మిగిలిన 3,752 సర్పంచి పదవులకు బుధవారం పోలింగ్ జరిగింది.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పంచాయతీ ఎన్నికల కౌంటింగ్ ఉద్రిక్తతలకు దారితీసింది. ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లా సీతగొంది కౌంటింగ్ కేంద్రం వద్ద పరిస్థితి హింసాత్మకంగా మారింది. కేంద్రం వద్ద గుమిగూడిన జనాలను ఎస్ఐ పురుషోత్తం చెదరగొట్టే ప్రయత్నం చేయగా, పరుగులు తీసే క్రమంలో ఒక వ్యక్తి గోడ దూకుతూ కిందపడిపోయాడు. దీంతో ఆగ్రహించిన ఆందోళనకారులు పోలీసులపై రాళ్లు రువ్వారు. ఈ దాడిలో ఎస్ఐ పురుషోత్తం తలకు తీవ్ర గాయమైంది. ఆందోళనకారులు అక్కడితో ఆగకుండా పోలీస్ వాహనాన్ని కూడా ధ్వంసం చేశారు. ఈ ఘటనతో సీతగొందిలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గాయపడిన ఎస్ఐని ఆసుపత్రికి తరలించారు.

తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో నాగర్ కర్నూలు జిల్లాలో ఒక ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో తమకూ సముచిత స్థానం ఉందని నిరూపిస్తూ చారకొండ మండలంలో ఓ ట్రాన్స్‌జెండర్ ఎన్నికల్లో సత్తా చాటారు. చారకొండ మండలంలోని 11వ వార్డు మెంబర్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేసిన ట్రాన్స్‌జెండర్ నందిని విజయం సాధించారు. తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థిపై 64 ఓట్ల మెజారిటీతో నందిని గెలుపొందారు.

విజయం అనంతరం నందిని మాట్లాడుతూ.. తనకు పోటీ చేసే అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి రుణపడి ఉంటానని ఉద్వేగంగా తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో ట్రాన్స్‌జెండర్లకు తగిన గౌరవం దక్కుతోందని, ఉద్యోగాలు కల్పించి తమలో ఆత్మవిశ్వాసాన్ని నింపారని కొనియాడారు. కేవలం ఉద్యోగాలే కాకుండా రాజకీయాల్లోనూ తాము రాణించగలమనే నమ్మకాన్ని సీఎం కల్పించారని, వార్డు అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నందిని పేర్కొన్నారు.

సంగారెడ్డి జిల్లా నాగల్ గిద్ద (మం) శాంతినగర్ తండాలో స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్‌లో ఉత్కంఠ భరిత సన్నివేశం చోటుచేసుకుంది. నాగల్ గిద్ద మండలం శాంతినగర్ తండా గ్రామ పంచాయతీ ఫలితం టైగా ముగిసింది. ఇక్కడ పోటీ చేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులిద్దరికీ సమాన సంఖ్యలో ఓట్లు పోలయ్యాయి. దీంతో విజేతను నిర్ణయించేందుకు ఎన్నికల అధికారులు నిబంధనల ప్రకారం టాస్ లేదా లక్కీ డ్రా పద్ధతిని పాటించాలని సూచించారు.

అయితే, ఇందుకు ఇరువురు అభ్యర్థులు ససేమిరా అంగీకరించలేదు. తమకు టాస్ పద్ధతి వద్దంటూ భీష్మించుకు కూర్చున్నారు. అధికారులు నచ్చజెప్పే ప్రయత్నం చేసినా వారు వెనక్కి తగ్గకపోవడంతో కౌంటింగ్ కేంద్రం వద్ద తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇరు వర్గాల ఆందోళనతో అక్కడ హైడ్రామా నడుస్తోంది. పోలీసులు, అధికారులు అభ్యర్థులను శాంతింపజేసే పనిలో నిమగ్నమయ్యారు.

తెలంగాణలో జరుగుతున్న మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా అధికార కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతోంది. జిల్లాల వారీగా ఫలితాలను పరిశీలిస్తే.. వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ ఏకపక్ష విజయాలను నమోదు చేసింది. ఇక్కడ కాంగ్రెస్ 33 స్థానాల్లో విజయం సాధించగా, బీఆర్ఎస్ 7 స్థానాలకే పరిమితమైంది. హన్మకొండ జిల్లాలో కాంగ్రెస్ 18 స్థానాల్లో గెలుపొందగా, బీఆర్ఎస్ 10 స్థానాల్లో ,బీజేపీ 1 స్థానంలో విజయం సాధించింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కాంగ్రెస్ 28 స్థానాలను కైవసం చేసుకోగా, బీఆర్ఎస్ 8 స్థానాల్లో, ఇతరులు 4 స్థానాల్లో గెలుపొందారు. ములుగు జిల్లాలో కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 2, ఇతరులు 3 స్థానాల్లో విజయం సాధించారు. అయితే, జనగామ జిల్లాలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. ఇక్కడ బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌కు గట్టి పోటీనిస్తూ ముందంజలో ఉంది. జనగామలో బీఆర్ఎస్ 19 స్థానాలు గెలుచుకోగా, కాంగ్రెస్ 16 స్థానాల్లో విజయం సాధించింది.

హనుమకొండ జిల్లా నడికుడ మండలం వరికోల్‌లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. గ్రామంలోని కౌంటింగ్ కేంద్రం వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆందోళనకు దిగాయి. బీఆర్ఎస్ అభ్యర్థుల ఏజెంట్లు రిగ్గింగ్‌కు పాల్పడ్డారని వారు ఆరోపించారు. ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి తన అనుచరులతో దొంగ ఓట్లు వేయించారని ఆరోపిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి నిరసనగా కౌంటింగ్‌ను బహిష్కరించి రోడ్డుపై బైఠాయించారు.

# ప్రజల మద్దతు కాంగ్రెస్‌కు ఉండాలి

● ప్రజా పాలనలో సంక్షేమం, అభివృద్ధి జరుగుతోంది ● గ్రామాల అభివృద్ధి అధికార పార్టీ తోనే సాధ్యం ● రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి అధికార కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఇందిరమ్మ ప్రజా పాలనలో సంక్షేమం, అభివృద్ధి జరుగుతోందని, ప్రజల మద్దతు కాంగ్రెస్‌కు ఉండాలని సూచించారు. బుధవారం హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన చిగురు మామిడి మండలం ఇందుర్తి గ్రామ సర్పంచ్ చింతపూల నరేందర్, వార్డ్ సభ్యులను హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి పొన్నం అభినందించి, సత్కరించారు. రాష్ట్రంలో కొత్త మండలాల ఏర్పాటు జరిగితే ఇందుర్తి గ్రామాన్ని మండల కేంద్రం చేస్తామని,చిగురు మామిడి నుండి కొహెడ వెళ్తున్న మార్గం లో బ్రిడ్జి పూర్తి చేస్తామని, గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్..

ఇందుర్తి గ్రామ అభివృద్ధి కోసం ఐక్యంగా కృషి చేయాలని సర్పంచ్ వార్డు సభ్యులకు సూచించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని చిగురు మామిడి మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన ఇందుర్తి గ్రామ సర్పంచ్ చింతపూల నరేందర్ ,వార్డు సభ్యులను , కొండాపూర్ గ్రామ సర్పంచ్ మార్క రాజు గౌడ్ ,ఉప సర్పంచ్ బింగి రాజేంద్ర ప్రసాద్ వార్డు సభ్యులను ,లంబాడిపల్లి సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి ,ఉప సర్పంచ్ నక్కా ఓదెలు,నవాబ్ పేట గ్రామ సర్పంచ్ గుళ్ళ రజిత ,ఉప సర్పంచ్ ఇనగాళ శ్రీనివాస్ రెడ్డి, ఓగులపూర్ గ్రామ సర్పంచ్ గడ్డం రమాదేవి ,ఉప సర్పంచ్ శంకరి స్వరూప , సీతారాంపూర్ గ్రామ సర్పంచ్ గోగూరి లక్ష్మీ ,ఉప సర్పంచ్ కొత్త శ్రీనివాస్ ,ఉల్లంపల్లి సర్పంచ్ అలువల శంకర్ , ఉప సర్పంచ్ జితేందర్ లను,వార్డు సభ్యులను అభినందించి సత్కరించారు.. మీ గ్రామాల అభివృద్ధికి ఐక్యంగా కృషి చేయాలని సూచించారు.గ్రామాల అభివృద్ధికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని పరిష్కారం చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.



# ఇది రాష్ట్రానికి గర్వకారణం

● ప్రశాంతంగా ముగిసిన పంచాయతీ ఎన్నికలు ● సజావుగా ఎన్నికలు నిర్వహించిన పంచాయతీరాజ్ సిబ్బందికి, ఇతర శాఖలకు అభినందనలు ● నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు ● గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేయాలి ● పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క

తెలంగాణ బ్యూరో‌ప్రతినిధి: గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, సజావుగా, విజయవంతంగా పూర్తి చేసిన పంచాయతీరాజ్ శాఖ సిబ్బందికి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అభినందనలు తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే ఈ కీలక ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ముగియడం రాష్ట్రానికి గర్వకారణమని మంత్రి పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో నిరంతర పర్యవేక్షణ, పారదర్శకత, నిబద్ధతతో పనిచేసిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినికు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అదే విధంగా, ఎన్నికల అథారిటీగా కీలక బాధ్యతలు నిర్వహించిన పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ జీ. సృజన కు అభినందనలు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా పూర్తయ్యేందుకు సహాయ సహకారాలు అందించిన పోలీస్, ఇతర శాఖల అధికారులకు, సిబ్బందికి మంత్రి సీతక్క కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ఎక్కడా హింసాత్మక ఘటనలు జరగకుండా, రీపోలింగ్ అవసరం లేకుండా ఎన్నికలు పూర్తి కావడం అందరి సమిష్టి కృషికి నిదర్శనమని ఆమె అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. నిన్నటి వరకు రాజకీయ పోటీలు ఉన్నా, నేటి నుంచి గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం పార్టీలకతీతంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను విశ్వాసంతో స్వీకరించి, పారదర్శక పాలనతో గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. పల్లెలే తెలంగాణ సౌభాగ్యం. పల్లెల అభివృద్ధి ద్వారానే రాష్ట్ర అభివృద్ధి పరిపూర్ణమవుతుంది అన్నారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, ఆరోగ్యం, మహిళా సాధికారత, మౌలిక వసతులు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజాసేవకు అంకితం కావాలని ఆమె కోరారు. గ్రామాల ప్రగతే లక్ష్యంగా, ప్రజల భాగస్వామ్యంతో బలమైన గ్రామపంచాయతీలను నిర్మిద్దామని మంత్రి పిలుపునిచ్చారు.

# పసుపు రైతాంగం సంక్షేమం కోసం టర్మరిక్ సమ్మిట్ బాటలు వేయాలి

● రైతు ఆధారిత పథకాలకు సమ్మిట్‌లో మేథో మథనం జరగాలి ● పసుపు రైతుకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన బాధ్యత పసుపు బోర్డు తీసుకోవాలి ● వ్యవసాయ ఉత్పత్తులు దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకం ● టర్మరిక్ వాల్యు చైన్ సమ్మిట్ -2025 లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దేశంలో పండే పసుపును ప్రపంచ మార్కెట్లలో పోటీ పడే స్థాయికి తీసుకెళ్లేందుకు సమిష్టి చర్యలు అవసరమని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. హైదరాబాద్‌లో బుధవారం నేషనల్ టర్మరిక్ బోర్డు , సీఐఐ తెలంగాణ సంయుక్తంగా నిర్వహించిన టర్మరిక్ వాల్యు చైన్ సమ్మిట్ %-% 2025 లో పాల్గొన్న మంత్రి పసుపు రైతుల సంక్షేమం, విలువ జోడింపు, ఎగుమతుల అవకాశాలపై విస్తృతంగా మాట్లాడారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తెలంగాణ రైజింగ్ సమ్మిట్ లో అగ్రి విజన్ 2047 ను ప్రకటించిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. ఈ విజన్‌లో వ్యవసాయాన్ని కేవలం సంక్షేమ రంగంగా కాకుండా, రాష్ట్ర ఆర్థిక వృద్ధికి ప్రధాన ఇంజన్‌గా చూస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ అగ్రి విజన్‌లో పసుపుకి కూడా పాత్ర ఉందని మంత్రి అన్నారు. పసుపు మనకు కొత్త పంట కాదని, అది మన సంస్కృతి, సంప్రదాయాల్లో భాగమై ఉందని మంత్రి అన్నారు. వంటింటికే పరిమితం కాకుండా, మెడిసిన్, న్యూట్రాస్యూటికల్స్, ఫంక్షనల్ ఫుడ్స్ వంటి రంగాల్లో పసుపు వినియోగం పెరుగుతోందని వివరించారు. ""ప్రపంచవ్యాప్తంగా పసుపు సాగులో భారత్ అగ్రస్థానంలో ఉంది. పసుపు రైతుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలి. పసుపును అధికంగా పండించే రాష్ట్రాలలో తెలంగాణ కూడా ఒకటి. నిజామాబాద్, ఆర్మూర్ ప్రాంతాలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాయి. ఆర్మూర్ పసుపుకు జీఐ ట్యాగ్ రావడం తెలంగాణ రైతులకు గర్వకారణం" అని తుమ్మల అన్నారు. నిజామాబాద్ రైతుల చిరకాల ఆకాంక్ష అయిన నేషనల్ టర్మరిక్ బోర్డు ఏర్పాటు చేసినప్పటికీ, అది పూర్తిస్థాయిలో కార్యాచరణలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ బోర్డు కార్యాలయ పరిమితుల్లో కాకుండా, రైతులకు పాలసీ దిశ చూపే సంస్థగా పనిచేయాలని, పరిశోధనను రైతు పొలాలకు తీసుకెళ్లాలని, మార్కెటింగ్, బ్రాండింగ్, ఎగుమతుల్లో నాయకత్వం వహించాలని కోరారు. తెలంగాణలో అనుకూల వాతావరణం, శ్రమించే రైతులు ఉన్నప్పటికీ ధరల హెచ్చు, తగ్గుల కారణంగా పసుపు సాగు విస్తీర్ణం తగ్గడంపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఒక క్వింటా పసుపు ఉత్పత్తికి రైతు రూ.8,000%-%9,000 వరకు ఖర్చు చేస్తుండగా, మార్కెట్ ధరలు రూ.12,000 అటు ఇటుగా మాత్రమే ఉండటం రైతులను నిరుత్సాహపరుస్తోందన్నారు. నేషనల్ టర్మరిక్ బోర్డు విజన్ 2047 కు అనుగుణంగా పనిచేసి, ధరల స్థిరత్వం, ముందస్తు మార్కెట్ సంకేతాలు రైతులకు అందించాలన్నారు. ప్రామాణిక మాయిశ్చర్ మీటర్లు, ఒకే రకమైన తేమ ప్రమాణాలు, పారదర్శక మార్కెట్ వ్యవస్థ అమలు చేయాలని సూచించారు. రారే అగ్రి విజన్‌లో ప్రతిపాదించినట్టుగా అధిక కర్క్యూమిన్ రకాలను రైతులకు అందించడంతో పాటు, నాణ్యమైన టెస్టింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేసి, ప్రపంచ ప్రమాణాలకు తగ్గ పసుపు ఉత్పత్తికి చర్యలు తీసుకోవాలన్నారు. అప్పుడు మాత్రమే తెలంగాణ పసుపు ప్రపంచ మార్కెట్లలో స్థిరంగా నిలబడుతుందని తెలిపారు. అలాగే, విజన్ 2047 ప్రకారం ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ లో పసుపును భాగం చేయాలని సూచించారు. ఆయిల్ పామ్ వంటి పంటల్లో చెట్ల మధ్య ఖాళీ ప్రదేశాల్లో పసుపు వంటి స్పైస్ పంటలను అంతరపంటలుగా సాగు చేయడం ద్వారా రైతులకు తక్కువ రిస్క్‌తో అధిక ఆదాయం లభిస్తుందన్నారు. రైతులు ముడి పసుపును మాత్రమే అమ్మకుండా, విలువ జోడింపుపై దృష్టి పెట్టాలని మంత్రి పిలుపునిచ్చారు. పసుపు భవిష్యత్ ముడి పంటలో కాదు, విలువ ఆధారిత ఉత్పత్తుల్లోనే ఉందని స్పష్టం చేశారు. పసుపు ప్రాసెసింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి, న్యూట్రాస్యూటికల్స్, ఇమ్యునిటీ ఉత్పత్తులు, కాస్మోటిక్స్, కర్క్యూమిన్ ఎక్స్‌ట్రాక్షన్ వంటి ఉత్పత్తుల తయారీకి రైతులను ప్రోత్సహించాలని సూచించారు. దీంతో డిమాండ్ పెరిగి, రైతుల ఆదాయం పెరుగుతుందని, అప్పుడే తెలంగాణ రాష్ట్రం పెట్టుకున్న విజన్ 2047 లోని అగ్రి విజన్ లక్ష్యాలకు చేరువ అవుతామని మంత్రి అన్నారు. ఈ సమావేశంలో టర్మరిక్ బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, వ్యవసాయశాఖ సెక్రటరీ సురేంద్రమోహన్, టర్మరిక్ బోర్డు సెక్రటరీ భవానీ శ్రీ, సిఐఐ తెలంగాణ చైర్మన్ శివ ప్రసాద్ రెడ్డి, అగ్రి యూనివర్సిటీ మాజీ విసి ప్రవీణ్ రావు, రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు గంగాధర్, సింథైట్ ఇండస్ట్రీస్ స్ట్రాటజిక్ సోర్సింగ్ హెడ్ జయశంకర్మ పాల్గొన్నారు.

# 24 గంటల్లో వారికి వివరాలు ఇవ్వండి

● జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజన పిటిషన్లపై తీర్పు రిజర్వ్ ● జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనపై దాఖలైన పిటిషన్లపై హైకోర్టు తీర్పు ●పరిపాలనా సౌలభ్యం కోసమే జీహెచ్ఎంసీలో మ్యుసిపాలిటీల విలీనం జరిగిందన్న ఏజీ ● ప్రభుత్వానికి కీలక ఆదేశాలు జారీ చేసిన హైకోర్టు



హైదరాబాద్ : జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజన పిటిషన్లపై హైకోర్టు విచారణను ముగించింది. విభజనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ ముగిసింది. డివిజన్ల వారీగా జనాభా వివరాలు ఇవ్వాలు హైకోర్టు ఆదేశించింది. డివిజన్ల విభజనపై అధికారిక మ్యాప్ కూడా ఇవ్వాలు సూచించింది. 24 గంటల్లోగా పిటిషనర్లకు వివరాలు ఇవ్వాలు జీహెచ్ఎంసీకి ఆదేశాలిచ్చింది. ఈ వివరాలు ఇచ్చాక రెండు రోజుల్లోపు పిటిషనర్లు అభ్యంతరాలను తెలపాలు హైకోర్టు ఆదేశించింది. జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనపై దాఖలైన పిటిషన్లపై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనలో నిబంధనలు పాటించలేదంటూ హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. భౌగోళిక అంశాలు పరిగణనలోకి తీసుకోలేదు, ఒక డివిజన్ మరో డివిజన్ మధ్య జనాభాలో తేడా 10 శాతం కంటే ఎక్కువ ఉండొద్దు చట్టం చెబుతున్నా అధికారులు పట్టించుకోలేదు పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పునర్విభజనకి చెందిన మ్యాపులను సైతం పబ్లిక్ డొమైన్లో పెట్టలేదు వాదించారు. లంగర్హౌజ్తో పాటు శాలిబండ డివిజన్ పునర్విభజనపై జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి విచారణ చేపట్టారు. హడావిడిగా డివిజన్ల పునర్విభజన చేశారు అందులో శాస్త్రీయత లోపించింది పిటిషనర్ పేర్కొన్నారు. మేయర్, కార్పొరేటర్లకి డివిజన్ల పునర్విభజనపై కనీస సమాచారం లేదన్నారు. కొత్త డివిజన్లకు సంబంధించిన జనాభా వివరాలను జీహెచ్ఎంసీ అధికారులు రహస్యంగా ఉంచుతున్నారు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. జీహెచ్ఎంసీ తరపున వాదనలు మిపించిన అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి పాలనా సౌలభ్యం కోసమే పరిధి పెంచారు వాదించారు. జనాభా, మ్యాప్ వంటి విషయాలపై కార్పొరేటర్లకు సమాచారం ఇచ్చినట్లు అడ్వకేట్ జనరల్ పేర్కొన్నారు. పాలనాపరమైన ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని పబ్లిక్ డొమైన్లో పెట్టలేదన్నారు. ఆ సమయంలో జోక్యం చేసుకున్న న్యాయమూర్తి మ్యాప్, జనాభా వివరాలను పిటిషనర్లకి ఇవ్వకపోతే ఎక్కడి నుంచి సమాచారం సేకరిస్తాము ఏజీ ప్రశ్నించారు. డివిజన్ల పునర్విభజనపై ఇప్పటికే 3వేలకు పైగా అభ్యంతరాలు వచ్చాయి అవన్నీ ఒకే తరహాలో ఉన్నాయి ఏజీ తెలిపారు.

ఆ విషయంపై పిటిషనర్లు ఇప్పటికే ఫిర్యాదు చేశారు వాదించారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది. జీహెచ్ఎంసీ సర్వసభ్య సమావేశంలో విలీనంపై : జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజన శాస్త్రీయంగా జరపాలు మంగళవారం కాంగ్రెస్ కార్పొరేటర్లు విజ్ఞప్తి చేశారు. డివిజన్ల పునర్విభజనలో తమ అభిప్రాయాలను తీసుకోవాలు కోరిన కాంగ్రెస్ కార్పొరేటర్లు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో కాంగ్రెస్ కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు సమావేశమయ్యారు. డివిజన్ల పురనర్విభజనలో తమ అభిప్రాయాలు తీసుకోవాలు కోరుతూ వినతి పత్రం అందజేశారు. జీహెచ్ఎంసీ డివిజన్ల సరిహద్దులపై మార్కింగ్ చేసి వినతిపత్రం ఇచ్చామన్న ఎమ్మెల్యేలు దానం నాగేందర్, అరికెపూడి గాంధీ ఏ ప్రాతిపదికన విలీనం చేశారో చెప్పాలు డిమాండ్ చేశారు.

## హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి

● శీతాకాల విడిది కోసం విచ్చేసిన ద్రౌపది ముర్ము ● స్వాగతం పలికిన వర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క



తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః శీతాకాలం విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముహైదరాబాద్ చేరుకున్నారు.

హకీంపేటలోని ఎయిర్‌ఫోర్స్ శిక్షణ కేంద్రానికి ప్రత్యేక విమానం ద్వారా చేరుకున్న ఆమెకు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క తదితరులు స్వాగతం పలికారు. 18న నిలయంలో విశ్రాంతి తీసుకుంటారు. 19న రామోజీ ఫిల్మ్‌సిటీలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు హాజరవుతారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో పాల్గొంటారు. 21న నిలయంలో నిర్వహించే పౌరుల భేటీ, ఎట్ హోమ్‌లో పాల్గొంటారు. 22న సాయంత్రం ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరుతారు.

## పార్టీ మారినట్లు ఆధారాలు లేవు

● ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను తోసిపుచ్చిన స్పీకర్ ● 5గురు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నట్లు వెల్లడి ● నేడు మరో ముగ్గురు ఎమ్మెల్యేలపై వెలువరించనున్న తీర్పు



తెలంగాణ బ్యూరో‌ప్రతినిధి: ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో దాఖలైన పిటిషన్లపై తెలంగాణ స్పీకర్ ప్రసాద్‌కుమార్ తీర్పు వెలువరించారు. తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి గాంధీపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టి వేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారినట్టు ఆధారాలు చూపలేక పోయారని తీర్పులో పేర్కొన్నారు. అనర్హత వేటుకు తగిన ఆధారాలు లేవని, సాంకేతికంగా ఆ ఐదుగురు ఎమ్మెల్యేలు భారత రాష్ట్ర సమితిలోనే ఉన్నట్టు స్పష్టం చేశారు.మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు దాఖలు చేయగా.. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేశారు. దానం నాగేందర్, కడియం శ్రీహరిపై దాఖలైన పిటిషన్లకు సంబంధించిన విచారణ ఇంకా పూర్తి కాలేదు. అనర్హత పిటిషన్లపై సభాపతి త్వరగా నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై ఈనెల 19న మరోమారు విచారణ జరగనుంది. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేసిన సభాపతి.. బుధవారం ఐదుగురికి సంబంధించి తీర్పు ఇచ్చారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాలే యాదయ్య, సంజయ్ కుమార్‌కు సంబంధించి గురువారం తీర్పు వెలువడనుంది.

## హైదరాబాద్‌లో 20 , 21న ఉప రాష్ట్రపతి పర్యటన

సీఎస్ రామకృష్ణారావు సమీక్ష



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భారత ఉప రాష్ట్రపతి సీపీ. రాధ కృష్ణన్ హైదరాబాద్ లో ఈనెల 20 ,21 తేదీల్లో పర్యటించనున్నారు. డిసెంబర్ 20 వ తేదీన శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు చేరుకొని అక్కడి నుండి నేరుగా రామోజీ ఫిలిం సిటీ కి వెళ్తారు. పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ ల జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో పాల్గొని అక్కడి నుండి గవర్నర్ లోక్ భవన్ లో రాత్రి బస చేస్తారు. 21 వ తేదీ ఉదయం కన్హా శాంతి వనంలో ఏర్పాటుచేసిన ప్రపంచ ధ్యాన దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని అక్కడి నుండి శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు చేరుకొని న్యూఢిల్లీ తిరిగి వెళ్తారు. కాగా, ఉప రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు సంబంధిత ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. బందోబస్తు ఏర్పాట్లు, ఉప రాష్ట్రపతి ప్రయాణించే మార్గంలో రహదారుల నిర్వహణ, ప్రోటోకాల్ తదితర ఏర్పాట్లపై సమీక్షించారు. ఉప రాష్ట్ర పతి పర్యటనకు ఏ విధమైన లోటు జరగాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ కలిసిన ఎంపీ ఈటల



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేంద్రమంత్రి గజేంద్ర చంద్రశేఖర్ ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలో కలిశారు. సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని హాథిరాం బావాజీ మతానికి ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేస్తామని గతంలో ప్రకటించిన హామీని నెరవేర్చాలని కోరుతూ కేంద్ర సంస్కృతిక వ్యవహారాల మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను కలిసి వినతి పత్రం సమర్పించిన మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గూడెం నగేష్, పార్లమెంటు మాజీ సభ్యులు సీతారాం నాయక్ లు కూడా ఉన్నారు.

# రాజ్యాంగ సవరణ చేయాలి

● స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై 50 శాతం సీలింగ్ తొలగించాలి
● బీసీలకు రాజ్యాంగ ఫలాలు అందించాలి
● కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్‌తో బీసీ నేత, ఎంపీ ఆర్ కృష్ణయ్య భేటీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలవుతున్న రిజర్వేషన్లపై 50 శాతం సీలింగ్ అడ్డంకిని తొలగిస్తూ, బీసీలకు జనాభా మేరకు రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆర్. కృష్ణయ్య నాయకత్వంలోని ప్రతినిధి బృందం బుధవారం నాడు న్యూఢిల్లీలోని పార్లమెంట్ భవన్‌లో కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ (లాలన్ సింగ్)ను వారి కార్యాలయంలో కలసి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా ఈ అంశంపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. స్థానిక సంస్థల పాలనలో బీసీలకు న్యాయబద్ధమైన ప్రాతినిధ్యం కల్పించాలంటే 50 శాతం సీలింగ్‌ను తొలగించడం అనివార్యమని మంత్రికి వివరణ ఇచ్చారు. సుప్రీంకోర్టు తీర్పుల నేపథ్యంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు రాజ్యాంగ పరిమితులు అడ్డంకిగా మారుతున్నాయని, వాటిని తొలగించాల్సిన అవసరాన్ని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 243–డి, 243–టి లను సవరించాలని మంత్రిని కోరారు.

బీసీల జనాభా, సామాజిక పరిస్థితులు, రాజకీయ వ్యవస్థలో ఉన్న అసమానతలను పరిగణనలోకి తీసుకుని, స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా ఆధారిత పూర్తి స్థాయి రిజర్వేషన్లు కల్పించేలా రాజ్యాంగ సవరణ చేయడం ద్వారానే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

దేశంలోని అనేక రాష్ట్రాల్లో తెలంగాణ, మహారాష్ట్ర, ఒడిశా, కర్ణాటక, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో ు స్థానిక సంస్థల రిజర్వేషన్లకు సంబంధించిన చట్టాలను న్యాయస్థానాలు రద్దు చేసిన ఉదాహరణలను కూడా మంత్రికి వివరించారు.

రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా, జనాభా మేరకు ప్రజలకు ప్రాతినిధ్యం కల్పించడమే నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తి అని స్పష్టం చేశారు. రాజకీయ వ్యవస్థలో రిజర్వేషన్లపై 50 శాతం సీలింగ్ సముచితమైన విధానం కాదని పేర్కొంటూ, ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని మంత్రిని కోరారు.

ఈ ప్రతినిధి బృందంలో అంగిరేకుల వరప్రసాద్ యాదవ్, కొండ దేవయ్య, రాకేష్ దత్తా, ఏకరినివాస్, బచ్చు అవినాష్, జెర్రీ పోతుల పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

**కేంద్ర మంత్రి హామీ:** రిజర్వేషన్లపై 50 శాతం సీలింగ్ అంశంపై ప్రధాని గారితో చర్చించి, రాజ్యాంగ సవరణకు సంబంధించిన విషయాన్ని కేంద్ర ప్రభుత్వ స్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రి తెలిపారు. ఆర్. కృష్ణయ్య నాయకత్వంలోని ప్రతినిధి బృందానికి ఈ మేరకు మంత్రి భరోసా ఇచ్చారు.

# బీసీ బిల్లుపై ప్రధానితో చర్చిస్తా

● బీసీ రిజర్వ్‌ల చట్టాన్ని పార్లమెంట్లో ఆమోదించండి ● బీసీ రిజర్వ్‌ల పెంపు కోసం రాజ్యాంగాన్ని సవరించాలి ● బీసీ రిజర్వ్‌లు పెరిగేలా చర్యలు తీసుకోవాలి ● కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత మంత్రి వీరేంద్ర కుమార్‌తో బీసీ సంఘాల భేటీ ● కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రి వీరేంద్ర కుమార్



తెలంగాణ బూారో, ప్రతిధి: బిసి జేఏసీ నేతలు చెప్పిన డిమాండ్లను ఓపికగా విన్న కేంద్ర సామాజిక నాంయ సాధికారత మంత్రీరేంద్ర కుమార్ స్పందిస్తూ బీసీ రిజర్వ్‌లకు తాము వంతిరేకం కాదని, ఇందిరా సహని కేసు లో సుప్రీం కోర్టు తీర్పు సామాజిక రిజర్వ్‌లు 50 శాతం పరిమితి మించొద్దని తీర్పు ఇచ్చినందున కేంద్ర ప్రభుత్వం వివిధ రాష్ట్రాల నుండి బీసీ రిజర్వ్‌లు పెంచాలని వచ్చిన విజ్ఞప్తులను నిషితంగా పరిశీలిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. దేశంలో అందరికీ సమనాంయం జరగాలని తమ ప్రభుత్వ లక్ష్యమని అందుకే వచ్చే ఏడాది నుండి దేశవాంప్తంగా జనగణలో కూడా కులగణ నా చేపడుతున్ని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని మూడు కోట్ల మంది బీసీల ఆకాంక్షలను గౌరవించి, బీసీలకు విదాం ఉదోంగ రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వ్‌లు పెంచుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన చట్టాన్నరస్తుతం జరిగే పార్లమెంటు సమావేశాలలోనే ఆమోదించాలని బీసీ జేఏసీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ కేంద్ర సామాజిక నాంయ సాధికారిత మంత్రీరేంద్ర కుమార్ కు విజ్ఞప్తేశారు. ఈ మేరకు బిఆర్ఎస్ పార్లమెంట్ సభ్యంలు వద్దిరాజు రవిచంద్ర ఆధ్వరంలో పార్లమెంటులోని కేంద్రమంత్రి కారాంలయంలో బీసీ జేఏసీ నేతలు భేటీ అయారు. గత రెండు రోజులుగా బీసీ జేఏసీ ఆధ్వరంలో ఢిల్లీలో ఆందోళన చేపట్టిన బీసీ జేఏసీ నేతలు బుధవారం కేంద్ర మంత్రీరేంద్ర కుమార్ ను కలిసి బీసీ డిమాండ్లపై పది నిమిషాలు చర్చించారు ఈ సందర్భంగా ఐదు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్నరమంత్రికి అందజేశారు. మొదటగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలు చేసిన పోరాట ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం డేడికిషన్ కమిషన్ ఏర్పాటు చేసి దాని ద్వారా మొదటిసారి సమగ్ర కులగనన చేపట్టి, తదుపరి బీసీ లకు విదాం ఉదోంగ రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వ్‌లు పెంచుతూ అసెంబ్లీలో బిజెపి, టీఆర్ఎస్, సిపిఐ, ఎంఐఎం టీజేఎస్ పార్టీల మద్దతుతో ఏకగ్రీవంగా చట్టాన్ని ఆమోదించి ఢిల్లీకి పంపించారని ఈ సందర్భంగా ఆయన గుర్తేశారు. బీసీ రిజర్వ్‌లు 42% రిజర్వ్‌లు చల్లదని నంథానాలు అడ్డుపడుతున్నుప్రీం కోర్టు తీర్పు దరిమిలా రిజర్వ్‌లు 50 శాతం దాటడానికి వీలులేదు కాబట్టర ప్రభుత్వము తక్షణమే జోకంం చేసుకొని రాష్ట్ర అసెంబ్లీలో చేసిన చట్టాన్ని ఈ పార్లమెంటు సమావేశాలలోనే రాజాంంగాన్ని సవరించి 42 శాతం బీసీ రిజర్వ్‌లకు చట్టబద్ధత కల్పించాలని ఆయన కోరారు. టిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ సభ్యంలు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ తెలంగాణలో అతంధిక శాతం బీసీ జనాభా ఉన్న విదాం ఉదోంగ రాజకీయ రంగంలో తీరని నాంయం జరుగుతుందని అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర అసెంబ్లీలో చేసిన చట్టానికి టిఆర్ఎస్ పార్టూడా మద్దతు తెలిపిందని, అసెంబ్లీలో చేసిన చట్టం 8 నెలలు గడుస్తున్నప్పటికీ ఆమోదం పొందడం లేదని అన్నారు. కేంద్ర మంత్రి కలిసిన వారిలో మాజీ పార్లమెంట్ సభ్యంలు బడుగుల లింగయం యాదవ్, బీసీ జేఏసీ వర్క్ చైర్మన్ గుజ్జ బఅంవటఅఅవస్ష, బీసీ విదార్థి సంఘం జాతీయ అధంక్షులు తాటికొండ విక్రం గౌడ్, బీసీ జేఏసీ రాష్ట్ర కన్వ్ పెరిక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన హైకోర్టు భవన నిర్మాణ పనులు వేగవంతం

● రూ. 2583.00 కోట్లు వ్యయంతో నిర్మిస్తున్న హైకోర్టు భవనం
● పనుల తీరు పరిశీలించిన స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ ● జోన్ 2కి సంబంధించిన అటవీ అనుమతులు తీసుకొని పూర్తి చేయాలని ఆదేశం

తెలంగాణ బ్యూరో ప్రతనిధి : హైదరాబాద్ రాజేంద్రనగర్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నూతన హైకోర్టు భవన నిర్మాణ పనులను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశాల మేరకు రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్లు రాజేశ్వర్ రెడ్డి, లింగారెడ్డి క్షేత్రస్థాయి ఇంజనీర్లు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు కన్సల్టెంట్లు పాల్గొన్నారు. పనుల పురోగతిని సమీక్షించిన అనంతరం, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంబంధిత అధికారులకు మరియు సంస్థలకు కీలక ఆదేశాలను జారీ చేశారు. సుమారు రూ. 2583.00 కోట్లు వ్యయంతో 36.52 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్న హైకోర్టు భవనం రాష్ట్ర ఐకానిక్ బిల్డింగ్ లా ఉండాలని,అధికారులు అందుకు తగ్గట్టుగా మనసుపెట్టి పనిచేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పనుల్లో జాప్యం కలగకుండా ఉండటానికి, కన్సల్టెంట్లు డ్రాయింగ్ షెడ్యూల్‌ను ముందుగానే అందించాలి. దీనివల్ల కాంట్రాక్ట్ సంస్థ అవసరమైన సిబ్బందిని, యంత్రాలను మరియు సామగ్రిని సిద్ధం చేసుకోవడానికి వీలవుతుంది. కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలి అని కాంట్రాక్ట్ సంస్థను ఆయన ఆదేశించారు. పనుల పురోగతిపై శాఖా పరమైన అధికారులు కన్సల్టెంట్ మరియు కాంట్రాక్టర్‌తో తరచుగా సమీక్షా సమావేశాలు నిర్వహించాలని సూచించారు. జ్యుడీషియల్ అధికారుల సూచనల మేరకు సవరించిన ప్లాన్లను వెంటనే సిద్ధం చేసి అనుమతులు తీసుకోవాలని కన్సల్టెంట్లను ఆదేశించారు. అలాగే, జోన్ 2కి సంబంధించిన అటవీ శాఖ అనుమతులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ చీఫ్ ఇంజనీర్‌కు సూచించారు.

# ఏకపక్షంగా స్పీకర్ తీర్పు..

● ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టుకెళ్తాం ● బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు



హైదరాబాద్ : ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎమ్మెల్యేలు పార్టీ మారినట్లు ఆధారాల్లేవని ఫిరాయింపుల పిటిషన్లు కొట్టివేశారు. స్పీకర్ నిర్ణయంపై న్యాయపోరాటం చేస్తామని బీఆర్ఎస్ చెబుతోంది. స్పీకర్ తీర్పు అనంతరం మీడియాతో మాట్లాడిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, కె.సంజయ్.. తమ వాదనలు పట్టించుకోకుండా ఏకపక్షంగా తీర్పు ఇచ్చారని ఆరోపించారు. తీర్పు కాపీని అధ్యయనం చేసి హైకోర్టుకు వెళ్తామన్నారు.

న్యాయపోరాటం చేస్తాం

స్పీకర్ సింగిల్ లైన్ స్టేట్‌మెంట్‌తో బీఆర్ఎస్ పిటిషన్లను కొట్టివేయడం సరికాదని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అన్నారు. సమగ్ర విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని, కానీ స్పీకర్ తీర్పు రాజ్యాంగానికి విరుద్ధంగా ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను సమర్థిస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకున్నట్టు అనిపిస్తోందన్నారు. పార్టీ ఫిరాయించిన వారు బహిరంగంగా కాంగ్రెస్ తరఫున ప్రచారం చేశారన్నారు. సుప్రీంకోర్టు గట్టిగా చెప్పేంత వరకు వరకు స్పీకర్ నిర్ణయం తీసుకోలేదన్నారు. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు వెళ్లాలన్నారు. 10 నియోజకవర్గాల్లో ఉపఎన్నికలు వస్తాయన్నారు. స్పీకర్ తీర్పుపై న్యాయపోరాటం చేసి, విజయం సాధిస్తామన్నారు.

కాంగ్రెస్ రెండు నాల్కల ధోరణి

అసెంబ్లీ సాక్షిగా ఇవాళ ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ పార్టీ నిలువునా ఖూనీ చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. స్పీకర్ తీర్పుపై స్పందిస్తూ దేశ అత్యున్నత న్యాయస్థానాలపైనే కాదు.. చివరికి రాజ్యాంగంపై కూడా రాహుల్ గాంధీకి ఏమాత్రం గౌరవం లేదని మరోసారి తేలిపోయిందన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇంటికి వెళ్లి మరీ సీఎం రేవంత్ పార్టీ ఫిరాయింపులకు తెరతీసిన నాటి నుంచి నేటి స్పీకర్ నిర్ణయం వరకూ కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని అడుగడుగునా అపహాస్యం చేస్తూనే ఉందన్నారు.

పల్లెపల్లెనా వ్యతిరేకత

'అభివృద్ధి కోసం పార్టీ మారినట్టు సాక్షాత్తు ఫిరాయింపు ఎమ్మెల్యేలే అనేక సార్లు ప్రకటించినా వారిని కాపాడటం రాహుల్ గాంధీ రెండు నాల్కల ధోరణికి నిదర్శనం.కేవలం ఫొటోలకు ఫోజులిచ్చేందుకు చేతిలో రాజ్యాంగాన్ని పట్టుకుని తిరిగితే సరిపోదు. తండ్రి చేసిన చట్టాన్నే గౌరవించలేని అసమర్థ నాయకుడిగా రాహుల్ గాంధీ చరిత్రలో మిగిలిపోతారు. రేవంత్ రెండేళ్ల పాలనా వైఫల్యాలపై పంచాయతీ ఎన్నికల్లో పల్లెపల్లెనా వెల్లువెత్తుతున్న ప్రజావ్యతిరేకతకు భయపడే కాంగ్రెస్ పార్టీ బై ఎలక్షన్స్ అంటే జంకుతోంది.ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్య తీసుకోకుండా వెనకడుగు వేయడానికి ప్రధాన కారణం ఇదేనని తెలంగాణ సమాజానికి స్పష్టంగా అర్థమైపోయింది' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

గోడ దూకిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను తాత్కాలికంగా కాపాడినట్టు కాంగ్రెస్ అనుకున్నా.. ప్రజాక్షేత్రంలో వారిని ఎమ్మెల్యే పదవికి అనర్హులుగా ఆయా నియోజకవర్గాల ప్రజలు ఎప్పుడో ప్రకటించేశారని కేటీఆర్ ఎక్స్ వేదికగా తెలిపారు.

# సజావుగా ముగిసిన గ్రామపంచాయతీ ఎన్నికలు..

అధికారులకు మంత్రి సీతక్క అభినందనలు



హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా, విజయవంతంగా ముగియడం రాష్ట్రానికి గర్వకారణమని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభాలైన గ్రామస్థాయి ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పూర్తవడం ప్రజల విజ్ఞతకు, అధికార యంత్రాంగం నిబద్ధతకు నిదర్శనమని ఆమె అన్నారు.

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించిన పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది, జిల్లా అధికారులు, ఎన్నికల సిబ్బందికి మంత్రి సీతక్క హృదయపూర్వక అభినందనలు తెలిపారు. కఠిన పరిస్థితుల్లోనూ సమన్వయంతో పనిచేసి ఎన్నికలను సజావుగా నిర్వహించినందుకు వారిని ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం అందరి సమిష్టి కృషితోనే సాధ్యమైందని ఆమె పేర్కొన్నారు.

ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా పర్యవేక్షించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినికి మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో స్పష్టమైన మార్గదర్శకాలు, కఠిన పర్యవేక్షణ, పారదర్శక విధానాలతో ఎన్నికలను విజయవంతం చేసినందుకు ఆమె కృషి ప్రశంసనీయమని అన్నారు. అలాగే ఎన్నికల అథారిటీగా కీలక బాధ్యతలు నిర్వర్తించిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ జీ. సృజనకు కూడా మంత్రి అభినందనలు తెలిపారు.

ఎన్నికలు ప్రశాంతంగా ముగియడానికి పోలీస్ శాఖ, ఇతర శాఖల అధికారుల సహకారం ఎంతో కీలకమని మంత్రి సీతక్క పేర్కొన్నారు. భద్రతా ఏర్పాట్లు పక్కాగా అమలు చేసి, ఎక్కడా హింసాత్మక ఘటనలు జరగకుండా చూసిన పోలీస్ సిబ్బందికి, ఎన్నికల విధుల్లో పాల్గొన్న ప్రతి ఉద్యోగికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. రీపోలింగ్ అవసరం లేకుండా ఎన్నికలు పూర్తవడం పరిపాలనా యంత్రాంగం పనితీరుకు అద్దం పడుతుందని వ్యాఖ్యానించారు.

# తెలుగు రాష్ట్రాల్లో చలి పంజా

● రెండు రోజుల పాటు చలి తీవ్రత పెరిగే అవకాశం
● తెలంగాణలో కొన్ని ప్రాంతాల్లో సింగిల్ డిజిట్‌కు పడిపోయిన ఉష్ణోగ్రతలు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తీవ్రమైన చలితో తెలుగు రాష్ట్రాలు వణికిపోతున్నాయి. ముఖ్యంగా తెలంగాణలో రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. తెలంగాణలో గత పదేళ్ల రికార్డులను బద్దలు కొడుతూ చలి తీవ్రత కొనసాగుతోంది. దాదాపు చాలా జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా నమోదయ్యాయి. వచ్చే నాలుగు రోజులు మరింత తగ్గే అవకాశం ఉంది. ముఖ్యంగా ఉత్తరాది నుంచి వీస్తున్న శీతల గాలుల వల్ల ఈ పరిస్థితి నెలకొందని వాతావరణ శాఖ చెబుతోంది. రాబోయే 3 రోజుల పాటు చలి ఇలాగే కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అతిశీతల గాలులతోపాటు పొగమంచు పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలో.. తెలంగాణ రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ విశ్లేషణ, వాతావరణ హెచ్చరికలను జారీ చేసింది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకారం.. తెలంగాణ రాష్ట్రంలో క్రింది స్థాయి గాలులు ప్రధానముగా తూర్పు/ఈశాన్య దిశగాల నుండి వీచుచున్నవి. రాగల 3 రోజులకు వాతావరణ సూచనలు ఈ కింది విధంగా ఉన్నాయి.. బుధవారం, గురువారం, శుక్రవారం తెలంగాణ రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. రాబోయే 2 రోజుల్లో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుండి 3 తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తర, పశ్చిమ తెలంగాణలో ఉష్ణోగ్రతలు 6–7 కంటే తక్కువగా నమోదవుతాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. హైదరాబాద్ నగరంలోని అనేక ప్రాంతాల్లో రాబోయే నాలుగు రోజుల్లో ఉష్ణోగ్రతలు 7–9 కంటే తక్కువగా పడిపోవచ్చని పేర్కొంది.

# స్పీకర్ రాజ్యాంగాన్ని ఉల్లంఘించారు

బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతిధి: తెలంగాణ స్పీకర్ రాజ్యాంగ్నాని ఉల్లంఘించి అవహేళన చేయడం సరికాదు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. సుప్రీం కోర్టు స్పష్టంగా మూడు నెలల్లో నిర్ణయ్నా ప్రకటించాలు ఆదేశిస్తే, మార్చి 18 న ముగ్గురు ఎమ్మెల్యే లు పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరారన్నారు. దాదాపు సంవత్సరంపై తొమ్మిది నెలలు అవుతున్నా ఇప్పటివరకు ఎందుకు కాలయాపన చేశారన్నారు. సుప్రీం కోర్టు ఎల్లుండి వరకు తీర్పు ఇవ్వాలు హెచ్చరించడంతో నేడు ముగ్గురి ఎమ్మెల్యే లకు ఒక ఎమ్మెల్యే పై క్లీన్ చిట్ ఇచ్చారు, మరి మిగతా రెండు ఎమ్మెల్యే లకు సంబంధించి ఎందుకు పెండింగ్ పెట్టారో సమాధానమివ్వాలన్నారు. కేవలం ఎమ్మెల్యే వెంకట రావు ది మాత్రమే ఎటువంటి ఆధారాలు లేవనీ క్లిన్ చిట్ ఇచ్చారు. మరి ఎమ్మెల్యే లు దానం నాగేందర్, కడియం శ్రీహరి ల పార్టీ ఫిరాయింపులపై ఎటువంటి తీర్పు వెలువరించకుండా ఎందుకు కాలయాపన చేస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. 7 గురు ఎమ్మెల్యే లు గూడెం మహిపాల్ రెడ్డి, కృష్ణ మోహన్, గాంధీ, ప్రకాష్ గౌడ్ లకు క్లిన్ చిట్ ఇచ్చి మిగిలిన యాదయ్య, పోచారం శ్రీవాస్ రెడ్డి, సంజయ్ కుమార్ ల పై తీర్పు కూడా పెండింగ్ లో పెట్టారు. మూడు నెలల్లో ప్రకటించాల్సిన తీర్పు దాదాపు ఒక సంవత్సరం 9నెలలు గడుస్తున్నా కాలయాపన చేసి కేవలం ఐదుగురు సభ్యుల విషయంలో మాత్రమే తీర్పు వెల్లడించి, మిగతా వారివి పెండింగ్ లో పెట్టడం వెనక కారణమేంటో చెప్పాలన్నారు. ఇది, రాజ్యాంగ్నా ఉల్లంఘించడమేను అన్నారు. ముఖ్యమంత్రి ఒత్తిడికి లంగి స్పీకర్ పుచేస్తున్నట్లు ఉన్నారు మండిపడ్డారు. రాజ్యాంగ్నా పరిరక్షించాల్సిన స్పీకర్ ఎందుకు ఈ రకంగా రాజ్యాంగ్నా ఉల్లంఘిస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు.

# స్పీకర్ తీసుకున్న నిర్ణయంతో ప్రజాస్వామ్య హత్య

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు



తెలంగాణ బ్యూరో, ప్రతిధి: రాష్ట్రంలో పిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ తీసుకున్న నిర్ణయం ప్రజాస్వామ్య రాజ్యాంగ ఆత్మ్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు అన్నారు. బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో పిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారంపై శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీసుకున్న నిర్ణయంపై బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు స్పందించారు. పార్టీ ఫిరాయింపులకు సంబంధించిన ఎమ్మెల్యేలపై తెలంగాణ శాసనసభ స్పీకర్ తీసుకున్న నిర్ణయం రాజ్యాంగాుకి పూర్తిగా విరుద్ధంగా ఉందన్నారు. రాజ్యాంగ్నా కాపాడుతాము పదే పదే చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ, ఈరోజు రాజ్యాంగ వ్యవస్థ అయిన స్పీకర్‌ను కూడా ప్రభావితం చేసి, రాజ్యాంగబద్ధంగా నిర్ణయం తీసుకోకుండా చేయడమేమటన్నారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీయే. అలాంటి పార్టీనే ఈరోజు ఆ చట్టాుకీ, రాజ్యాంగాుకీ గౌరవం ఇవ్వకుండా వ్యవహరిస్తోందన్నారు. చేతుల్లో రాజ్యాంగ పుస్తక్నా పట్టుకు దేశమంతా తిరుగుతున్న నాయకులే, రాజ్యాంగాుకి కట్టుబడి ఉండాల్సిన స్పీకర్‌పై ప్రభావం చూపి ఈ తరహా నిర్ణయం తీసుకునేలా చేశారు. స్పీకర్ పదవి స్వతంత్రంగా, రాజ్యాంగబద్ధంగా పుచేయాల్సిన పదవినా అు ప్రశ్నించారు.

# కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి

● మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత, శ్రీనివాస్ గౌడ్
● దేశవ్యాప్తంగా ఫీజు రియంబర్స్ మెంట్ అమలు చేయాలి
● తెలంగాణ విద్యార్థి ఐకాసా చైర్మన్ వేముల రామకృష్ణ
● ఢిల్లీలోని తెలంగాణ భవన్ వద్ద బీసీల నిరసన



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్ వద్ద వేముల రామకృష్ణ తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనివాస్ గౌడ్ మాజీ మంత్రి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 79 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో 70 కోట్ల జనాభా కలిగిన బీసీలకు ప్రాతినిధ్యం లేకపోవడం అన్యాయం అన్నారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు తోనే బీసీలకు సామాజిక న్యాయం దక్కుతుందన్నారు. ఈ దేశంలో బీసీలకే అనేకమైన ఆంక్షలు ఎందుకు అని ప్రశ్నించారు. అలాగే విద్య ద్వారానే ఈ దేశ సమగ్ర అభివృద్ధి చెందుతుందని, భారతదేశం అగ్రదేశంగా మారాలంటే వంద శాతం అక్షరాస్యతతో సాధ్యమని స్పష్టం చేశారు. విద్యకు ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలుగు రాష్ట్రాల్లో అమలు చేస్తున్న ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని దేశ వ్యాప్తంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాజుల లింగం గౌడ్ బీసీ జేఏసీ కన్వీనర్ , కవుల జగన్నాథం, మాధవ్ తదితర బీసీ నేతలు పాల్గొన్నారు.

# సర్పంచులు, వార్డు సభ్యులు బాధ్యతల స్వీకరణ తేదీ వాయిదా

● డిసెంబర్ 20వ తేదీ నుండి22కు వాయిదా వేయాలని ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తులు
● విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన పంచాయతీరాజ్ శాఖ

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు, వార్డు సభ్యుల బాధ్యతల స్వీకరణ వాయిదా పడింది. కొత్తగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు ఈ నెల 20వ తేదీన బాధ్యతలు స్వీకరించాల్సి ఉండింది. అయితే, ముహూర్తాల కారణంగా బాధ్యతల స్వీకరణ రెండు రోజులు ముందుకు జరిగింది. డిసెంబర్ 20వ తేదీన సరైన ముహూర్తాలు లేవని.. 22కు వాయిదా వేయాలని ప్రజా ప్రతినిధుల నుంచి విజ్ఞప్తులు వచ్చాయి. వారి విజ్ఞప్తులపై పంచాయతీరాజ్ శాఖ సానుకూలంగా స్పందించింది. సర్పంచులు, వార్డు సభ్యుల బాధ్యతల స్వీకరణ తేదీని 20 నుంచి 22వ తేదీకి మార్పు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఇదే రోజున నూతన సర్పంచులు, వార్డు సభ్యులు పదవి బాధ్యతలు స్వీకరించనున్నారు. బుధవారంతో మూడు విడతల పంచాయతీ ఎన్నికలు ముగిశాయి. బుధవారం మూడవ విడతలో భాగంగా 3,752 గ్రామ పంచాయతీలకు, 28,410 వార్డులకు పోలింగ్ జరిగింది. ఈ విడతలో సుమారు 53 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మధ్యాహ్నం 1 గంట ప్రాంతంలో పోలింగ్ ముగిసింది. 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉండనుంది. సాయంత్రానికి ఫలితాలు రానున్నాయి. డిసెంబర్ 22వ తేదీన జరిగే మొదటి సమావేశంలో కొత్త పాలకవర్గాలు ప్రమాణస్వీకారం చేయనున్నాయి. 'గ్రామ పంచాయతీ సర్పంచినైన/సభ్యుడినైన ు (విజేత పేరు)ుఅను నేను శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత కలిగి ఉంటానని, నేను స్వీకరించబోతున్న విధిని నమ్మకంగా నిర్వహిస్తానని భగవంతుని పేర/సత్యనిష్ఠతో ప్రమాణం చేస్తున్నాను' అని ప్రతిజ్ఞ చేయనున్నారు.

# ఆరో రోజు ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ

● ఫోన్ ట్యాపింగ్ సాంకేతిక కోణంలో లోతైన దర్యాప్తు
● ఫోన్లు ఫార్మాట్ చేసిన అంశంపై సిట్ ప్రశ్నలు
● రేపు సుప్రీంకోర్టుకు పూర్తి నివేదిక సమర్పణ

తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడిగా ఉన్న ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ ఆరో రోజు కూడా కొనసాగింది. ఈ విచారణ నేటితో ముగియనున్న నేపథ్యంలో, సిట్ బృందం విచారణను మరింత వేగవంతం చేసింది. గత ఆరు రోజులుగా కొనసాగుతున్న ఈ ప్రక్రియలో ప్రధానంగా సాంకేతిక అంశాలతో పాటు, అప్పటి రాజకీయ నాయకుల ఫోన్లను ఏ విధంగా ట్యాపింగ్ చేశారనే కోణంలో అధికారులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. అప్పటి ప్రభుత్వ పెద్దల నుంచి అందిన ఆదేశాల మేరకే ప్రభాకర్ రావు మరియు ఆయన బృందం ఈ ఫోన్ ట్యాపింగ్ కార్యకలాపాలకు పాల్పడినట్లు సిట్ ఇప్పటికే కీలక ఆధారాలను సేకరించినట్లు తెలుస్తోంది. విచారణలో భాగంగా ప్రభాకర్ రావు సెల్ ఫోన్లు ఫార్మాట్ చేయడంపై సిట్ బృందం గట్టిగా ప్రశ్నిస్తోంది. ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ నుండి అందిన నివేదికల ఆధారంగా అధికారులు విచారణను ముందుకు తీసుకెళు న్నారు. ముఖ్యంగా వాట్సాప్ కాలింగ్, చాటింగ్ డేటా రిపోర్ట్‌లతో పాటు ఐపీ అడ్రస్‌ల ఆధారంగా సాక్ష్యాలను సేకరిస్తున్నారు. మీరు ఎలాంటి తప్పు చేయనప్పుడు మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు మరియు క్లౌడ్ స్టోరేజ్‌లోని డేటాను ఎందుకు డిలీట్ చేయాల్సి వచ్చిందని అధికారులు ప్రభాకర్ రావును నిలదీస్తున్నారు. ఈ కస్టోడియల్ ఇన్వెస్టిగేషన్‌లో వెలుగు చూసిన అత్యంత కీలకమైన వివరాలు మరియు సేకరించిన సాక్ష్యాధారాలతో కూడిన పూర్తి స్థాయి నివేదికను రాష్ట్ర ప్రభుత్వం రేపు సుప్రీం కోర్టుకు సమర్పించనుంది. ప్రభాకర్ రావు ఇచ్చిన సమాచారం మరియు సిట్ సేకరించిన సాంకేతిక ఆధారాలు ఈ కేసులో తదుపరి పరిణామాలకు అత్యంత కీలకం కానున్నాయి. రేపటితో కస్టడీ ముగియనుండటంతో, చివరి రోజు విచారణలో మరిన్ని కీలక విషయాలు బయటకు వచ్చే అవకాశం కనిపిస్తోంది.

# మెడికుంద సర్పంచ్, వార్డు మెంబర్లకు ఘనంగా సన్మానం

మెడికుంద ఎస్సీ అధ్యక్షులు అసింపల్లి యాదయ్య, ఉపాధ్యక్షులు ఏర్పుల నగేష్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా, వట్ పల్లి మండలం మెడికుంద గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ నాలచేరు చంద్రకళను, ఉప సర్పంచ్ నిర్మలను 7 మంది వార్డు సభ్యులను ఎస్సీ అధ్యక్షులు అసింపల్లి యాదయ్య, ఉపాధ్యక్షులు ఏర్పుల నగేష్ హృదయపూర్వకంగా అభినందించి, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మేడికుంద గ్రామం ఎస్సీ అధ్యక్షుడు అసింపల్లి యాదయ్య మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధే లక్ష్యంగా సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులందరూ ఐక్యతతో, సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలందరికీ చేరవేసి, మెడికుందను ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. నూతన ప్రజా ప్రతినిధులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి నాయకత్వంలో గ్రామం అన్ని రంగాల్లో ముందుకు సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎస్సీ ఉపాధ్యక్షులు ఏర్పుల నగేష్ మాట్లాడుతూ.. గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని, మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేయాలని అన్నారు. గ్రామ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు.

# సంపాదకీయం 4

suryaeditpage@gmail.com

## రామ్ వర్సెస్ గాంధీ

దేశవ్యాప్తంగా గ్రామీణ పేదలకు కొంగుబంగారంగా నిలిచినామహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకణ్ణ పేరు మార్పు ఇప్పుడు దేశ రాజకీయాల్లో పెను దుమారం రేపుతోంది. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం దాదాపు రెండు దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ పథకం స్థానంలో ఃవికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ – గ్రామీణ్ః (విబి –జీ రామ్‌జీ) ) అనే కొత్త బ్లిను ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఈ కొత్త పేరులోని అక్షరాలను కలిపి చదివితే ఃజీ –రామ్‌జ్ణి అని వస్తుండటం, అదే సమయంలో పథకం పేరు నుండి ఃమహాత్మా గాంధీః పేరును తొలగించడం ఇప్పుడు ఃగాంధీ వర్సెస్ రామ్ః అనే సరికొత్త రాజకీయ యుద్ధానికి దారితీసింది.

ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం, కేవలం పేరు మార్పు మాత్రమే కాకుండా పథకంలో కొన్ని కీలక మార్పులను కూడా ప్రతిపాదించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న 100 రోజుల పని దినాలను 125 రోజులకు పెంచడం, వేతనాలను సవరించడం వంటి సానుకూల అంశాఉన్నప్పటికీ, నిధుల కేటాయింపులో కేంద్రం తన వాటాను తగ్గించుకోవడం వివాదాస్పదమైంది. ఇప్పటివరకు కేంద్రమే సింహభాగం భరిస్తున్న ఈ పథకంలో, ఇకపై కేంద్రం 60 శాతం, రాష్ట్రా40 శాతం నిధుభరించాలని ప్రతిపాదించడంతో రాష్ట్ర ప్రభుత్వాలపై అదనపు ఆర్థిక భారం పడనుంది. అలాగే వ్యవసాయ పనుఎక్కువగా ఉండే సమయంలో ఈ పథకాన్ని తాత్కాలికంగా నిలిపివేసే అధికారం కూడా రాష్ట్రాలకు కల్పించారు.

ఈ నిర్ణయంపై ప్రతిపక్షాముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ తీవ్ర స్థాయిలో మండిపడుతోంది. జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడం అంటే ఆయన వారసత్వాన్ని అవమానించడమేనని ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే వంటి నేతధ్వజమెత్తారు. గాంధీజీ ఆశయాలైన గ్రామ స్వరాజ్యం, రామరాజ్యం అనేవి పరస్పర విరుద్ధం కావని, కానీ రాజకీయ ప్రయోజనాల కోసం గాంధీ పేరును తొలగించి రాముడి పేరును వాడుకోవడం అన్యాయమని శశి థరూర్ వంటి నాయకువిమర్శిస్తున్నారు. గాంధీజీ చిట్టచివరి మాట ఃహే రామ్ః అని, అటువంటి వ్యక్తి పేరును పథకం నుండి తొలగించడం వెనుక ఉన్న మనస్తత్వం ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు.

ఈ పేరు మార్పు వివాదం పార్లమెంటును కూడా కుదిపేస్తోంది. విపక్ష ఎంపీగాంధీజీ చిత్రపటాలతో సభలో నిరసనతెపుతూ, కేంద్రం కావాలనే యూపీఏ కాలం నాటి చారిత్రాత్మక పథకాల గుర్తింపును చెరిపేయాలని చూస్తోందని ఆరోపిస్తున్నారు. మ–రోవైపు ప్రభుత్వం మాత్రం ఇది కేవలం పేరు మార్పు మాత్రమే కాదని, ఃవికసిత్ భారత్ 2047ః లక్ష్యంలో భాగంగా పథకాన్ని మరింత పటిష్టం చేసే ప్రక్రియ అని సమర్థించుకుంటోంది. ఈ పేరు యుద్ధం చివరకు గ్రామీణ కూలీల పొట్ట కొట్టేలా మారుతుందా లేక 125 రోజుల పనితో వారి జీవితాల్లో వెగునింపుతుందా అన్నది కాలమే నిర్ణయించాలి.

జాతీయ రాజకీయాల్లో సెన్సేషన్‌గా మారిన ఈ ఉపాధి హామీ పథకం మార్పుల వెనుక లోతైన రాజకీయ వ్యూహాఉన్నాయనే చర్చ జరుగుతోంది. సాధారణంగా ఒక పథకం పేరును మార్చడం కొత్తేమీ కానప్పటికీ, జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించి, ఆ అక్షరాల కలయిక ద్వారా ఃరామ్‌జీః అనే అర్థం వచ్చేలా రూపొందించడం వెనుక సాంస్కృతిక జాతీయవాదాన్ని ప్రతిబింబించే ప్రయత్నం ఉందని రాజకీయ విశ్లేషకుభావిస్తున్నారు. ఈ నిర్ణయం ద్వారా ప్రభుత్వం గ్రామీణ ఓటు బ్యాంకును ఆకట్టుకోవడమే కాకుండా, కాంగ్రెస్ పార్టీకి అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ పథకం నుండి ఆ పార్టీ గుర్తులను పూర్తిగా చెరిపివేయాలని భావిస్తున్నట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, ఃవికసిత్ భారత్ః బ్రాండింగ్‌ను ప్రతి గ్రామంలోని సామాన్య కూలీ స్థాయి వరకు తీసుకెళ్లడమే ఈ మార్పులోని అసఉద్దేశమని విపక్షాఆరోపిస్తున్నాయి.

కేవలం పేరు మార్పుతోనే ఆగకుండా, నిధుల భాగస్వామ్యంలో కేంద్రం తీసుకొస్తున్న మార్పురాష్ట్రాల మధ్య కొత్త చిచ్చును రాజేస్తున్నాయి. ఇప్పటివరకు అన్–స్కిల్డ్ లేబర్ వేతనాల్లో 100 శాతం నిధులను కేంద్రమే భరిస్తూ వస్తోంది. అయితే ప్రతిపాదిత ఃజీ–రామ్–జీః బ్లిలో దీనిని 60:40 నిష్పత్తికి మార్చాలని చూడటం వల్ల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలపై వేల కోట్ల భారం పడే అవకాశం ఉంది. దీనివల్ల ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రాఈ పథకాన్ని సరిగ్గా అమచేయలేవని, తద్వారా పరోక్షంగా ఈ పథకాన్ని బలహీనపరిచే కుట్ర జరుగుతోందని రైతు సంఘాఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. గాంధీ గ్యారెంటీ ఇచ్చిన పని హక్కును ఇప్పుడు కేవలం ఒక మిషన్ తరహాలో మార్చడం వల్ల చట్టపరమైన రక్షణకోల్పోయే ప్రమాదం ఉందని నిపుణుహెచ్చరిస్తున్నారు.

మరోవైపు, ఈ ఃనేమ్ వార్ః ఇప్పుడు భావజాల పోరాటంగా మారింది. గాంధీజీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా సామాజిక కార్యకర్త, మేధావుగళం విప్పుతున్నారు. గ్రామీణ భారతదేశానికి ఆత్మ వంటి పథకం నుండి గాంధీని వేరు చేయడం అంటే, ఆ పథకానికి ఉన్న నైతిక వితగ్గించడమేనని వారు వాదిస్తున్నారు. దీనికి కౌంటర్‌గా ప్రభుత్వం తన వాదనను బలంగా వినిపిస్తోంది. కేవలం గాంధీ పేరు మీద ఓట్లు దండుకోవడం కంటే, 125 రోజులకు పని పెంచి కూలీల ఆర్థిక స్థితిని మెరుగుపరచడమే తమ లక్ష్యమని బీజేపీ నేతస్పష్టం చేస్తున్నారు. రాముడి పేరు మీద ఉన్న ఃరామ్–జీః అనే పిపు ప్రజలకు మరింత చేరువగా ఉంటుందని, అది సార్వత్రిక సంక్షేమానికి సంకేతమని వారు సమర్థించుకుంటున్నారు.

ప్రస్తుతం ఈ బ్లి పార్లమెంటు ఉమ్మడి కమిటీ పరిశీలనలో ఉండటంతో, రానున్న రోజుల్లో ఈ నిరసనమరింత తీవ్రమయ్యే అవకాశం కనిపిస్తోంది. ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న దాదాపు 15 కోట్ల మంది కూలీఈ పేరు మార్పును ఎలా స్వీకరిస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఒకవైపు గాంధీ వారసత్వం, మరోవైపు కొత్త తరం అభివృద్ధి నినాదాల మధ్య నగుతున్న ఈ ఉపాధి హామీ పథకం భవిష్యత్తు ఇప్పుడు దేశవ్యాప్త చర్చాంశనీయమైంది. చట్టంలో చేసే మార్పుకూలీల వేతనాల చెల్లింపుల్లో జాప్యాన్ని తగ్గిస్తాయా లేక కేవలం పేరు మార్పుతోనే సరిపెడతారా అన్నది బ్లి ఆమోదం పొందాక వెడే నిబంధనలను బట్టి త్తుంది.

ఉపాధి హామీ పథకంలో చోటు చేసుకుంటున్న ఈ పరిణామాకేవలం పరిపాలనాపరమైన మార్పుగా కాకుండా, ఒక బలమైన రాజకీయ సందేశంగా దేశవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తున్నాయి. ముఖ్యంగా ఈ పథకం కింద ఇచ్చే జాబ్ కార్డులపై మహాత్మా గాంధీ ఫోటో స్థానంలో ప్రధానమంత్రి ఫోటోను లేదా ఃవికసిత్ భారత్ః లోగోను చేర్చాలనే ప్రతిపాదనలపై క్షేత్రస్థాయిలో మిశ్రమ స్పందన వ్యాక్తమవుతోంది. కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ఆధునీకరించే ప్రక్రియలో భాగంగా ఆధార్ ఆధారిత చెల్లింపులను మరియు ముఖ గుర్తింపు ఆధారిత హాజరు విధానాన్ని కచ్చితం చేస్తోంది. అయితే, సాంకేతికత పేరిట సామాన్య కూలీలకు పని దూరం కాకూడదని, పేరు ఏదైనా సరే పేదవాడి చేతికి సరైన సమయంలో కూలి అందడమే ముఖ్యమని సామాజిక విశ్లేషకుఅభిప్రాయపడుతున్నారు.

మొత్తం మీద చూస్తే, ఉపాధి హామీ పథకం అనేది కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదు, అది గ్రామీణ పేదల జీవన భద్రతకు ఒక చట్టబద్ధమైన గ్యారెంటీ. ఃగాంధీ వర్సెస్ రామ్ః అనే ఈ పేరు యుద్ధం రాజకీయంగా వేడి పుట్టించవచ్చు కానీ, సామాన్య కూలీకి కావలసింది ఏడాది పొడవునా ఉపాధి , గిట్టుబాటు వేతనం. ప్రభుత్వం ప్రతిపాదించిన 125 రోజుల పనిదినాల హామీ గనుక నిజాయితీగా అమజరిగితే అది పేదరిక నిర్మూలనలో గొప్ప ముందడుగు అవుతుంది. అదే సమయంలో, నిధుల భారాన్ని రాష్ట్రాలపై నెట్టడం వల్ల పథకం కుంటుపడకుండా చూడాల్సిన బాధ్యత కేంద్రంపై ఉంది. పేరు మార్పు అనేది గుర్తింపుకు సంబంధించిన అంశం అయితే, నిధుల కేటాయింపు మరియు అమఅనేది కోట్లాది మంది ఆకలి తీర్చే అంశం. కాబట్టి, ఈ ఃనేమ్ వార్ః మధ్యలో అసలైన లక్ష్యం దెబ్బతినకుండా, పథకంలోని పారదర్శకతను పెంచుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే ఈ వివాదానికి సరైన పరిష్కారం కాగలదు.

## సెంచరీ దిశాగా అడుగులేస్తున్న రూపాయి

■ 91 దాటి ముందుకు వెళ్తుండటం ఆందోళనకరం ■ భారత్‌లో వృద్ధి రేటుపై కొన్ని అనుమానా ■ తమ పెట్టుబడులను ఉపసంహరించుకుంటున్న విదేశీ సంస్థాగత పెట్టుబడిదారు ■ సురక్షిత డాలర్ల రూపంలోకి మారుస్తున్న ఇన్వెస్టర్లు ■ రుణాలపై వడ్డీ భారం పెరిగి సామాన్యుడికి మరింత భారం



తేజస్వి
హైదరాబాద్

అమెరికన్ డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విఎన్నడూ లేని విధంగా 91 రూపాయల కనిష్ట స్థాయికి పడిపోవడం దేశ ఆర్థిక వ్యవస్థలో ఒక కీలక మపుగా మారింది. అంతర్జాతీయ మార్కెట్‌లో డాలర్‌కు విపరీతమైన డిమాండ్ పెరగడం, అదే సమయంలో భారత కరెన్సీపై ఒత్తిడి పెరగడం ఈ పతనానికి ప్రధాన కారణం. గత కొన్ని నెలగా క్రమంగా క్షీణిస్తూ వచ్చిన రూపాయి, ఇప్పుడు 91 దాటి ముందుకు వెళ్తుండటంతో ఇన్వెస్టర్లు మరియు సామాన్య ప్రజలలో ఆందోళన మొదలైంది. ఈ పతనం కేవలం మన దేశానికే పరిమితం కాకుండా, ప్రపంచవ్యాప్తంగా డాలర్ బలపడటం వల్ల జరుగుతున్న పరిణామం అని ఆర్థిక నిపుణువిశ్లేషిస్తున్నారు. అయితే, ఇతర ఆసియా కరెన్సీలతో పోలిస్తే రూపాయి వేగంగా బలహీనపడటంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. దేశీయంగా ద్రవ్యోల్బణం పెరగడం మరియు విదేశీ మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితి రూపాయిని మరింత దెబ్బతీశాయి.

**పెట్టుబడుల ఉపసంహరణ –వాణిజ్య యుద్ధం:** రూపాయి పతనానికి ప్రధాన కారణం విదేశీ సంస్థాగత పెట్టుబడిదారు భారత స్టాక్ మార్కెట్ల నుండి తమ నిధులను వెనక్కి తీసుకోవడమే. గ్లోబల్ మార్కెట్‌లో వడ్డీ రేట్లు ఆకర్షణీయంగా ఉండటం మరియు భారత్‌లో వృద్ధి రేటుపై కొన్ని అనుమానాఉండటంతో, ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను సురక్షితమైన డాలర్ల రూపంలోకి మార్చుకుంటున్నారు. దీనివల్ల డాలర్లకు డిమాండ్ పెరిగి రూపాయి విక్ళంగిపోతోంది. మరోవైపు, అమెరికాలో రాజకీయ మార్పుమరియు ట్రంప్ ప్రభుత్వం అనుసరిస్తున్న వాణిజ్య విధానాకూడా రూపాయిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. భారత్ నుండి వచ్చే ఎగుమతులపై సుంకాపెంచుతామనే హెచ్చరిక, అంతర్జాతీయ వాణిజ్యంలో అనిశ్చితిని సృష్టించాయి. దీనికి తోడుగా మన దేశపు దిగుమతుల ఖర్చు పెరగడం, ఎగుమతుల ద్వారా వచ్చే ఆదాయం తగ్గడం వల్ల ఏర్పడిన ఃకరెంట్ అకౌంట్ లోటుః రూపాయిని బలహీనపరిచింది.

**బ్యాంకింగ్ రంగం,రుణాలపై ప్రభావం :** రూపాయి వినిరంతరం క్షీణిస్తున్నప్పుడు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి వడ్డీ రేట్లను పెంచే అవకాశం ఉంటుంది. వడ్డీ రేట్లు పెరిగితే, బ్యాంకుఇచ్చే గృహ రుణా, వాహన రుణామరియు వ్యక్తిగత రుణాలపై వడ్డీ భారం పెరుగుతుంది. ఇది సామాన్య ప్రజల నెలవారీ ఈఎంఐల పై నేరుగా ప్రభావం చూపుతుంది. ఇన్వెస్టర్లు బ్యాంకింగ్ రంగంలో పెట్టుబడి పెట్టేటప్పుడు ఆర్‌బీఐ తీసుకోబోయే కఠిన నిర్ణయాలను గమనిస్తూ ఉండాలి. మరోవైపు, విదేశాల నుండి భారీగా అప్పుతీసుకున్న భారతీయ కార్పొరేట్ కంపెనీలకు రూపాయి పతనం ఒక పెద్ద సవాగా మారుతుంది. వారు డాలర్లలో తీసుకున్న అప్పును తిరిగి చెల్లించేటప్పుడు, రూపాయి వితగ్గడం వల్ల అదనంగా కోట్లాది రూపాయ చెల్లించాల్సి వస్తుంది. దీనివల్ల ఆయా కంపెనీల నికర లాభాతగ్గి, స్టాక్ మార్కెట్‌లో వాటి షేర్ల విపడిపోయే అవకాశం ఉంటుంది. కాబట్టి, విదేశీ రుణాతక్కువగా ఉండి, దేశీయంగా బలంగా ఉన్న బ్యాంకుమరియు కంపెనీలను ఎంచుకోవడం పెట్టుబడిదారులకు మేచేస్తుంది.

**ముడి చమురు –ద్రవ్యోల్బణ సెగ:** భారతదేశం తన అవసరాలకు కావలసిన ముడి చమురులో దాదాపు 80 శాతానికి పైగా దిగుమతి చేసుకుంటుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరస్థిరంగా ఉన్నప్పటికీ, రూపాయి విపడిపోవడం వల్ల మనం చెల్లించాల్సిన మొత్తం పెరుగుతుంది. దీనివల్ల దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరపెరుగుతాయి. ఇంధన ధరల పెరుగుదల రవాణా ఖర్చులను పెంచి, కూరగాయల నుండి పప్పు దినుసుల వరకు అన్ని నిత్యావసర వస్తువుల ధరపెరగడానికి కారణమవుతుంది. ఈ పరిస్థితిని ఃదిగుమతి చేసుకున్న ద్రవ్యోల్బణంః (ఇంపోర్టెడ్ ఇన్ ఫ్లేషన్ )అని హ్తారు. దీనివల్ల ప్రజల కొనుగోశక్తి తగ్గి, ఆర్థిక వ్యవస్థ మందగించే ప్రమాదం ఉంటుంది. ఇన్వెస్టర్లు ఈ సమయంలో ఎనర్జీ మరియు లాజిస్టిక్స్ రంగాల్లో ఉన్న కంపెనీల పనితీరును నిశితంగా గమనించాలి. ప్రభుత్వం పెట్రోల్ ధరలను నియంత్రించడానికి ఎక్సైజ్ సుంకాలను తగ్గిస్తుందా లేదా అనేది కూడా రూపాయి స్థిరత్వానికి కీలకం కానుంది. రూపాయి విపతనమవ్వడం అనేది దేశ ఆర్థిక వ్యవస్థకు సవాగా మారినప్పటికీ, కొన్ని రంగా--- ముఖ్యంగా ఎగుమతులపై ఆధారపడిన సాఫ్ట్‌వేర్ మరియు ఫార్మా రంగా--- దీని నుండి భారీగా లాభపడుతున్నాయి.

**సాఫ్ట్‌వేర్ ,ఐటీ రంగం:** భారతీయ ఐటీ కంపెనీతమ సేవలలో సింహభాగాన్ని అమెరికా మరియు ఐరోపా దేశాలకు ఎగుమతి చేస్తాయి. వీరికి ఆదాయం డాలర్ల రూపంలో వస్తుంది, కానీ ఖర్చు(జీతా, అద్దె) రూపాయల్లో ఉంటాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి వితగ్గినప్పుడు, వారు సంపాదించిన ప్రతి డాలర్‌కు గతంలో కంటే ఎక్కువ రూపాయలభిస్తాయి. ఉదాహరణకు, డాలర్ 85 నుండి 91కి చేరితే, కేవలం కరెన్సీ మార్పిడి వల్లే కంపెనీల లాభదాయకత 2 నుండి 3 శాతం మెరుగుపడుతుంది. అందువల్ల, రూపాయి బలహీనపడుతున్న సమయంలో ఐటీ షేర్లలో పెట్టుబడుపెట్టడం ఇన్వెస్టర్లకు రక్షణ కవచంలా పనిచేస్తుంది. మార్కెట్ ఒడిదుడుకులకు లోనైనప్పుడు కూడా ఐటీ కంపెనీల బ్యాలెన్స్ షీట్లు పటిష్టంగా ఉండటానికి ఈ డాలర్ ఆదాయమే ప్రధాన కారణం. అయితే, అమెరికాలో ఆర్థిక మాంద్యం సంకేతాఉంటే మాత్రం ఈ లాభం కొంత తగ్గే అవకాశం ఉంటుంది, కాబట్టి కంపెనీల ఆర్డర్ బుక్స్‌ని కూడా గమనిస్తూ పెట్టుబడుపెట్టడం శ్రేయస్కరం.

**ఫార్మా ,ఇతర ఎగుమతి రంగా:** ఐటీ రంగం లాగే ఫార్మా (మందుల తయారీ) రంగం కూడా రూపాయి పతనం వల్ల లాభపడుతుంది. భారత్ ప్రపంచానికి ఫార్మసీగా గుర్తింపు పొందింది మరియు మన దేశం నుండి భారీగా మందు–అమెరికాకు ఎగుమతి అవుతాయి. రూపాయి వితగ్గడం వల్ల అంతర్జాతీయ మార్కెట్‌లో మన దేశ ఉత్పత్తుల ధరతగ్గుతాయి, దీనివల్ల విదేశీ కొనుగోదారులకు భారతీయ వస్తువుచౌకగా కనిపిస్తాయి.

ఇది ఎగుమతుపెరగడానికి మరియు కంపెనీల ఆదాయం వృద్ధి చెందడానికి దోహదపడుతుంది. టెక్స్‌టైల్స్ (దుస్తు), కెమికల్స్ మరియు ఆభరణాల ఎగుమతిదారుకూడా ఈ సమయంలో సానుకూల వృద్ధిని నమోదు చేస్తారు. ఇన్వెస్టర్లు ఎగుమతులపై ఎక్కువ దృష్టి సారించే మిడ్–క్యాప్ కంపెనీలను ఎంచుకోవడం ద్వారా రూపాయి పతనం నుండి వచ్చే లాభాలను తమ పోర్ట్‌ఫోలియోలో పొందవచ్చు. అయితే, ముడి సరుకులను విదేశాల నుండి దిగుమతి చేసుకునే కంపెనీల విషయంలో మాత్రం జాగ్రత్తగా ఉండాలి, ఎందుకంటే వారికి దిగుమతి ఖర్చుపెరిగి లాభాతగ్గే అవకాశం ఉంటుంది.

**ప్రవాస భారతీయులకు ,రెమిటెన్స్‌కు సువర్ణావకాశం:** రూపాయి వి91 దాటడం అనేది విదేశాల్లో ముఖ్యంగా అమెరికా, గల్ఫ్ దేశాల్లో నివసించే భారతీయులకు ఒక గొప్ప అవకాశం. వారు పంపే ప్రతి డాలర్ లేదా దిర్హామ్ ఇప్పుడు స్వదేశంలో ఎక్కువ విఇస్తుంది. దీనివల్ల ప్రవాస భారతీయుభారత్‌లో రియల్ ఎస్టేట్ లేదా ఫిక్స్‌డ్ డిపాజిట్లలో పెట్టుబడుపెట్టడానికి మొగ్గు చూపుతారు. ఇది దేశంలోకి విదేశీ కరెన్సీ ప్రవాహాన్ని పెంచి, పరోక్షంగా రూపాయికి కొంత మద్దతు నిస్తుంది. రూపాయి పతనం సామాన్యుడికి ధరల భారంగా మారినప్పటికీ, ఎగుమతి ఆధారిత వ్యాపారాలకు మరియు విదేశీ ఆదాయం ఉన్నవారికి ఇది లాభాలను తెచ్చిపెడుతుంది. స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లు దిగుమతులపై ఆధారపడే కంపెనీల (ఉదాహరణకు పెయింట్స్, టైర్లు) కంటే, ఎగుమతుచేసే కంపెనీల వైపు మొగ్గు చూపడం ఈ సమయంలో సరైన వ్యూహం.

రూపాయి విపతనం కొనసాగుతున్న నేపథ్యంలో, ఈ ప్రభావం కేవలం కంపెనీల లాభాలకే పరిమితం కాకుండా దేశీయ బ్యాంకింగ్ రంగం మరియు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుంది. దీనికి సంబంధించి తదుపరి విశ్లేషణ ఇక్కడ ఉంది:

**100 రూపాయల స్థాయికి చేరుతుందా? :** ప్రస్తుత ధోరణిని బట్టి చూస్తే, రూపాయి వి100 రూపాయల మార్కును తాకు తుందా అనే భయం కలగడం సహజం. అయితే ఆర్థిక నిపుణుల అంచనా ప్రకారం, రూపాయి తక్షణమే 100కు చేరుకునే అవకాశం తక్కువ. కానీ, ఒకవేళ అంతర్జాతీయంగా చమురు ధరభారీగా పెరిగినా లేదా అమెరికా–చైనా వాణిజ్య యుద్ధం మరింత ముదిరినా, వచ్చే 12 నుండి 18 నెలల కాలంలో రూపాయి 95 నుండి 100 మధ్యకు వెళ్లే ప్రమాదం ఉందని కొందరు హెచ్చరిస్తున్నారు. భారత రిజర్వ్ బ్యాంక్ వద్ద ఉన్న భారీ విదేశీ మారక నిల్వరూపాయిని రక్షించే కవచంలా పనిచేస్తాయి. రూపాయి విమరీ వేగంగా పడిపోతే, ఆర్‌బీఐ తన వద్ద ఉన్న డాలర్లను మార్కెట్లోకి విడుదల చేసి రూపాయిని స్థిరీకరించే ప్రయత్నం చేస్తుంది. కాబట్టి 100 రూపాయల స్థాయి అనేది ఒక తీవ్రమైన పరిస్థితి మాత్రమేనని, అంతకంటే ముందే ప్రభుత్వం మరియు ఆర్‌బీఐ దిద్దుబాటు చర్యచేపడతాయని భావించవచ్చు.

**పరిష్కార మార్గా–సామాన్యుడిపై ప్రభావం:** రూపాయిని కాపాడుకోవాలంటే భారత్ తన ఎగుమతులను గణనీయంగా పెంచుకోవాలి. మేక్ ఇన్ ఇండియా ద్వారా స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించి, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలి. ముఖ్యంగా ముడి చమురు దిగుమతులను తగ్గించేందుకు ఎలక్ట్రిక్ వాహనామరియు ప్రత్యామ్నాయ ఇంధనాలపై దృష్టి పెట్టడం దీర్ఘకాలికంగా రూపాయికి మేచేస్తుంది. అలాగే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించేలా నిబంధనలను సరళతరం చేయాలి. సామాన్యుడి విషయానికి వస్తే, రూపాయి పతనం అంటే పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల అని అర్థం. ఇది నిత్యావసర వస్తువుల ధరపెరగడానికి దారితీస్తుంది. విదేశీ విద్య కోసం వెళ్లే విద్యార్థులకు మరియు విదేశీ పర్యటనచేసేవారికి ఇది భారంగా మారుతుంది. అయితే, సాఫ్ట్‌వేర్ ఎగుమతుచేసే కంపెనీలకు మరియు ప్రవాస భారతీయుపంపే డబ్బుకు రూపాయి వితగ్గడం వల్ల ఎక్కువ లాభం చేకూరుతుంది.

**భవిష్యత్తు కార్యాచరణ:** రూపాయి 91 మార్కును దాటడం అనేది ఒక హెచ్చరిక లాంటిది. అయితే, భారతదేశ ఆర్థిక పునాదుబలంగా ఉన్నందున ఆందోళన చెందాల్సిన పనిలేదని ప్రభుత్వం చెబుతోంది. చైనా నుండి పెట్టుబడువెనక్కి వస్తున్న క్రమంలో, భారత్ తన తయారీ రంగాన్ని మరింత బలోపేతం చేసుకుంటే దీర్ఘకాలంలో రూపాయి బలపడుతుంది. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడం ద్వారా కూడా విదేశీ కరెన్సీని ఆకర్షించవచ్చు. సామాన్య ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను ఒకే రంగంలో కాకుండా, ఐటీ వంటి ఎగుమతి రంగామరియు దేశీయ వినియోగంపై ఆధారపడే రంగాల మధ్య సమతుల్యం చేసుకోవడం ఉత్తమం. రూపాయి పతనం అనేది ఒక తాత్కాలిక సంక్షోభమా లేక దీర్ఘకాలిక మార్పు అన్నది రాబోయే కేంద్ర బడ్జెట్ మరియు అమెరికా వాణిజ్య విధానాలపై ఆధారపడి ఉంటుంది. రూపాయి విపతనాన్ని అడ్డుకుని, తిరిగి దానిని బలోపేతం చేయడం అనేది రాత్రికి రాత్రి జరిగే పని కాదు. దీనికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు కేంద్ర ప్రభుత్వం సమన్వయంతో దీర్ఘకాలిక మరియు స్వల్పకాలిక వ్యూహాలను అమచేయాల్సి ఉంటుంది. రూపాయిని తిరిగి పూర్వస్థితికి తీసుకురావడానికి చేయాల్సిన ముఖ్యమైన చర్యఉన్నాయి.

**ఆర్‌బీఐ జోక్యం –విదేశీ మారక నిల్వల వినియోగం:** రూపాయి వివేగంగా పడిపోతున్నప్పుడు ఆర్‌బీఐ రంగంలోకి దిగడం అత్యంత తక్షణ చర్య. ఆర్‌బీఐ తన వద్ద ఉన్న డాలర్ నిల్వలను బహిరంగ మార్కెట్‌లో విక్రయిస్తుంది. మార్కెట్‌లో డాలర్ల లభ్యత పెరిగినప్పుడు, సహజంగానే డాలర్ ధర తగ్గి రూపాయి విపెరుగుతుంది. అయితే, ఈ చర్య పరిమితంగానే ఉంటుంది, ఎందుకంటే విదేశీ మారక నిల్వలను పూర్తిగా ఖర్చు చేయడం దేశ ఆర్థిక భద్రతకు మంచిది కాదు. దీనితో పాటు, ఆర్‌బీఐ వడ్డీ రేట్లను పెంచడం ద్వారా కూడా రూపాయిని కాపాడుకోవచ్చు. వడీరేట్లు పెరిగితే, విదేశీఇన్వెస్టర్లు భారతీయ బాండ్లలో పెట్టుబడి పెట్టడానికి ఆసక్తిచూపుతారు. దీనివల్ల దేశంలోకి డాలర్ల ప్రవాహం పెరిగి, రూపాయికి డిమాండ్ పెరుగుతుంది., దీనివల్ల దేశీయంగా లోన్లపై వడ్డీ రేట్లు పెరిగి సామాన్యులపై భారం పడుతుందనే ప్రతికూలత కూడా ఉంది.

**దిగుమతుల తగ్గింపు ,ఎగుమతుల ప్రోత్సాహం:** రూపాయి బలపడాలంటే మనం విదేశాల నుండి కొనే వస్తువులను తగ్గించి, మనం అమ్మే వస్తువులను పెంచాలి. భారతదేశం ప్రధానంగా ముడి చమురు, బంగారం మరియు ఎలక్ట్రానిక్ వస్తువులను దిగుమతి చేసుకుంటుంది. వీటిపై ఆధారపడటాన్ని తగ్గించడానికి ప్రభుత్వం చర్యతీసుకోవాలి. ఉదాహరణకు, ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడం ద్వారా పెట్రోల్ దిగుమతులను తగ్గించవచ్చు. అలాగే, అత్యవసరం కాని వస్తువులపై దిగుమతి సుంకాలను పెంచడం ద్వారా డాలర్లు బయటకు వెళ్లకుండా చూడవచ్చు. మరోవైపు, ఃమేక్ ఇన్ ఇండియా పథకాన్ని మరింత వేగవంతం చేసి, అంతర్జాతీయ స్థాయి ఉత్పత్తులను ఇక్కడే తయారు చేయాలి. మన ఎగుమతుపెరిగితే, విదేశీయుమన వస్తువులను కొనడానికి రూపాయలను సేకరించాల్సి ఉంటుంది, తద్వారా మన కరెన్సీకి అంతర్జాతీయ మార్కెట్‌లో విపెరుగుతుంది. ముఖ్యంగా వ్యవసాయం, ఐటీ మరియు తయారీ రంగాల నుండి ఎగుమతులను రెట్టింపు చేయడంపై దృష్టి సారించాలి.

**విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం:** భారత ఆర్థిక వ్యవస్థపై విదేశీ ఇన్వెస్టర్లకు నమ్మకం కలిగించడం రూపాయి పునరుద్ధరణకు చాలా ముఖ్యం. స్టాక్ మార్కెట్ నుండి వెనక్కి వెళ్తున్న నిధులను అడ్డుకోవడానికి, ప్రభుత్వం పన్ను నిబంధనలను సరళతరం చేయాలి. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుపెరిగితే, అవి దేశంలోనే స్థిరంగా ఉంటాయి.

మౌలిక సదుపాయాల కల్పన, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ మరియు స్టార్టప్ రంగాల్లోకి విదేశీ మూలధనం వచ్చేలా చూడటం ద్వారా డాలర్ల కొరతను అధిగమించవచ్చు. అంతేకాకుండా, ప్రవాస భారతీయుతమ పొదుపు మొత్తాన్ని భారతీయ బ్యాంకుల్లో డిపాజిట్ చేసేలా ప్రత్యేక పొదుపు పథకాలను, ఆకర్షణీయమైన వడ్డీ రేట్లను ప్రవేశపెట్టాలి. గతంలో కూడా రూపాయి సంక్షోభంలో ఉన్నప్పుడు ఎన్‌ఆర్‌ఐ బాండ్ల ద్వారా భారత్ విజయ వంతంగా డాలర్లను సేకరించింది. ఈ రకమైన చర్యరూపాయిని 91 నుండి మళ్లీ 80–85 స్థాయికి తీసుకురావడానికి తోడ్పడతాయి.

రూపాయి బలోపేతం అనేది కేవలం గణాంకాలకు సంబంధించింది కాదు, అది దేశ ఆర్థిక సత్తాకు నిదర్శనం. రాజకీయ స్థిరత్వం, బలమైన వాణిజ్య ఒప్పందామరియు స్వయం సమృద్ధి వైపు అడుగువేయడమే రూపాయి పతనాన్ని అడ్డుకోవడానికి శాశ్వత పరిష్కారా.

## పతనం పరేషానీనా? పఠాన్ లా పాఠమా?!



ఫీరోజ్ ఖాన్
9640466464

భారతదేశం ఃచంద్రయాన్–3ఃని చూసి జబర్దస్త్‌గా ఖుషీ అయ్యింది. మరీ ఆ విజయం వెనుక, ఇస్రో తొలి ఫెయ్యూర్ల నుండి నేర్చుకున్న ఃకఠిన శిక్షణః అసమూలధనం కాదా? ఒకపక్క టెస్లా సాబ్ ఎలాన్ మస్క్ తన రాకెట్లు దఫా దఫా విఫలమైనా మళ్లీ నిలబడుతున్నాడు, కానీ మన యువతరం మాత్రం ఒకే ఒక్క విఫలయత్నంతో ఃజిందగీ ఖతంః అనుకుంటున్నారు. సుప్రీంకోర్టులో న్యాయం కోసం ఓడిన ఒక వాదన, రేపటి నూతన చట్టాల కోసం ఒక రోడ్‌మ్యాప్ కాగలదు. ఈ ఓటమి పరేషానీ (ఆందోళన) పట్టుకొని కోట్లాది యువత కొత్త ప్రయోగాచేయకుండా ఃదూరంః అవుతున్నప్పుడు, మన దేశం ఎట్లా ఎదగాలి? అందుకే, ఓటమిని ఃఆఖరి అంకంఃగా చూసే సంస్కృతిని నేడు సవాల్ చేయాలి. పడిపోయిన ప్రతి అడుగు ప్రాథమిక చట్టం కాదా? ఓటమి పాఠమా లేక పరాభవమా? ఈ సంకుచిత ధోరణిని తేల్చేయండి!

**వైఫల్యమును గురించిన మన సమాజ ధోరణి..** సమాజంలో వైఫల్యమును చూసే తీరు అస్సరైనది కాదు. ఒక లక్ష్యం కోసం చేసిన ప్రయత్నం లో అపజయం వస్తే, దాన్ని వ్యక్తిత్వ సమస్య) గా ఫిక్స్ చేసేస్తున్నారు. ముఖ్యంగా ఇంజనీరింగ్, మెడికల్ ఎంట్రన్స్‌లలో ఫెయిల్ అయిన పిల్లఃఆత్మన్యూనతఃతో పరేషాన్ అవుతున్నారు. ఈ రకమైన ఃనెగటివ్ః ఆలోచనల వల్లనే యువత కొత్త ఃరిస్క్ఃతీసుకోవడం లేదు. నిజముగా, వైఫల్యము అంటే శిక్ష కాదు, అది మన చర్య లో ఏ మార్గాపనికిరావు అని చెప్పే ఒక వైన సలహా మాత్రమే.

**భారతీయ విజ్ఞాన రంగంలో అద్భుత నిదర్శనం..** మన భారతీయ సైన్స్ చరిత్ర లో కూడా వైఫల్యం తర్వాతే ఃషాన్ దార్ః విజయాదక్కాయి. మిస్సైల్ మాన్ డాక్టర్ అబ్దుల్ కలాం తొలి ఉపగ్రహ ప్రయోగము విఫలమైనప్పుడు, ఆ అపజయాన్ని ధావన్ తన భుజాల మీద వేసుకున్నారు. ఈ ఃలీడర్‌షిప్ః వల్ల, సైంటిస్టుభయం లేకుండా ఃఫాల్ట్స్ః సరిదిద్దుకుని మళ్లీ ఃదమ్ దార్ః విజయం సాధించారు. వైఫల్యం ఒక జ్ఞాన నిధి. అది మన ఃఅహంకారం ను తగ్గించి, నిజాన్ని అంగీకరించే ధైర్యం ఇస్తుంది.

**న్యాయ వ్యవస్థలో ఓటమి యొక్క ప్రాముఖ్యత..** న్యాయ వ్యవస్థలో ఃఓడిపోవడంః అనేది కొత్తేం కాదు. ఒక లాయర్ ముఖ్యమైన కేసు ఓడిపోతే, అది కోల్పోయిన కేసు కాదు. ఆ ఃఃఅనుభవంః న్యాయ సూత్రా, సాక్ష్యాధారాల వి, జడ్జి ఆలోచనా సరళిని అర్థం చేసుకోవడానికి దోహదపడుతుంది. రాజ్యాంగ హక్కుల కోసం దాఖచేసిన పిటిషన్లు కొన్నిసార్లు వెంటనే ఃఫలితంః ఇవ్వకపోయినా, అవి భవిష్యత్తులో కొత్త న్యాయ మార్గాలకు ఃగైడ్‌లైన్స్ః అవుతాయి. పట్టుదల ఉంటేనే ఏ యుద్ధం అయినా గెలవగలం.

**ప్రపంచ వ్యవస్థాపకతలో వైఫల్యం..** ఈ అభివృద్ధి ప్రపంచంలో వైఫల్యాన్ని స్వాగతించాలి. ఎలాన్ మస్క్, స్పేస్‌ఎక్స్ వైఫల్యామనకో ఃసబ్ క్వెస్షన్ః వేస్తున్నాయి. తొలి మూడు రాకెట్ ప్రయోగావిఫలమైనా, మస్క్ మూర్ఖత్వంగా భావించకుండా, వాటినుండి నేర్చుకున్నాడు. ఒకపక్క ఈ బిలియనీర్ ఃనిలకడః చూపిస్తుంటే, మన యువతరం మాత్రం ఒకే ఒక్క పరీక్షలో ఫెయిలై ఃదిల్ ఛోటాః చేసుకుంటున్నారు. ఈ ఃవిఫల ప్రయోగాలఃను ఃమేథో సంపత్తిఃగా భావించి, కొత్త ఃజోష్ః తో ముందుకు పోవాలి.

**అపజయ భయం..** వైఫల్యాన్ని శాపం లాగా చూసే సంస్కృతి యువత ఃమెంటల్ హెల్త్ఃను చెడిపోయేలా చేస్తోంది. ఆశించిన ఃరిజల్ట్ః రాకపోతే, తమను తాము నిందించుకుంటూ, బాధ పడుతున్నారు. ఈ పరిస్థితి తగ్గించడానికి ఃవృద్ధి మనస్తత్వముః చాలా అవసరం. వైఫల్యం ఒక వ్యక్తి ఃక్వాలిటీఃని నిర్ణయించదని, అది నేర్చుకునే భాగం మాత్రమేనని యువత నమ్మాలి. అప్పుడే గౌరవంగా జీవితాన్ని జీవించగలం.

**ప్రయత్నమును గౌరవించుట..** మనము ఃఫోకస్ఃను కేవలం ఫలితం మీద కాక, ప్రయత్నము మరియు పద్ధతి మీద పెట్టాలి. మహాత్మా గాంధీ తన ఉద్యమాలలో తాత్కాలికంగా విఫలమైనా, ఆయన పట్టుదలే దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది. అపజయము అనేది మన ప్రయత్నానికి ఒక అద్దం లాంటిదిబీ అది మన ఃతాలెంటుఃను నిర్ణయించదు. ఃహిమ్మత్ఃతో ప్రయత్నం కొనసాగిస్తే, ఓటమి అనేది విజయానికి ఒక దారి మాత్రమే అవుతుంది.

**వైఫల్యమే రేపటి చట్టం..** మనం సాధించబోయే ప్రతి ఘన విజయానికి పునాదిగా, దానికి ముందు జరిగిన ఒక పెద్ద పతనం ఉంటుంది. ఓటమికి భయపడడం మానేసి, దానిని మన ప్రయోజనం కోసం వాడుకుందాం. పడిపోవడం తప్పు కాదు, నిలకడతో అడుగు వేస్తే, అపజయం కేవలం ఒక చిన్న ఃరెండు నిమిషాల బ్రేక్ః మాత్రమే. ఓటమిని ఃసబ్ క్వశ్చన్ఃగా స్వీకరిస్తే, విజయం సమాధానం అవుతుంది. పరాభవంగా భావిస్తే, ఃపతనంః ఖాయం. ఈ వాస్తవాన్ని సమాజము ఇకనైనా తుకోవాలి.

## గిగ్ వర్కర్లకు చట్టం..దశాబ్దాల సేవకు న్యాయం ఎక్కడ?

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్దానికి పైగా గడిచినా, స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్లు దాటినా, ప్రభుత్వ వ్యవస్థల్లో పనిచేస్తున్న లక్షలాది మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీవితామాత్రం కన్నీటి గాథగానే మిగిలిపోయాయి. అలనాడు తెల్లదొరల పాలనలో ఉన్న బానిసత్వ సంకెళ్లు కేవలం రూపాంతరం చెందాయే తప్ప, పూర్తిగా తొలగిపోలేదుబీ ఈనాడు నల్లదొరల చేతుల్లో -- అంటే, అధికారుల అలసత్వం, ఏజెన్సీల ధనదాహం, ప్రభుత్వాల ద్వంద్వ వైఖరి -- వంటి మూడు విషవలయాల్లో చిక్కుకుని వీరి బతుకుఆగమైపోతున్నాయి. కోటి ఆశలతో, ప్రాణ త్యాగాలతో సాధించుకున్న తెలంగాణాలో సామాజిక న్యాయం ఎక్కడ ఉందని ప్రశ్నించక తప్పదు.

రాష్ట్రంలోని సుమారు ముప్పై శాఖల్లో ఐదు లక్షలకు పైగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుప్రభుత్వానికి వెన్నెముకలా నిరంతరం సేవఅందిస్తున్నారు, కానీ వారికి దక్కేది కనీస వేతనం కూడా కాదు, ఉద్యోగ భద్రత ఎంతమాత్రం లేదు, వేతనాతరచూ ఆలస్యం అవుతుంటాయి, అత్యంత ముఖ్యంగా వారి భవిష్యత్తుకు ఎలాంటి హామీ లేదు. వారు చేసే పని రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా, కొన్నిసార్లు అంతకంటే ఎక్కువగా ఉన్నా, హక్కుమాత్రం పూర్తిగా సున్నాగా ఉన్నాయి, ఇదేనా మనం కోరుకున్న ప్రజా సంక్షేమ రాష్ట్రం అని వారి ఆవేదనకు సమాధానం చెప్పేవారే లేరు.

**దశాబ్దాల సేవకు దక్కిని ప్రతిఫలం..అభద్రత** ఉద్యోగుఅనుభవించే శారీరక, మానసిక వేదన, దశాబ్దాగా ప్రభుత్వ సేవలో ఉన్నప్పటికీ వారికి దక్కని కనీస గౌరవం, భద్రత లేమి... ఇవన్నీ చూస్తుంటే, కోటి ఆశలతో, ప్రాణ త్యాగాలతో సాధించుకున్న తెలంగాణాలో సామాజిక న్యాయం ఎక్కడ ఉందని ప్రశ్నించక తప్పదు. రాష్ట్రంలోని సుమారు ముప్పై శాఖల్లో ఐదు లక్షలకు పైగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుప్రభుత్వానికి వెన్నెముకలా నిరంతరం సేవఅందిస్తున్నారు. కానీ వారికి దక్కేది కనీస వేతనం కూడా కాదు, ఉద్యోగ భద్రత ఎంతమాత్రం లేదు, వేతనాతరచూ ఆలస్యం అవుతుంటాయి, అత్యంత ముఖ్యంగా వారి భవిష్యత్తుకు ఎలాంటి హామీ లేదు. వారు చేసే పని రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా, కొన్నిసార్లు అంతకంటే ఎక్కువగా ఉన్నా, హక్కుమాత్రం పూర్తిగా సున్నాగా ఉన్నాయి.

**గిగ్ వర్కర్స్‌కు న్యాయం, వీరికి అన్యాయమా?** తెలంగాణ ప్రభుత్వం ఇటీవల గిగ్ వర్కర్స్‌కు చట్టపరమైన గుర్తింపు, సామాజిక భద్రత కల్పిస్తూ తెచ్చిన ప్లాట్‌ఫామ్–బేస్డ్ గిగ్ వర్కర్స్ యాక్ట్, 2025c ను స్వాగతించినా, అదే సమయంలో 15, 20 సంవత్సరాగా ప్రభుత్వ సంస్థల్లోనే సేవఅందిస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల హక్కులను మాత్రం నిర్లక్ష్యం చేయడం ప్రభుత్వ ప్రాధాన్యతలపై అనుమానాలను రేకెత్తిస్తోంది. కొత్తవారికి న్యాయం చేస్తూ, దశాబ్దాగా సేవలో ఉన్నవారిని విస్మరించడం ఏ రకమైన సామాజిక న్యాయం? ఈ విధానం ప్రభుత్వాల ద్వంద్వ వైఖరికి నిదర్శనంగా స్తోంది. ఒకవైపు సంక్షేమ రాష్ట్రం గురించి మాట్లాడుతున్న ప్రభుత్వం, మరోవైపు తమ వ్యవస్థలోనే శ్రమదోపిడీని ప్రోత్సహిస్తోంది.

**ప్రభుత్వమే దోపిడీని ప్రోత్సహిస్తోంది.. ఏజెన్సీల దందా!** ప్రభుత్వ వ్యవస్థలోనే అత్యంత హేయమైన దోపిడీ జరుగుతుందనడానికి ఈ ఏజెన్సీ వ్యవస్థే నిదర్శనం. అధికారు, ఏజెన్సీకుమ్మక్కై నిరుద్యోగుల నుండి ఉద్యోగాల పేరుతో లక్షవసూచేస్తున్నారన్న ఆరోపణఅత్యంత దుర్మార్గమైన చర్య. ప్రభుత్వ ఖజానా నుండి వందల కోట్ల రూపాయపొందుతున్న ఏజెన్సీ, ఆ సొమ్మును ఉద్యోగులకు చేరకుండా మధ్యలోనే దోచుకుంటున్నాయి.

ఇంతటి ఆర్థిక దోపిడీ, శ్రమ దోపిడీ జరుగుతుంటే, ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహించడం లేదా పరోక్షంగా ప్రోత్సహించడం అనేది ప్రభుత్వ నిస్సత్తువను తెలియజేస్తోంది. ఏజెన్సీలాభాల కోసం ఉద్యోగుల్రాఫ్, ESI వంటి హక్కులను కూడా సరిగా చెల్లించకపోవడంతో, ఉద్యోగుతమ భవిష్యత్తు నిధిని కూడా కోల్పోతున్నారు.

**మనుషులపై ఃపీడన పన్నుః 18% జీఎస్టీ! :** అంతేకాకుండా, దేశంలో ఎక్కడా లేని విధంగా, మనుషుల శ్రమపై 18% జీఎస్టీ కడుతూ, ఉద్యోగులను మనుషుగా కాకుండా కేవలం వస్తువుగా పరిగణించడం రాజ్యాంగం కల్పించిన ఆత్మగౌరవ హక్కుకు విరుద్ధం. ఈ పీడన పన్ను భారం మొత్తం ఆయా సంస్థ, చివరికి ఉద్యోగుల మీదే పడుతోంది. వేతనం ఆలస్యమైనా, లేక పూర్తిగా నిలిచిపోయినా ఎవరికి చెప్పుకోవాలో తెలియని నిస్సహాయతలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుబతుకుతున్నారు. వారు చేసే పనికి తగ్గ గౌరవం, వేతనం లేకపోవడంతో, ఆకలి కేకలతో వీధిన పడాల్సిన పరిస్థితి వస్తోంది.

**కనీస గౌరవం లేని మరణం.. రోడ్డున పడ్డ కుటుంబా :** సమస్య యొక్క తీవ్రత ఎంత ఎక్కువగా ఉందంటే, అనేక సంవత్సరాప్రభుత్వ సేవలో ఉన్న ఉద్యోగి అకాల మరణం చెందితే, వారి కుటుంబాలకు కనీసం ఒక్క రూపాయి ఆర్థిక సహాయం కూడా అందడం లేదు. వందల కోట్ల లాభాపొందుతున్న ఏజెన్సీగానీ, ప్రభుత్వం గానీ చనిపోయిన ఉద్యోగి కుటుంబాన్ని పట్టించుకోకపోవడంతో, ఆ కుటుంబారోడ్డున పడి ఆకలి కేకవేయాల్సిన దుస్థితి నెలకొంది. రిటైర్మెంట్ వయసుకు చేరుకున్న చాలా మంది ఉద్యోగుకూడా పెన్షన్ లేదు, భద్రత లేదు, భవిష్యత్తుకు హామీ లేదు అనే భయంతో బతుకుతున్నారు. ఇది ఏ న్యాయవ్యవస్థ చెబుతుంది, ఏ రాజ్యాంగం అనుమతిస్తుంది?

**ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు:** ఈ పరిస్థితులలో, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుఆత్మగౌరవంతో బతికేందుకు కొన్ని ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచుతున్నారు. ఏజెన్సీ వ్యవస్థను వెంటనే రద్దు చేసి, ఉద్యోగుల జీతాల చెల్లింపు కోసం కార్పొరేషన్ వ్యవస్థ ద్వారా చట్టబద్ధత కల్పించాలి. కనీస వేతనాచట్టబద్ధంగా అమచేయాలి. ౄఫ్, జు×, గ్రాచ్యుటీ వంటి సామాజిక భద్రతా హక్కుకల్పించాలి. ముఖ్యంగా, పదిహేనేళ్లకు పైగా పనిచేసిన ఉద్యోగులకు నిర్దిష్టీకరణ (=వస్త్రబశ్రీఖతీఅయ్‌ఆశీఅ)పై స్పష్టమైన హామీ ఇవ్వాలి. వేతనాసమయానికి అందేలా కేంద్రీకృత చెల్లింపు విధానాన్ని ప్రవేశపెట్టాలి. ఉద్యోగ భద్రత లేకుండా ప్రజా సేవనడవవు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యను నిర్లక్ష్యం చేయడం సామాజిక న్యాయానికి విరుద్ధం. తెచ్చుకున్న తెలంగాణాలో బతుకుఆగమైపోతున్నాయని నడిరోడ్డు మీద ఆకలి కేకవేస్తున్న ఈ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి. ఏజెన్సీ విధానాలను పూర్తిస్థాయిలో రద్దుచేసి, కార్పొరేషన్ ద్వారా ఒక చట్టబద్ధత తీసుకొచ్చి, వారి కుటుంబాలకు ఆత్మగౌరవం నింపాల్సిన చారిత్రక బాధ్యత తెలంగాణ ప్రభుత్వంపై ఉంది.

వెంక గారి భూమయ్య
9848559863

# బిజినెస్

## మూడు రోజులు వరుసగా షేర్ మార్కెట్ నష్టాలు

దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు వచ్చినప్పటికీ, విదేశీ మదుపర్లు అమ్మకాలు పెంచడం, అమెరికాతో వాణిజ్య ఒప్పందం ఆలస్యం వంటి అంశాలు మన మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపాయి. ముఖ్యంగా మీడియా, రియాల్టీ మరియు కన్జ్యూమర్ డ్యూరబుల్ రంగాలు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి.



సెన్సెక్స్ ఉదయం 84,856.26 పాయింట్ల వద్ద లాభాలతో ప్రారంభమయింది. అయితే కొద్దిసేపటికి నష్టాల్లోకి జారింది. ఇంట్రాడేలో కనిష్ఠం 84,415.98 పాయింట్లను తాకింది. చివరికి 120.21 పాయింట్ల నష్టంతో 84,559.65 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 41.55 పాయింట్ల నష్టంతో 25,818.55 వద్ద స్థిరపడింది.

విదేశీ మదుపుదారులు కొద్దిగా లాభాలను విక్రయించడం, అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు మరియు అమెరికా–చైనా వాణిజ్య ఒప్పందాల ఆలస్యాలు మార్కెట్‌ను ప్రభావితం చేశాయి. ఈ పరిస్థితులు పెట్టుబడిదారులలో అప్రమత్తతను పెంచాయి.

సెన్సెక్స్ 30 సూచీలో ట్రెంట్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ ప్రధానంగా నష్టపడ్డాయి. ఇన్ఫోసిస్, సన్‌ఫార్మా, టీసీఎస్, యాక్సిస్ బ్యాంక్ మరియు ఎస్‌బీఐ షేర్లు లాభాలను నమోదు చేసాయి, ఇవి కొంతమేరా మార్కెట్ నష్టాలను సమతుల్యంచాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ 60.34 డాలర్ల వద్ద, బంగారం 4320.20 ఔన్సుల వద్ద ట్రేడవుతోంది. రూపాయి డాలర్‌తో మారకం విలువ 90.37 వద్ద స్థిరపడింది. ఈ పరిస్థితులు మార్కెట్ పై మిశ్రమ ప్రభావాన్ని చూపుతున్నాయి.

మదుపుదారులు వాణిజ్య ఒప్పందాలు, అంతర్జాతీయ పరిస్థితులు మరియు దేశీయ ఆర్థిక పరిస్థితులపై అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఈ కారణంగా సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు వరుసగా నష్టాలను నమోదు చేస్తూ, పెట్టుబడిదారులలో జాగ్రత్తా భావన పెరిగింది. మార్కెట్ పరిస్థితులు కొంత అస్థిరంగా ఉండటంతో మదుపుదారులు ప్రస్తుతం వేగవంతమైన నిర్ణయాలపై నమ్మకంతో ఉండకపోవడం గమనించవచ్చు.

## కియా కార్లపై భారీ ఆఫర్లు

కియా ఇండియా కొత్త సంవత్సరం ముగింపుకు ప్రత్యేక 'ఇన్స్పైరింగ్ డిసెంబర్' ప్రచారాన్ని ప్రారంభించింది. డిసెంబర్ 2025 మొత్తం వర్తించబోయే ఈ ప్రచారం ద్వారా ఖాతాదారులు తమ ఇష్టమైన కియా మోడళ్లను కొనుగోలు చేసేటప్పుడు 3.65 లక్షల వరకు ప్రయోజనాలు పొందగలరు. ఈ క్యాంపెయిన్ కియా యొక్క ప్రధాన మోడళ్లైన సెల్టోస్, సొనెట్, సైరోస్, కేరెన్స్ క్లావిస్ , కర్నివల్‌లపై వర్తిస్తుంది. ప్రచారం ద్వారా ఖాతాదారులు కియా కార్ల ప్రత్యేక డిజైన్, సాంకేతికత, భద్రతా లక్షణాలను అనుభవించడానికి అద్భుతమైన అవకాశం పొందుతారు. కియా ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్, సేల్స్ ? మార్కెటింగ్, అతుల్ సూద్ ప్రకటనలో, ఈ క్యాంపెయిన్ ఖాతాదారుల విశ్వాసానికి కృతజ్ఞత వ్యక్తం చేయడమే లక్ష్యమని తెలిపారు. ఆఫర్లు నకలు, ఎక్స్ఛేంజ్, విశ్వాస బోనస్, కార్పొరేట్ పథకాలు మరియు ఇతర ప్రయోజనాల సమాహారం ద్వారా అందించబడతాయి. ఇవి కియా ఇండియా దేశవ్యాప్తంగా ఉన్న డీలర్ నెట్‌వర్క్ ద్వారా మాత్రమే లభిస్తాయి మరియు షార్ట్ కాలం కోసం,



స్టాక్ లభ్యత మరియు వేరియంట్ ఆధారంగా వర్తిస్తాయి. ఖాతాదారులు కియా వెబ్‌సైట్, మై–కియా యాప్ లేదా సమీప డీలర్‌షిప్ ద్వారా తమ ఇష్టమైన కియా మోడల్ బుక్ చేసుకోవచ్చు. కియా ఇండియా దీర్ఘకాల వినియోగదారుల విశ్వాసాన్ని కొనసాగిస్తూ, ప్రగతిశీల మోబిలిటీ, అత్యుత్తమ సేవా నాణ్యత మరియు అధునాతన అనుభవాన్ని అందించేందుకు కృషి చేస్తోంది.

## ఛత్తీస్‌గఢ్ లో 'హర్ గావ్ రోషన్' సిఎస్ఆర్ కార్యక్రమం



భారత హోమ్ మంత్రిగారు శ్రీ అమిత్ షా చేత ఛత్తీస్‌గఢ్ లో సిగ్నిఫై సంస్థ "హర్ గావ్ రోషన్" సిఎస్ఆర్ కార్యక్రమ్ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా ఇంద్రావతి టైగర్ రిజర్వ్ ప్రాంతంలో 70 గ్రామాల్లో ఆధుక, శక్తి సమ–ర్థవంతమైన ఎల్ఈడీ స్ట్రీట్ లైట్లను ఏర్పాటు చేస్తారు. దీ లక్ష్యం గ్రామీణ ప్రజలకు సురక్షిత, ప్రకాశవంతమైన వాతావరణ్ను అందించడం.

హర్ గావ్ రోషన్ ద్వారా గ్రామీణ మౌలిక సదుపాయాలు బలోపేతం చేయబడతాయి, సమాజ భద్రత పెరుగుతుంది మరియు స్థాక ఆర్థిక కార్యకలాపాలకు ప్రోత్సాహం లభిస్తుంది. సిగ్నిఫై యొక్క సుస్థిర లైటింగ్ నైపుణ్యం, ఛత్తీస్గఢ్ ప్రభుత్వ పల్లెభివృద్ధి ప్రాధాన్యతలు, భారత్ కేర్స్ సమగ్ర కమ్యూటీ భాగస్వామ్యం ఈ కార్యక్రమకి మద్దతు అందిస్తున్నాయి.

ఎల్ఈడీ స్ట్రీట్ లైట్లు రాత్రి భద్రత, వాణిజ్య, సామాజిక కార్యకలాపాలను విస్తరించడకి సహాయపడతాయి. ప్రతి ఇన్స్టలేషన్ స్థాక అవసరాలను పూరించడం, గరిష్ట ప్రభావ్ను చూపడం కోసం జిల్లా పరిపాలన మరియు గ్రామ ప్రతిధుల సహకారంతో రూపకల్పన చేయబడింది. దీ ద్వారా గ్రామీణులు రాత్రి విద్య, వాణిజ్యం, సామాజిక కార్యక్రమాలలో సమానంగా పాల్గనగలరు. హర్ గావ్ రోషన్ ఇప్పటికే అనేక రాష్ట్రాలలో అనేక గ్రామాలను ప్రకాశవంతంగా మార్చింది. ప్రతి ఎల్ఈడీ ఇన్స్టలేషన్ ద్వారా సిగ్నిఫై గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను పెంచుతూ, సుస్థిర, దీర్ఘకాల ప్రభావ్ను సృష్టించడకి కట్టుబడి ఉందు స్పష్టమవుతుంది.

## ఆజు జీవనశైలి గట్ ఆరోగ్యం పై ప్రభావం

నూతన జీవనశైలి సమస్యల పెరుగుదలతో గట్ ఆరోగ్యం మరియు వృద్ధాప్యం మధ్య ఉన్న సంబంధాన్ని డాక్టర్లు మరియు పోషక నిపుణులు చర్చించారు. సీజిక్ సొసైటీ ఆఫ్ ఇండియా మరియు ఇల్నెస్ టు వెల్నెస్ ఫౌండేషన్ "ది లాంగేవిటీ బ్లూప్రింట్ గట్ హెల్త్ అండ్ ఇన్ఫ్లమేజ్‌యింగ్" శీర్షికతో ఒక ఇంటరాక్టివ్ సెమినార్‌ను నిర్వహించారు. గట్ లోపల సమస్యలు ఆందోళన, ముందస్తు వృద్ధాప్యం, మధుమేహం, ఫ్యాటీ లివర్ వంటి సమస్యలకు ప్రధాన కారణము నిపుణులు చెప్పారు.

సమస్యలు అధిగమించేందుకు గట్ ఇంటిగ్రిటీ కాపాడం అవసరం. గట్‌లో 80% ఇమ్యూనిటీ ఉంటుందు, దీర్ఘకాలంలో తినే ఆహారపు గుణాలు, స్ట్రెస్ మరియు గ్లూటెన్ స్నుతత్వం వంటి అంశాలు వృద్ధాప్యాన్ని ప్రభావితం చేస్తాయు నిపుణులు తెలిపారు. సరైన పోషకాల గ్రహణం మరియు జీవనశైలి మార్పులు వృద్ధాప్యాన్ని నెమ్మదిగా చేస్తాయి.

గట్ సమస్యలు కేవలం జీర్ణ వ్యవస్థకే కాకుండా లివర్, హృదయం, మెటాబాలిజమ్, మసిల్స్ శక్తి వంటి శరీర భాగాల మీదనూ ప్రభావం చూపుతాయి. దేహంలో టాక్సిన్ లోడ్ పెరగడం, ఇన్సులిన్ ప్రతిస్పందన తగ్గడం, చిటికెల్లా అలసట, ఫ్యాటీ లివర్ సమస్యలు యువ వయ–స్సులో కుపిస్తున్నాయి.

సమావేశంలో నిపుణులు సాధారణ జీవనశైలి మార్పులు, గట్ మద్దతు, యోగా, ప్రతిరోజు నడక వంటి అలవాట్లు వృద్ధాప్యాన్ని మెల్లగా మరియు ఆరోగ్యంగా అనుభవించేందుకు అవసరము తెలిపారు. ప్రజలకు గట్ ఆరోగ్యం పై అవగాహన పెంచడం, దీర్ఘకాలం ఆరోగ్యవంతమైన వృద్ధాప్యాకి క్రమంగా దోహదపడతుందు ఉద్దేశ్యం.

## గోవాలో మరియాట్ మోహనార్ అంతర్జాతీయ విమానాశ్రయ

మరియాట్ ఇంటర్నేషనల్, స్యూజీ గ్రూప్‌తో ఒప్పందం చేసుకు గోవాలో గోవా మరియాట్ మోహనార్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ హోటల్ నిర్మాణ్ను ప్రకటించింది. 2030లో ప్రారంభమయ్యే ఈ 200 గెస్ట్ రూమ్ హోటల్, అత్యాధుక సౌకర్యాలు మరియు హృదయపూర్వక సేవల కలయికను అందించేందుకు ఏర్పాట్లయ్యేలా డిజైన్ చేయబడింది. హోటల్ గోవా మొదటి ఏరోసిటీలో, వాణిజ్య, రిటైల్, గోల్ఫ్ కోర్స్, విద్యా సంస్థలతో కూడిన మిక్స్‌డ్–యూజ్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఉంటుంది.

హోటల్ మోహనార్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి కేవలం ఐదు నిమిషాల దూరంలో ఉంది. ఉత్తర గోవా ప్రసిద్ధ బీచ్‌లు, అంజునా, బాగా, కాలంగ్యూట్ హాట్‌స్పాట్లకు సులభమైన చేరువ కల్పిస్తుంది. పంజీం నగరాకి 30 నిమిషాల డ్రైవ్‌లో హోటల్, ప్రయాణికులకు గోవా సాంస్కృతిక, చారిత్రక, ప్రకృతి వైభవ్ను అనుభవించడాకి అవకాశ్ను ఇస్తుంది. మరియాట్ సీయర్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్ ఆండికాట్ ప్రకారం, గోవా విశ్వ వ్యాప్తంగా ఆకర్షణీయమైన లేజర్, లైఫ్‌స్టైల్ మార్కెట్‌గా నిలుస్తోంది. స్యూజీ గ్రూప్‌తో భాగస్వామ్యం ద్వారా భారతీయ హాస్పిటాలిటీ రంగంలో స్థిరమైన మరియు ప్రీమియం అనుభవాలను అందించే లక్ష్యం సాధ్యం అవుతోంది.

హోటల్‌లో రూమ్‌లు, సూట్లు, రోజంతా డైనింగ్ రెస్టారెంట్, స్పెషల్ రెస్టారెంట్, ప్యాటిసరి, గ్రేట్‌రూమ్ లాబీ లాంజ్, పూల్ బార్, క్వాన్ స్పా, ఫిట్‌నెస్ సెంటర్, పిల్లల క్లబ్, 1,000 చదరపు మీటర్ల కాన్ఫరెన్స్ ? ఈవెంట్ స్పేస్‌లు మరియు గ్రాండ్ బాల్‌రూమ్ వంటి సౌకర్యాలు ఉంటాయి. మ్ క్లబ్ గెస్ట్‌లు మరియాట్ హోటల్ యొక్క ప్రసిద్ధ హాస్పిటాలిటీ, ఆధుక డిజైన్, వినోద మరియు వ్యాపార అనుభవాలను పొందగలుగుతారు.

## వాగన్‌ఆర్‌లో సీటుతో సమగ్ర మొబిలిటీ ప్రారంభం

మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ వాగన్‌ఆర్‌లో స్వివెల్ సీటు ఎంపికను ప్రారంభించింది. ఈ ప్రత్యేక సీటు వృద్ధులు, వికలాంగుల కోసం సౌకర్యాన్ని పెంచడం, 'మొబిలిటీ ఆనందం' అందించడం లక్ష్యంగా రూపొందించబడింది. ప్రారంభ ప్రాజెక్ట్ 11 నగరాలలో అమలు అవుతోంది మరియు మియోగదారుల ప్రతిస్పందన ఆధారంగా మరింత విస్తరించబడనుంది.

ఈ కార్యక్రమం సుజుకి గ్రూప్ "బై యోర్ సైడ్" స్లోగన్‌ను అనుసరిస్తూ, ఐక్యరాజ్యసమితి స్థిరమైన అభివృద్ధి లక్ష్యం 10 (సమానత్వం తగ్గింపు)ను కలిగి ఉంది. వాగన్‌ఆర్ యొక్క "టాల్ బాయ్" డిజైన్ సీటు మార్పు, సులభ ప్రవేశం/భ్రమణకు విస్తృత హెడ్‌రూమ్ మరియు లెగ్‌రూమ్ కల్పిస్తుంది, దీ ద్వారా ఇన్నోవేటివ్ మొబిలిటీ సొల్యూషన్ అందుబాటులోకి వస్తుంది.

స్వివెల్ సీటు రీట్రో ఫిట్‌మెంట్ కిట్‌గా మరియూ కొత్త వాహనాల్లో ఇన్‌స్టాల్ చేయవచ్చు. ట్రూఅసిస్ట్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్‌తో భాగస్వామ్యంతో ప్రాజెక్ట్ ఆర్?డి రూపకల్పన, భద్రత పరీక్షలు ఏఆర్ఏఐ ద్వారా పూర్తి చేయబడి, సీటు 3 సంవత్సరాల వారంటీతో మియోగదారులకు అందించబడుతుంది.

మారుతి సుజుకి సీఈఓ హిసాషి టాకుచీ ప్రకారం, ఈ సీటు వృద్ధులు, వికలాంగుల దైనందిన



Maruti Suzuki introduces WagonR with an option of swivel seat, makes mobility inclusive for senior citizens and persons with disabilities.

ప్రయాణ్ను సౌకర్యవంతం చేస్తుంది. ట్రూఅసిస్ట్ ఫౌండర్ నైనా పడాకి, ఈ భాగస్వామ్యం ద్వారా సమగ్ర మొబిలిటీ ప్రధానా–రలోకి వస్తుందు, భారతీయ కుటుంబాలవరకు చేరుతుందు తెలిపారు.

## పిఎన్‌బి మెట్‌లైఫ్ డిజిప్రొటెక్ట్ టర్మ్ ప్లాన్ ప్రారంభం

పిఎన్‌బి మెట్‌లైఫ్ మరియు పాలిసీబజార్ కలసి డిజిప్రొటెక్ట్ టర్మ్ ఇన్సూరెన్స్ ప్లాన్ ప్రారంభించారు, ఇది వేతనభోజిత వ్యక్తుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడింది. డిజిటల్ ప్లాట్‌ఫారమ్ ద్వారా అందుబాటులో ఉండే ఈ ప్లాన్ వ్యక్తిగత, నాన్–లింక్డ్, నాన్–పార్టిసిపేటింగ్, ప్యూర్ టర్మ్ ఇన్సూరెన్స్ ప్లాన్‌గా ఉంది. మొదటి సంవత్సరపు ప్రీమియం పై 21% వరకు ప్రత్యేక తగ్గింపు, పాలసీ ప్రారంభ ఖర్చును తక్కువ చేస్తుంది.

ఈ ప్లాన్ జీవిత రక్షణ, టర్మినల్ ఇల్నెస్ లో వేగవంతమైన లాభాలు, పాలసీ ముగింపు ముందస్తు రీఫండ్ వంటి ప్రత్యేక ఫీచర్లు అందిస్తుంది. పాలసీ ప్రారంభాకి లేదా రివైవల్‌కి 3 సంవత్సరాల తర్వాత, 3 లక్షల వేగవంతమైన క్లెయిమ్ చెల్లింపు కూడా అందిస్తుంది. క్లెయిమ్ సమయంలో, నామినీలు మొత్తం మొత్తం, నెలవారీ వాయిదాలు లేదా రెండింటి కలయికను ఎంచుకోవచ్చు.



ఇది వేతనభోజిత వ్యక్తుల పెరుగుతున్న ఆర్థిక బాధ్యతలను, జీవనశైలి కట్టుబాట్లు ను, మరియు భవిష్యత్తు ఆర్థిక ప్రాధాన్యతలను గమంచి రూపొందించబడింది. 12 నెలల వరకు ప్రీమియం పేమెంట్స్ ను విరమించుకునే ఫ్లెక్సిబిలిటీ, పాలసీ ప్రతి 5 సంవత్సరాలకు అందుబాటులో ఉంటుంది.

పిఎన్‌బి మెట్‌లైఫ్ సీఈఓ సమీర్ బన్సాల్ ప్రకారం, దేశంలో 91% జీవిత రక్షణ లోపం ఉంది. డిజిప్రొటెక్ట్ టర్మ్ ప్లాన్ ద్వారా వేతనభోజితులు కుటుంబ రక్షణ పొందగలరు. పాలిసీబజార్ సీయర్ నిర్వాహకులు, ఈ డిజిటల్, ఫీచర్ రిచ్ ప్లాన్ ద్వారా టైర్ 2 మరియు టైర్ 3 నగరాలలో కూడా వేతనభోజితులకి సులభంగా, ఆర్థికంగా ఇన్సూరెన్స్ అందుతుందు తెలిపారు.

డిజిటల్ ఫార్మాట్ ద్వారా, పాలసీ టియర్ 2, 3 నగరాల్లో కూడా అందుబాటులో ఉంది. భారతదేశంలో 91% జీవన రక్షణ లోపం ఉన్న నేపథ్యంలో, సాలరీ పొందే మధ్యతరగతి య–ువతకు మరియు వారి కుటుంబాలకు ఆర్థిక సురక్షను అందించడం ముఖ్య లక్ష్యం. ఈ పాలసీ ద్వారా, కుటుంబాలు భవిష్యత్ ఆర్థిక బాధ్యతల నుండి రక్షణ పొందగలుగుతాయి.

పాలసీబజార్ తో భాగస్వామ్యం ద్వారా మియోగదారులు సులభంగా పాలసీ గురించి తెలుసుకు, కొనుగోలు చేయవచ్చు. డిజిటల్, సౌలభ్యభరితమైన మరియు స్పష్టమైన ప్రాసెస్ వల్ల, జీవిత రక్షణ మరింత చేరువగా, అందరికీ సులభంగా అందుతుంది.

### సంకర నేత్ర ఆసుపత్రిలో చిన్నారి కంటి ప్రాణ రక్షణ విజయం



హైదరాబాదులోని సంకర నేత్ర ఆసుపత్రిలో మూడేళ్ల బాలుడు అరుదైన కంటి గవ్వ గాయంతో విజయవంతంగా చికిత్స పొందాడు. ఆటలో అనుకోకుండా గాలి తుపాకీ గుండ్రం ముక్కు వేరు భాగం ద్వారా లోనికి ప్రవేశించి కంటికి అతి సమీపంలోకి చేరగా, ప్రారంభ పరీక్షల్లో గాయం తీవ్రత బయటపడలేదు. తరువాత కనుబొమ్మపై నీలం రంగు మార్పు కనిపించడంతో నిపుణుల పరిశీలనలో లోహ గుండ్రం కంటికి దగ్గరగా ఉన్నట్టు గుర్తించి శస్త్రచికిత్స ద్వారా జాగ్రత్తగా తొలగించారు. కన్నీటి ప్రవాహ వ్యవస్థకు హాని కలగకుండా అత్యంత నైపుణ్యంతో నిర్వహించిన ఈ చికిత్స వల్ల బాలుడు పూర్తిగా కోలుకొని భవిష్యత్ సమస్యల నుంచి రక్షించబడ్డాడు.

### ఇండో నేపాల్ సరిహద్దు గ్రామాలకు దీపాల వెలుగు భద్రత జీవిక



భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మార్గదర్శకత్వంలో ఇండో నేపాల్ సరిహద్దు వెంట ఉన్న వంద గ్రామాల్లో వీధి దీపాల ఏర్పాటుకు ప్రత్యేక కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ద్వారా సాయంత్రం తర్వాత భద్రత, రాకపోకలు మరియు జీవనోపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. శక్తి ఆదా చేసే ఆధునిక వీధి దీపాల వల్ల మహిళలు, పిల్లలు మరియు వృద్ధులకు భద్రత పెరిగి, గ్రామీణ వ్యాపారాలు చైతన్యం పొందనున్నాయి. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఎంపిక చేసిన ఈ గ్రామాల్లో వెలుగు కేవలం సౌకర్యం కాదు, అది రక్షణ, ఆత్మవిశ్వాసం మరియు సమాజ అభివృద్ధికి ఆధారం కావడం ఈ కార్యక్రమ ప్రత్యేకత.

### హైదరాబాద్‌లో డెల్ ప్రో ఎసెన్షియల్ ల్యాప్‌టాప్‌ల ప్రదర్శన



హైదరాబాద్‌లోని పార్క్ హయత్‌లో డిసెంబర్ పదహారున డెల్ టెక్నాలజీస్ రెండు కొత్త ఎ ా ్య ఎ ా ం ్ ల్యాప్‌టాప్‌లను ప్రదర్శించింది, ఇందులో మూడు వందల పదిహేను మందికి పైగా కస్టమర్లు పాల్గొని పరికరాలను ప్రత్యక్షంగా అనుభవించారు. చిన్న మరియు మధ్య తరహా వ్యాపారాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన ఈ ల్యాప్‌టాప్‌లు భద్రత, నిర్వహణ సౌలభ్యం మరియు నమ్మకమైన పనితీరును అందిస్తాయి. క్లౌడ్ ఆధారిత పరికర నిర్వహణ, హార్డ్‌వేర్ స్థాయి గోప్యత, వేలిముద్ర గుర్తింపు, తాళం అమరిక వంటి లక్షణాలు వ్యాపార డేటాను సురక్షితంగా ఉంచుతాయి. తేలికపాటి రూపకల్పనతో రోజువారీ కార్యాలయ పనులు మరియు బహుళ పనులను సులభంగా నిర్వహించేందుకు ఇవి అనుకూలంగా ఉంటాయి. వ్యాపార వినియోగదారులకు ముప్పై ఒక వేల తొమ్మిది వందల తొంభై తొమ్మిది రూపాయల ప్రారంభ ధరకు అందుబాటులో ఉన్న ఈ శ్రేణి, దేశవ్యాప్తంగా వ్యాపార వృద్ధికి తోడ్పడుతుందని డెల్ ప్రతినిధులు తెలిపారు.

### మెటా ఏఐకు తెలుగు కన్నడ మద్దతు




డిసెంబర్ పదిహేడు నుంచి మెటా సంస్థ రే బాన్ మరియు ఓక్లీ కళ్లద్దాల్లో తెలుగు మరియు కన్నడ భాషల వ ం ద ్ద తు ం న ం ప్రారంభిస్తోంది, దీంతో భారత్‌లో మరింత మందికి కృత్రిమ మేధస్సు అనుభవం న ం ల బ ్ ం గా అందుబాటులోకి వస్తోంది. ఈ నవీకరణతో వినియోగదారులు చేతులు ఉపయోగించకుండా తమ ఇష్టమైన ప్రాంతీయ భాషలో ప్రశ్నలు అడగడం, సమాచారం పొందడం, చిత్రాలు వీడియోలు తీయడం, కాల్స్ సందేశాలకు స్పందించడం, సంగీతం మరియు మాధ్యమాలను నియంత్రించడం చేయగలుగుతారు. ఇప్పటికే ఉన్న ఆంగ్లం మరియు హిందీ మద్దతుకు ఇది అదనంగా చేరి, దేశంలో బహుభాషా సాంకేతిక అనుభవాన్ని మరింత విస్తరిస్తోంది. కొత్త తరం కళ్లద్దాల విడుదలతో పాటు ఆన్‌లైన్ మరియు రిటైల్ దుకాణాల్లో లభ్యత పెరగడం ద్వారా భారత వినియోగదారులకు కృత్రిమ మేధస్సు కళ్లద్దాలు మరింత సులభంగా చేరువవుతున్నాయి.

### టాటా సియేరాకు అపూర్వ స్పందన



బ ం క ్ ం గ ్ ల ం ప్రారంభమైన మొదటి రోజే టాటా సియేరా భారత వాహన ప్రియుల మనసులను దోచుకుని భారీ విజయం సాధించింది. డిసెంబర్ పదిహేడున ముంబైలో ప్రకటించిన వివరాల ప్రకారం, తొలి రోజునే డెబ్బై వేలకుపైగా ఆర్డర్లు ఖరారయ్యాయి, అలాగే లక్ష ముప్పై ఐదు వేల మంది వినియోగదారులు తమకు నచ్చిన వాహన అమరికను ఎంచుకొని బుకింగ్ ప్రక్రియలో ముందుకు సాగుతున్నారు. ఈ అపూర్వ స్పందన టాటా సియేరా ప్రతిష్ఠను మరోసారి నిరూపిస్తూ, మధ్య తరగతి క్రీడా వాహన విభాగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోంది. మూడు దశాబ్దాల వారసత్వాన్ని ఆధునిక సాంకేతికతతో మేళవించిన ఈ వాహనం సౌకర్యం, భద్రత, విలాసం మరియు పనితీరులో వినియోగదారుల ఆశయాలను కొత్త స్థాయికి తీసుకెళ్తుందని టాటా మోటార్స్ ప్రతినిధులు తెలిపారు.

### హైదరాబాద్‌లో మెరుగైన టోఫెల్ అనుభవ దినోత్సవం నిర్వహణ



హైదరాబాద్‌లో డిసెంబర్ పదహారున నిర్వహించిన అనుభవ ది న ో త ్ స వ కార్యక్రమంలో విద్యా పరీక్షల రంగంలో ప్రముఖ సంస్థ కొత్తగా రూపుదిద్దుకున్న అంతర్జాతీయ భాషా నైపుణ్య పరీక్షను పరిచయం చేసింది. జనవరి ఇరవై ఒకటిన ప్రారంభం కానున్న ఈ నవీకరిత పరీక్షలో ఆధునిక విధానం, కృత్రిమ మేధస్సు ఆధారిత మూల్యాంకనం, విద్యార్థుల సామర్థ్యానికి అనుగుణంగా స్పందించే విధానం వంటి మార్పులు ఉన్నాయని నిపుణులు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సలహాదారులు పరీక్ష నిర్మాణం, న్యాయసూత్రాలు, సిద్ధత మార్గదర్శకాలపై ప్రత్యక్ష అవగాహన పొందారు. విదేశీ విద్యకు ఆసక్తి పెరుగుతున్న దక్షిణ భారత ప్రాంతంలో హైదరాబాద్ కీలక కేంద్రంగా మారిందని, పరీక్ష కేంద్రాల విస్తరణతో పాటు విద్యార్థులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

### శక్తి సంరక్షణలో అగ్ర నవీనతకు ఏఎంఎన్ఎస్ ఇండియా పురస్కారం



జాతీయ శక్తి సంరక్షణ పురస్కారాలు రెండు వేల ఇరవై ఐదులో ఏ ఎ ం ఎ న్ ఎ స్ ఇండియా సంస్థ ఉత్తమ నవీనత పురస్కారాన్ని సాధించి శక్తి సామర్థ్యం మరియు పర్యావరణ పరిరక్షణలో తన నాయకత్వాన్ని చాటుకుంది. న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో భారత రాష్ట్రపతి మరియు విద్యుత్ శాఖ మంత్రి చేతుల మీదుగా ఈ గౌరవం అందించబడింది. హజీరాలోని ఉక్కు తయారీ కర్మాగారంలో అమలు చేసిన ఆధునిక భట్టీ సాంకేతికత ద్వారా విద్యుత్ వినియోగాన్ని పది శాతం వరకు తగ్గించి, సంవత్సరానికి యాభై ఆరు వేల నాలుగు వందల మెగావాట్ గంటల శక్తి పొదుపు సాధించడంతో పాటు నలభై ఒక వేల ఏడు వందల టన్నుల కార్బన్ ఉద్గారాలను తగ్గించినందుకు ఈ పురస్కారం లభించింది. ఈ విజయం దేశం లక్ష్యంగా పెట్టుకున్న రెండు వేల డెబ్బై నాటికి శూన్య కార్బన్ లక్ష్యాలకు అనుగుణంగా సంస్థ నిబద్ధతను మరింత బలపరుస్తోంది.

### చందుభాయ్ వారి ది డైమండ్ స్టోర్ అద్భుత కళాఖండం



హైదరాబాద్‌కు చెందిన చందుభాయ్ వారి ది డైమండ్ స్టోర్ ప్రాచీన భారతీయ రాజ సంప్రదాయాల నుండి ప్రేరణ పొందిన ఒక అద్భుతమైన ఆభరణాల సృష్టిని ఆవిష్కరించింది. చారిత్రాత్మక "ఏడు వారాల నగలు"కు ఆధునికంగా రూపంగా తయారు చేసిన ఏడు భాగాల వజ్రాలు, నవరత్నాల కళాఖండం 22,000 సహజ వజ్రాలు, అసలైన నవరత్న రాళ్లతో తయారు చేశారు. హైదరాబాద్‌కు చెందిన ఒక ప్రముఖ వధువు తన గోవా వివాహంలో దీనిని ధరించారు, ఇది వివాహ వేడుకలలో ప్రధాన ఆకర్షణగా నిలిచి, డిజైన్ వర్గాలలో ప్రశంసలను అందుకుంది. ఈ ఏడువారాల నగల రూపకర్త, 'ది డైమండ్ స్టోర్ బై చందుభాయ్' యజమాని కొట్టి శ్రీకాంత్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, "భారతదేశ సాంస్కృతిక సంపదకు గౌరవ సూచకంగా ఈ ఆవిష్కరణ చేపట్టాము, బలం, ఐశ్వర్యం, దైవ సమతుల్యతను ప్రతిబింబించే 'ఏడు వారాల నాగలు' సంప్రదాయాన్ని సజీవంగా నిలిపే ఉద్దేశంతో దీన్ని ఆవిష్కరించాం, దశాబ్దాల అనుభవం, నైపుణ్యాన్ని ఈ కళాఖండంలో నింపాము, దీనికి వస్తున్న స్పందన మమ్మల్ని ఎంతో ఉత్సాహపరుస్తోంది" అని ఆయన వెల్లడించారు.

### ఎవీ వాలెట్ రీఛార్జ్ సౌకర్యం ఎయిర్‌టెల్‌తో ప్రారంభం

ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్, ఎన్పీసీఐ భారత్ బిల్‌పే లిమిటెడ్ తో భాగస్వామ్యంగా, ఎయిర్‌టెల్ థ్యాంక్స్ యాప్ ద్వారా ఎవీ వాలెట్ రీఛార్జ్ సౌకర్యాన్ని ప్రారంభించింది. ఇప్పటి వరకు, ఎలక్ట్రిక్ వాహన యజమానులు ప్రతి చార్జింగ్ పాయింట్ ఆపరేటర్ వాలెట్ ద్వారా మాత్రమే చార్జింగ్ చెల్లింపులు చేసేవారు. కొత్త "ఎవీ రీచార్జ్" విభాగం ద్వారా వినియోగదారులు ఏ ఆపరేటర్ వాలెట్ అయినా యాప్ లో లాగిన్ అయి, మొబైల్ నంబర్ మరియు రీఛార్జ్ మొత్తాన్ని నమోదు చేసి, సురక్షితంగా చెల్లించి, వెంటనే వాలెట్ లో ఫండ్స్ పొందవచ్చు. ఈ సౌకర్యం అన్ని ఎయిర్‌టెల్ థ్యాంక్స్ యాప్ వినియోగదారులకు అందుబాటులో ఉండటంతో, ఇది సౌకర్యం, సురక్షిత చెల్లింపులు మరియు వెంటనే ఫండ్స్ అందించడంలో సహాయపడుతుంది. ఎయిర్‌టెల్ మరియు ఎన్పీసీఐ భారత్ బిల్‌పే లిమిటెడ్ ఈ వాయిదా ద్వారా భారతీయ ఎలక్ట్రిక్ వాహన పరిసరాల అభివృద్ధికి మద్దతు ఇస్తూ, డిజిటల్ పేమెంట్స్ లో అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలను అందించడానికి చర్యలు చేపడుతున్నారు.

### అభ్యాస్ లా ప్రిప్ ఘనంగా సెలబ్రేట్ క్లాట్ 2026



అభ్యాస్ లా ప్రిప్, క్లాట్ 2026 లో అసాధారణ విజయాలు సాధించిన పార్థివ సుశాంత్ ఒబులసెట్టీ (ఏఐఆర్ 17) మరియు మిహికా అగర్వాల్ (ఏఐఆర్ 61) ను ఘనంగా సన్మానించింది. అభ్యాస్ గ్రూప్ ఛైర్మన్ నరేష్ రెడ్డి డబ్బుదు మరియు అకాడమిక్ టీమ్ వారికి అభినందనలు తెలియజేశారు. నిర్మాణాత్మక సిలబస్, క్రమశిక్షణతో ప్రిపరేషన్ మోడల్ మరియు అధ్యాపక మార్గదర్శకత్వం వల్ల తల్లిదండ్రులు కృతజ్ఞత తెలిపారు. పార్థివ నిరంతర మాక్ టెస్టులు మరియు సెక్షనల్ టెస్టులు తయారీ లో గేమ్–ఛేంజర్ అయ్యాయని, బలహీనతలను గుర్తించి ఖచ్చితత్వం పెంచగలిగానని చెప్పారు. మిహికా వ్యక్తిగత మార్గదర్శకత్వం, మాక్ విశ్లేషణ మరియు మార్గదర్శక అధ్యయనం గైడెన్స్ వల్ల ఫోకస్ మరియు విశ్వాసం పెరిగిందని తెలిపారు. నరేష్ రెడ్డి నిర్మాణాత్మక మార్గదర్శకత్వం మరియు విద్యార్థి నిబద్ధత కలిసినప్పుడు శ్రేష్ఠత సాధ్యమని, భవిష్యత్తులో న్యాయ వృత్తి లో నాయకత్వానికి విద్యార్థులను సిద్ధం చేయడం అభ్యాస్ లక్ష్యం అని తెలిపారు. ఈ విజయాన్ని సెలబ్రేట్ చేయడానికి జనవరి 2026 లో 'అభ్యాస్ విజయవంతుల సమావేశం 2026' నిర్వహించనున్నారు, అందులో అన్ని క్లాట్ 2026 సాధకులు, తల్లిదండ్రులు మరియు శుభచింతకులు పాల్గొననున్నారు. అభ్యాస్ లెక్స్ క్వెస్ట్ 2025 కూడా విద్యార్థుల పనితీరు, ఆత్మవిశ్వాసం మరియు పోటీలో శ్రేష్ఠత ను పెంచడంలో కీలకంగా ప్రభావం చేసింది.

### పోకో సి85 5జి ఫస్ట్ సేల్ ప్రారంభం




పోకో సి85 5జి మొబైల్ ఫోన్ భారతంలో ఫ్లిప్‌కార్ట్‌లో ప్రత్యేకంగా ఫస్ట్ సేల్ కోసం లాంచ్ అయింది. 6000ఎంఏహెచ్ బాటరీతో రెండు రోజుల పైగా బ్యాటరీ బ్యాక్‌ప్, 33వా ఫాస్ట్ చార్జింగ్, 10వా రివర్స్ చార్జింగ్ వంటి ఫీచర్లతో శక్తివంతమైన ఉపయోగాన్ని అందిస్తుంది. 7.99మిమీ స్లిమ్ ప్రొఫైల్, క్వాడ్–కర్వ్ బ్యాక్ డిజైన్, మిస్టిక్ పర్పుల్, స్ప్రింగ్ గ్రీన్, పవర్ బ్లాక్ కలర్‌లలో అందం, 6.9–అంగుళాల 120హెర్ట్జ్ డిస్ప్లే, 50ఎంపీ ఎయ్ఐ డ్యూయల్ కెమెరా, మెడియాటెక్ డైమెన్సిటీ 6300 చిప్‌సెట్‌తో గేమింగ్, మల్టీటాస్కింగ్ సౌలభ్యం కల్పిస్తుంది. లాంచ్ ధరలు ₹10,999 నుండి ప్రారంభమై, బ్యాంక్ డిస్కౌంట్ మరియు ఎక్స్‌చేంజ్ ఆఫర్లు మొదటి రోజే అందుబాటులో ఉంటాయి. యువత వినియోగదారుల కోసం ట్రెండీ, ఫంక్షనల్ ఫీచర్లతో రూపొందించిన ఫోన్.

### వేములవాడలో ఓయాసిస్ జనని యాత్ర ప్రారంభం



వేములవాడ చేరిన ఓయాసిస్ జనని యాత్ర సమాజాల్లో ఫెర్టిలిటీ అవగాహన పెంపొందించడానికి ఉచిత కన్సల్టేషన్లు, ఫెర్టిలిటీ స్క్రీనింగ్, ఏఎంహెచ్, వీర్య మరియు హీమోగ్లోబిన్ పరీక్షల వంటి సేవలను అందిస్తుంది. పెద్దపల్లి ఎమ్మెల్యే, స్థానిక నాయకులు, ఫెర్టిలిటీ నిపుణులు ఈ కార్యక్రమాన్ని అభినందించారు. జీవనశైలి మార్పులు, ఆలస్య వివాహాలు, శాస్త్రీయ అవగాహన లోపం కారణంగా పెరుగుతున్న ఫెర్టిలిటీ సమస్యలను దృష్టిలో ఉంచుకొని, జనని యాత్ర దంపతులకు నేరుగా వైద్య మార్గదర్శకాన్ని అందించి భవిష్యత్తుకు ఆరోగ్యకరమైన మార్గాన్ని సృష్టిస్తోంది. కార్యక్రమం తర్వాత పెద్దపల్లి, గుంతకల్లు, ఎమ్మిగనూరు వంటి ప్రాంతాలకు విస్తరించి, మరిన్ని సమాజాలకు అవగాహనను తీసుకెళ్తుంది.

### బెంగళూరులో కోగ్నిజెంట్ నెక్ట్-జెన్ సైబర్ డిఫెన్స్ సెంటర్



కోగ్నిజెంట్ బెంగళూరులో నెక్ట్–జెన్ సైబర్ డిఫెన్స్ సెంటర్‌ను ప్రారంభించింది, ఇది గ్లోబల్ ఎంటర్‌ప్రైజ్‌లకు ఏఐ ఆధారిత సైబర్‌సెక్యూరిటీ సేవలను అందించడానికి రూపొందించబడింది. సెంటర్ 24/7 మానిటరింగ్, సెక్యూరిటీ ఇన్సిడెంట్లకు వేగవంతమైన స్పందన, మరియు అంతర్గత థ్రెట్ రీసెర్చ్ ల్యాబ్ వంటి సౌకర్యాలను కలిగి ఉంది. కోగ్నిజెంట్ న్యూరో సైబర్‌సెక్యూరిటీ, ఆధునిక ప్లాట్‌ఫారమ్‌లు మరియు అగ్రశ్రేణి టెక్నాలజీ భాగస్వామ్యాలతో సెంటర్ అధునాతన సైబర్ డిఫెన్స్ సామర్థ్యాలను అందిస్తుంది. శిక్షణా భాగస్వామ్యాల ద్వారా తదుపరి తరపు సైబర్ నిపుణులను కూడా తయారుచేస్తూ, గ్లోబల్ సిడిసి నెట్‌వర్క్ ద్వారా సైబర్ రిస్క్ నిరోధకతను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది.




# భారత్, ఇథియోపియా నేచురల్ పార్టనర్స్

● రెండు దేశాల మధ్య మంచి సంబంధాలు ● ఇథియోపియా దేశ పార్లమెంటులో మోడీ ప్రసంగం ● ఇథియోపియాతో ప్రధాని మోడీ ద్వైపాక్షిక చర్చలు ● పలు కీలక ఒప్పందాలపై సంతకాలు ● ప్రధాని మోడీకి ఇథియోపియాలో ఘనస్వాగతం ● స్వయంగా కారు డ్రైవ్ చేసిన ఇథియోపియా పీఎం అహ్మద్ అలీ



న్యూఢిల్లీ : ప్రాంతీయ శాంతి, భద్రత, అనుసంధానంలో భారత్, ఇథియోపియా సహజ భాగస్వాములని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇథియోపియాలో ఉంటే సొంతింట్లో ఉన్నట్లుందని తెలిపారు. ఈ మేరకు ఆ దేశ పార్లమెంటులో బుధవారరం మోదీ ప్రసంగించారు."ఇథియోపియా, గుజరాత్ రెండు కూడా సింహాలకు ప్రసిద్ధి. ఈ దేశంతో భారత్కు సత్సంబంధాలు ఉన్నాయి. ప్రపంచమంతా వసుధైక కుటుంబమైంది. భారతీయ టీచర్లు చాలా మంది ఇథియోపియాలో సేవలు అందిస్తున్నారు. ఇక్కడ అత్యధిక విదేశీ పెట్టుబడిదారులుగా భారతీయులే ఉన్నారు. వీరు వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టి ఉపాధి కల్పిస్తున్నారు" అని మోదీ తెలిపారు.ఇథియోపియా పార్లమెంట్, ప్రజలు, ప్రజాస్వామ్య ప్రయాణం పట్ల తనకు లోతైన గౌరవం ఉందని ప్రధానమంత్రి అన్నారు.దేశ అత్యున్నత పౌర పురస్కారమైన గ్రాండ్ హానర్ ఆఫ్ ఇథియోపియా నిషాన్ను ప్రదానం చేసినందుకు ఇథియోపియా ప్రధాని అబీ అహ్మద్ అలీకి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు భారత్-ఇథియోపియాల మధ్య చారిత్రక బంధం వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి చేరింది. ఇథియోపియా ప్రధానితో ద్వైపాక్షిక చర్చలు జరిపిన ప్రధాని నరేంద్ర మోదీ ఆర్థికం, ఆవిష్కరణలు, రక్షణ, సాంకేతికత, ఆరోగ్యం, సామర్థ్య నిర్మాణం, బహుపాక్షిక సహకారం అంశాలపై చర్చించారు. మొత్తం 8 ఒప్పందాలపై ఇరుదేశాల ప్రతినిధులు సంతకాలు చేశారు.జోర్డాన్ పర్యటన తర్వాత ఇథియోపియా చేరుకున్న ప్రధాని మోదీకి అడీస్ అబాబా ఎయిర్పోర్ట్లో ఇథియోపియా ప్రధాని అబీ అహ్మద్ అలీ స్వాగతం పలికారు. కాఫీ విందు, ఫ్రెండ్షిప్ పార్క్, ఫ్రెండ్షిప్ స్క్వేర్ సందర్శన తర్వాత హోటల్ చేరుకున్న ప్రధానికి ప్రవాస భారతీయులు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హిందీ పాట 'ఐసా దేస్ హై మేరాను ఆలపిస్తూ కళాకారులు నృత్యం చేశారు. తరువాత నోబెల్ శాంతి బహుమతి గ్రహీత అయిన అబియ్ అహ్మద్ అలీ స్వయంగా ప్రధాని మోదీని సైన్స్ మ్యూజియం, ఫ్రెండ్షిప్ పార్కు తీసుకెళ్లారు. వాస్తవానికి ఇది మోదీ టూర్ ప్లాన్లో లేకపోవడం గమనార్హం.తర్వాత ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ చేస్తున్న పోరాటానికి మద్దతు ఇచ్చినందుకు ఇథియోపియా ప్రధాని అలీకి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. భారత్లో ఇథియోపియన్ విద్యార్థుల స్కాలర్షిప్పు రెట్టింపు చేస్తామని ప్రకటించారు. 2దేశాలు శాంతి, మానవాళి సంక్షేమానికి కట్టుబడిన ప్రజాస్వామ్యాలని, గ్లోబల్ సౌత్ భాగస్వాములని మోదీ గుర్తు చేశారు. ఈ పర్యటనలో భాగంగా భారత్, ఇథియోపియాల మధ్య కస్టమ్స్, డేటా సెంటర్ ఏర్పాటు, యూఎన్ శాంతి పరిరక్షణలో సహకారం లాంటి అంశాలపై 3 అవగాహన ఒప్పందాలు సంతకాలు జరిగాయి.

**మోదీకి ఇథియోపియా అత్యున్నత పురస్కారం :** ఇక ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీకి అరుదైన గౌరవం లభించింది. తొలిసారిగా ఇథియోపియా సందర్శనకు వచ్చిన భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీకి దేశ అత్యున్నత పురస్కారం 'గ్రేట్ ఆనర్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా'తో సత్కరించింది. అదిస్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్లో జరిగిన ఒక కార్యక్రమంలో ఇథియోపియా ప్రధాని డాక్టర్ అబి అహ్మద్ అలీ ఆయనను అవార్డుతో సత్కరించారు.

**ప్రపంచ స్థాయిలో భారత్ విలువ పెరుగుతోంది :** అమిత్ షా



మరోవైపు ప్రధాని మోదీకి ఇథియోపియా అత్యున్నత పురస్కారం లభించడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. ఇది ఇరు దేశాల సంబంధాల్లో ఒక మైలురాయి అని పేర్కొన్నారు. 'ప్రతి భారతీయుడికి గర్వకారణమైన క్షణం ఇది. ఇథియోపియా అత్యున్నత పురస్కారం 'గ్రేట్ హానర్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా' అవార్డును అందుకున్నందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అభినందనలు. ఇది ప్రధాని మోదీకి దక్కిన 28వ విదేశీ ప్రశంస ఇది ఆయన నాయకత్వంలో ప్రపంచ దౌత్యంలో భారత్ స్థాయిని పెంచుతోంది. ఈ గౌరవం భారత్- ఇథియోపియా మధ్య స్నేహంలో ఒక మైలురాయిగా నిలిచిపోతుంది" అని అమిత్ షా ఎక్స్లో పోస్ట్ చేశారు.అంతకుముందు భారత్,ఇథియోపియా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత ముందుకు వెళుతుందని ప్రధాని మోదీ అన్నారు. భవిష్యత్తో ఇరుదేశాల మధ్య ఆర్థిక, సాంకేతిక, రక్షణ, ఆరోగ్య, ఆవిష్కరణ, సామర్థ్య నిర్మాణంతోపాటు బహుపాక్షిక సహకారం మరింత వృద్ధి చెందుతుందని అన్నారు. ఇది కోసం స్పష్టమైన ప్రణాళిక సిద్ధం చేస్తామని చెప్పారు. "ఇథియోపియా విద్యార్థుల కోసం భారత్లో స్కాలర్షిప్లను రెట్టింపు చేయాలని నిర్ణయించడం నాకు చాలా సంతోషంగా ఉంది. భారత్, ఇథియోపియాల మధ్య వేల సంవత్సరాలుగా పరిచయం, చర్చలు ఉన్నాయి. భాషలు, సంప్రదాయాల్లో ఈ రెండు దేశాలు ఎంతో గొప్పవి. అంతే కాదు ఇవి భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశాలు. మన రెండు దేశాలు శాంతికి, మానవ సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రజాస్వామ్య దేశాలు. మేము గ్లోబల్ సౌత్లో భాగస్వాములుగా ఉన్నాం. అంతర్జాతీయ వేదికలపై భుజం భుజం కలిపి నిలబడ్డాం. ఇథియోపియాలో ఆఫ్రికన్ యూనియన్ ప్రధాన కార్యాలయం ఉండడం వల్ల, ఇది ఆఫ్రికన్ దౌత్యానికి సమావేశ కేంద్రంగా ఉంది.

2023లో ఆఫ్రికన్ యూనియన్ జీ20 సభ్యదేశంగా మారడంలో భారత్ కీలకపాత్ర పోషించింది" అని ప్రధాని మోదీ అన్నారు.

# న్యాయమే గెలిచింది

● మోడీ, అమిత్‌షా రాజీనామా చేయాలి' ● నేషనల్ హెరాల్డ్ కేసుపై కాంగ్రెస్ ● సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు ఢిల్లీ కోర్టులో ఊరట




న్యూఢిల్లీ : నేషనల్ హెరాల్డ్ కేసులో ఎట్టకేలకు న్యాయమే గెలిచిందని కాంగ్రెస్ పేర్కొంది. ఢిల్లీ కోర్టులో సోనియా, రాహుల్ గాంధీలకు ఊరట లభించిన నేపథ్యంలో కాంగ్రెస్ ఈ కీలక వ్యాఖ్యలు చేసింది.నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ మోపిన మనీలాండరింగ్ అభియోగాలను పరిగణనలోకి తీసుకోవడానికి ఢిల్లీ కోర్టు నిరాకరించింది. ఈ నేపథ్యంలో మోదీ సర్కార్పై కాంగ్రెస్ విమర్శల వర్షం కురిపించింది. రాజకీయంగా ప్రతీకారం తీర్చుకోవడానికి, గాంధీల కుటుంబాన్ని వేధింపులకు గురిచేయడానికే సోనియా, రాహుల్ గాంధీలపై కేసులు బనాయించారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఆ పార్టీ నేత అభిషేక్ సింఘ్వి అన్నారు.'నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో కోర్టు తీర్పును మేము స్వాగతిస్తున్నాం. నిజమే ఎల్లప్పుడూ గెలుస్తుంది. కోర్టు ఈడీ అభియోగాలను పరిగణనలోకి తీసుకోవడానికి నిరాకరించింది. అందుకే అక్రమ కేసులు బనాయింపజేసిన ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా రాజీనామాలు చేయాలి. మేము పార్లమెంట్ లోపల, వెలుపల వారితో పోరాడుతూనే ఉంటాం. వారికి తగిన గుణపాఠం నేర్పుతాం.'

- మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అధ్యక్షుడు : రాజకీయ వేధింపులు నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన ఛార్జ్‌షీట్ను ఢిల్లీ కోర్టు పరిగణనలోకి తీసుకోవడానికి నిరాకరించిన నేపథ్యంలో, కాంగ్రెస్ సీనియర్ నేత, ప్రముఖ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి మోదీ సర్కార్పై విమర్శల వర్షం కురిపించారు. బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, "ఈ కేసు అధికార బీజేపీ పార్టీ అల్లిన ఒక కల్పిత కథ. కేంద్ర దర్యాప్తు సంస్థల దుర్వినియోగానికి ఇది పరాకాష్ట" అని అభివర్ణించారు."ఈ నేషనల్ హెరాల్డ్ కేసులో ఎలాంటి నేరం లేదు, నగదు లేదు, ఆధారాలు లేవు. అయినా సరే బీజేపీ తన వక్రబుద్ధితో ఒక కేసును సృష్టించింది. న్యాయానికి కళ్లు లేవంటారు. కానీ ఈడీకి మాత్రం కలర్ బ్లాండ్నెస్ (వర్ణ అంధత్వం) సోకింది. దానికి కేవలం ప్రతిపక్షాల రంగు మాత్రమే కనిపిస్తోంది. ఇది నేషనల్ హెరాల్డ్ కేసు కాదు, ఇది ప్రతిపక్ష నేతలను వేధించడానికి ఉద్దేశించిన నేషనల్ హరాస్మెంట్ల కేసు." అని కాంగ్రెస్ నేతఅభిషేక్ మను సింఘ్వి, అన్నారు. కక్ష సాధింపులో బీజేపీకి గోల్డ్ మెడల్ : "2021 నుంచి 2025 వరకు కాంగ్రెస్ నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలను గంటల తరబడి విచారణ చేశారు. ఇదంతా కేవలం రాజకీయ ఒత్తిడిని పెంచడానికే. వాస్తవం చట్టం తన పని తాను చేసుకుపోవాలి. కానీ ఇక్కడ అధికార బలంతో దర్యాప్తు సంస్థలను కట్టడం చేస్తున్నారు. 'కక్ష సాధింపు' అనే అంశంపై సిలబస్ ఉంటే, అందులో బీజేపీకి గోల్డ్ మెడల్ వస్తుంది" అని అభిషేక్ మను సింఘ్వి వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

**ఇదీ నేపథ్యం :** అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ నిధులను కాంగ్రెస్ నేతలు దుర్వినియోగం చేశారని మాజీ ఎంపీ సుబ్రహ్మణ్య స్వామి ఆరోపణలు చేశారు. తరువాత ఆయన ఇచ్చిన ప్రైవేట్ ఫిర్యాదు ఆధారంగా ఈ నేషనల్ హెరాల్డ్ కేసు నమోదు అయ్యింది. అయితే ఇందులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలకు ఎలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ మొదటి నుంచి వాదిస్తోంది.ఈ నేపథ్యంలో ఢిల్లీలోని రౌస్ ఎవెన్యూ కోర్టు మంగళవారం కీలక తీర్పు వెలువరించింది. ప్రాథమిక నేరం కింద ఎటువంటి ఎఫ్ఐఆర్ నమోదు కాకుండా, కేవలం ప్రైవేటు ఫిర్యాదు ఆధారంగా మనీలాండరింగ్ చట్టం కింద విచారణ జరపడం సాధ్యం కాదని న్యాయమూర్తి జస్టిస్ విశాల్ గోగ్నే స్పష్టం చేశారు.

# ఢిల్లీలో కాలుష్యం కట్టడిపై ఆంక్షలు

● నిర్మాణ పనులపై ఆంక్షలు ● కార్మికులకు పరిహారం ప్రకటించిన ప్రభుత్వం



న్యూఢిల్లీ : ఢిల్లీలో పొగమంచు, కాలుష్యం వల్ల గాలి నాణ్యత రోజురోజుకూ పడిపోతోంది. వాయ కాలుష్యం కట్టడి కోసం నిర్మాణ పనులపై ఢిల్లీ సర్కార్ ఆంక్షలు విధించింది. అదే సమయంలో ఉపాధి కోల్పోయిన భవన నిర్మాణ కార్మికులకు రూ.10 వేల పరిహారం ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఢిల్లీ కార్మిక శాఖ మంత్రి కపిల్ మిశ్రా వెల్లడించారు.'గురువారం నుంచి అన్ని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు తమ సిబ్బందిలో 50 శాతం మందికి తప్పనిసరిగా వర్క్ ఫ్రమ్ హోమ్ సౌకర్యరం కల్పించాలి. లేని పక్షంలో ఆయా సంస్థలపై చర్యలు తప్పవు. గత 16 రోజులుగా జీఆర్ఏపీ సేజ్- 3 అమల్లో ఉంది. ఈ పరిమితుల కారణంగా ప్రభావితమైన కార్మికులకు రూ.10వేలు పరిహారం ఇస్తాం. అదేవిధంగా జీఆర్ఏపీ స్టేజ్- 4 అమల్లో ఉన్న రోజులు కూడా కార్మికులకు పరిహారం ఇస్తాం. ఈ ప్రయోజనాలు కేవలం నమోదు చేసుకున్న కార్మికులకు మాత్రమే వర్తిస్తాయి. రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతోంది' అని కపిల్ మిశ్రా తెలిపారు.ఇక ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీపై కపిల్ మిశ్రా విమర్శలు గుప్పించారు. ఈ సీజన్ వస్తే చాలు వాళ్ల ముఖ్యమంత్రి పారిపోయేవారు. కానీ మా సీఎం రోడ్డుపై ప్రజలతో ఉన్నారు. వారు దీనిని రాజకీయం చేస్తున్నారు. కాలుష్యం ఉండటం మా తప్పే. ఎందుకంటే 30 ఏళ్ల సమస్యను ఐదు నెలల్లో తొలగించలేం' అని కపిల్ మిశ్రా అన్నారు.

పలు విమానాలు రద్దు :ఇదిలా ఉండగా బుధవారం ఢిల్లీలో గాలి నాణ్యత స్వల్పంగా మెరుగుపడింది. ఉదయం 8 గంటల ప్రాంతంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్(ఏక్యూఐ) 328 పాయింట్లు నమోదైనట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు ప్రకటించింది. మంగళవారంతో పోలిస్తే కాస్త మెరుగుదల కనిపించిందని తెలిపింది. ఇదిలా ఉండగా అనేక ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కారణంగా పది విమానాలు రద్దు చేసినట్లు ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయ అధికారులు తెలిపారు. అటు చెన్నై అంతర్జాతీయ విమానాశ్రయంలో కూడా విమానా కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడిందని అధికారులు పేర్కొన్నారు. దట్టమైన పొగమంచు, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఢిల్లీ, ఇతర ఉత్తరాది రాష్ట్రాల్లో విమాన సేవలు తీవ్రంగా ప్రభావితమ్యాయని అన్నారు. ఢిల్లీకి వెళ్లాల్సిన అనేక విమానాలు ఇతర విమానాశ్రయాలకు మళ్లించినట్లు చెప్పారు. ఒకే రోజు పలు విమానాలు రద్దు కావడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం ఏక్యూఐ 101 నుంచి 200 మధ్య ఉంటే గాలి నాణ్యత మోస్తరుగా ఉందని పరిగణిస్తారు. ఏక్యూఐ 201 నుంచి 300 మధ్య ఉంటే గాలి నాణ్యత 'పేలవంగా' ఉందని అర్థం. ఏక్యూఐ 301 నుంచి 400 మధ్య ఉంటే గాలి నాణ్యత 'చాలా పేలవంగా' ఉందని అర్థం. ఒకవేళ ఏక్యూఐ 400 దాటితే, గాలి నాణ్యత 'తీవ్రంగా తగ్గిపోయింది' అని భావిస్తారు. ఏక్యూఐ 450 దాటితే గాలి నాణ్యత అతితీవ్రంగా దెబ్బతిందనే నిర్ధారణకు వస్తారు. 500 లేదా అంతకంటే ఎక్కువ ఏక్యూఐ నమోదైతే చాలా ప్రమాదకర స్థాయిలో గాలి నాణ్యత తగ్గిందని భావిస్తారు.

జీఆర్ఏపీ 'స్టేజ్-%×ు%' రూల్స్ :అయితే సోమవారం ఉదయం ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) 450 దాటడంతో కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్మెంట్ అప్రమత్తమైంది. అది వెంటనే 'గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్' (జీఆర్ఏపీ)కు చెందిన స్టేజ్-%×ు% కాలుష్య నియంత్రణ మార్గదర్శకాలను నగరంలో అమల్లోకి తెచ్చింది. ఢిల్లీతో పాటు జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్సీఆర్)లోనూ ఈ కఠినమైన రూల్స్ను అమలు చేశారు. ఇందులో భాగంగా నిర్మాణ పనులు, భవనాల కూల్చివేత పనులను తాత్కాలికంగా ఆపేశారు. స్టోన్ క్రషర్లు, మైనింగ్ యూనిట్లు, వాటి అనుబంధ రంగాల కార్యకలాపాలను కూడా మూసివేయాలని ఆదేశించారు. ఎందుకంటే ఆ యూనిట్ల నుంచి సూక్ష్మమైన దుమ్ముధూళి కణాలు గాలిలోకి రిలీజ్ అవుతాయి. ఇప్పటికే ఢిల్లీలో గాలి నాణ్యత తగ్గిపోయినందున, పరిస్థితి మరింత చేజారకుండా చూసేందుకే ఈ కార్యకలాపాలను నిలువరించారు. ఢిల్లీలోని ప్రధాన రోడ్లపై కార్లు, ట్రాలీలు, నాలుగు చక్రాల వాణిజ్య వాహనాల రాకపోకలపైనా ఆంక్షలను కఠినతరం చేశారు.

# దావోస్-2026కు రేవంత్, చంద్రబాబు

### ఐదుగురు సీఎంలు- ముగ్గురు కేంద్ర మంత్రులు

న్యూఢిల్లీ : స్విట్జర్లాండ్లోని దావోస్ నగరం వేదికగా 2026 జనవరి 18 నుంచి 24 వరకు జరగనున్న ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) వార్షిక సదస్సులో భారత్ నుంచి 8 మంది ప్రముఖులు హాజరుకానున్నారు. ఈ జాబితాలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు, అసోం సీఎం హిమంత బిస్వశర్మ, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్, సీనియర్ కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, శివరాజ్ చౌహాన్, ప్రహ్లాద్ జోషి ఉన్నారు. వీరితో పాటు గుజరాత్ డిప్యూటీ సీఎం హర్ష రమేశ్ భాయ్ సంఘావీ, ఉత్తరప్రదేశ్ సర్కారుకు చెందిన ఉన్నత స్థాయి బృందం, భారత ప్రభుత్వ పరిశ్రమల ప్రోత్సాహక విభాగం కార్యదర్శి అమర్దీప్ సింగ్ భాటియా, అలయన్స్ ఫర్ గ్లోబల్ గుడ్ : జెండర్ ఈక్విటీ అండ్ ఈక్వాలిటీ సంస్థ తరఫున మాజీ కేంద్రమంత్రి స్మృతి ఇరానీ సదస్సుకు హాజరుకానున్నారు. ఇంకా ఏయే రాష్ట్ర ప్రభుత్వాలు తమ బృందాలను దావోస్కు పంపుతాయనే దానిపై త్వరలోనే మరింత క్లారిటీ రానుంది. డబ్ల్యూఈఎఫ్ వార్షిక సదస్సులో దాదాపు 60 దేశాల ప్రభుత్వాధినేతలు పాల్గొనబోతున్నారు. రికార్డు స్థాయిలో 130 దేశాలకు చెందిన 3వేల మందికిపైగా ప్రపంచ నేతలు, కంపెనీల ప్రతినిధులు హాజరుకాబోతున్నారు.

దావోస్ సదస్సుకు భారతీయ వ్యాపార దిగ్గజాలు : భారత్లోని వివిధ కంపెనీలకు చెందిన 100 మందికిపైగా సీఈఓలు, అత్యంత కీలక హోదాల్లో ఉన్నవారు దావోస్ సదస్సులో పాల్గొననున్నారు. ఈ జాబితాలో రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ, టాటా గ్రూప్ తరఫున ఎన్.చంద్రశేఖరన్, బజాజ్ గ్రూప్ తరఫున సంజీవ్ బజాజ్, యాక్సిస్ బ్యాంకు నుంచి అమితాబ్ చౌదరి, గోద్రెజ్ ఇండస్ట్రీస్ నుంచి నాదిర్ గోద్రెజ్, జేఎస్డబ్ల్యూ గ్రూప్ నుంచి సజ్జన్ జిందాల్, భారతీ గ్రూప్ నుంచి సునీల్ భారతీ మిట్టల్, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకనీ, ఇన్ఫోసిస్ సీఈఓ సలిక్ ఎస్ పరేఖ్, విప్రో నుంచి రిషద్ ప్రేమ్జీ, ఎస్సార్ సీఈఓ ప్రశాంత్ రూయా, ఎస్బీఐ నుంచి చల్లా శ్రీనివాసులు సెట్టి, ఇండియన్ ఆయిల్ ఛైర్మన్ అర్విందర్ సింగ్ సాహ్ని, గెయిల్ నుంచి సందీప్ కుమార్ గుప్తా ఉన్నారు. జుబిలంట్ భార్తియ గ్రూప్ నుంచి హరి ఎస్ భార్తియ, జెరోదా నుంచి నిఖిల్ కామత్, పేటీఎం నుంచి విజయ్ శేఖర్ శర్మ, రిన్యూ సీఈఓ సుమంత్ సిన్హా, ఎన్టీపీసీ నుంచి గుర్దీప్ సింగ్, ఆర్ఈసీ నుంచి జితేంద్ర శ్రీవాస్తవ కూడా హాజరవుతారు. అంతర్జాతీయ సంస్థల ప్రముఖులు సైతం పలు ముఖ్యమైన అంతర్జాతీయ సంస్థల ఉన్నతాధికారులు కూడా ఈ సదస్సులో పాల్గొననున్నారు. ఈ జాబితాలో ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ ఎస్ బంగా, అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జీవా, యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ ప్రెసిడెంట్ క్రిస్టిన్ లగార్డే, యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లీయెన్, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనోమ్ ఘెబ్రెయెసుస్, యునెస్కో డైరెక్టర్ జనరల్ ఖాలెద్ ఎల్ ఎనానీ, ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) డైరెక్టర్ జనరల్ ఎన్గోజీ ఒకోంజో ఇవీలా, లండన్ మేయర్ సాదిఖ్ ఖాన్ ఉన్నారు. జీ7,




జీ20, బ్రిక్స్ కూటములలోని దేశాల ప్రభుత్వాధినేతలు లేదా అధికార ప్రతినిధులు కూడా ఈ సదస్సులో పాల్గొనే అవకాశం ఉంది. పాకిస్థాన్ నుంచి ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్, విదేశాంగ మంత్రి మహ్మద్ ఇషాక్ దర్, ఆర్థిక మంత్రి మహ్మద్ ఔరంగజేబ్, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ ఛైర్మన్ బిలావల్ భుట్టో జర్దారీ హాజరవుతారు.

సదస్సు థీమ్, లక్ష్యాలు ఇవీ : 'ఎ స్పిరిట్ ఆఫ్ డైలాగ్' అనే థీమ్తో 2026 సంవత్సరం జనవరిలో ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) వార్షిక సదస్సును నిర్వహిస్తున్నారు. ఈ సదస్సు సందర్భంగా ప్రపంచ దేశాల ప్రతినిధులు తమ ఉమ్మడి సమస్యలు, సవాళ్లు, వ్యాపార-వాణిజ్య అవకాశాలపై చర్చిస్తారని డబ్ల్యూఈఎఫ్ వెల్లడించింది. అన్ని దేశాల్లో ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంపై ఫోకస్తో ఈ సదస్సు జరుగుతుందని తెలిపింది. ప్రజల సౌకర్యం కోసం పెట్టుబడులను పెంచడం,జుబిలంట్ భార్తియ గ్రూప్ నుంచి హరి ఎస్ భార్తియ, జెరోదా నుంచి నిఖిల్ కామత్, పేటీఎం నుంచి విజయ్ శేఖర్ శర్మ, రిన్యూ సీఈఓ సుమంత్ సిన్హా, ఎన్టీపీసీ నుంచి గుర్దీప్ సింగ్, ఆర్ఈసీ నుంచి జితేంద్ర శ్రీవాస్తవ కూడా హాజరవుతారు. అంతర్జాతీయ సంస్థల ప్రముఖులు సైతం పలు ముఖ్యమైన అంతర్జాతీయ సంస్థల ఉన్నతాధికారులు కూడా ఈ సదస్సులో పాల్గొననున్నారు. ఈ జాబితాలో ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ ఎస్ బంగా, అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జీవా, యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ ప్రెసిడెంట్ క్రిస్టిన్ లగార్డే, యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లీయెన్, ప్రపంచ ఆరోగ్య సంస్థ నూతన ఆవిష్కరణలను అందరికీ అందుబాటులోకి తేవడం, నూతన ఆవిష్కరణల ఫలాలు అందరికీ అందే స్థాయిలో వాటి ఉత్పత్తిని పెంచడం అనే విభాగాల్లో ప్రపంచ దేశాల మధ్య సహకారాన్ని పెంచుతామని డబ్ల్యూఈఎఫ్ పేర్కొంది.

# పార్లమెంట్ వద్ద కాంగ్రెస్ నిరసన

● సత్యమేవ జయతే అంటూ.. నినాదాలు ● నిరసనకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నేతృత్వం




న్యూఢిల్లీ : ఢిల్లీ పార్లమెంట్లో రాజకీయ ఉద్రిక్తత నెలకొంది. బీజేపీ కుట్రపూరిత రాజకీయాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఆవరణలోని మఖద్వారం వద్ద భారీ ధర్నా చేపట్టింది. "సత్యమేవ జయతే" అనే నినాదాలతో కాంగ్రెస్ ఎంపీలు, నేతలు కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించారు. ఈ నిరసనకు కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం స్వతంత్రంగా పనిచేయాల్సిన దర్యాప్తు సంస్థలను తన రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటోందని ఆరోపించారు. ఈడీ, సీబీఐ, ఇన్కమ్ టాక్స్, ఎలక్షన్ కమిషన్ వంటి సంస్థలు ప్రజాస్వామ్య వ్యవస్థలో స్వతంత్రంగా వ్యవహరించాల్సినవని, కానీ ప్రస్తుతం అవన్నీ బీజేపీ రాజకీయ ఆయుధాలుగా మారాయని విమర్శించారు.ప్రతిపక్ష పార్టీలను ఎదుర్కొనే శక్తి లేకపోయిన బీజేపీ, రాజకీయంగా పోటీ ఇవ్వలేక ఇలాంటి కేసులు, దర్యాప్తుల పేరుతో ప్రతిపక్షాలను భయపెట్టే ప్రయత్నం చేస్తోందని కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. ముఖ్యంగా రాహుల్ గాంధీ, సోనియా గాంధీలను లక్ష్యంగా చేసుకుని కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు.నేషనల్ హెరాల్డ్ కేసును ఉదాహరణగా ప్రస్తావించిన చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఈ కేసులో రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు ఎలాంటి సంబంధం లేదని గతంలోనే స్పష్టంగా చెప్పారని గుర్తు చేశారు. అయినప్పటికీ ఆధారాలు లేకుండా ఈడీ కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం వెనుక బీజేపీ రాజకీయ కుట్ర దాగి ఉందని అన్నారు.ఈ కేసును కోర్టు పరిశీలించి, సరైన ఆధారాలు లేవని స్పష్టం చేస్తూ పిటిషన్ను కొట్టివేసిందని కాంగ్రెస్ నేతలు తెలిపారు. అయినా కూడా బీజేపీ ప్రభుత్వం అదే కేసును మళ్లీ మళ్లీ తెరపైకి తీసుకువచ్చి ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు.బీజేపీకి ప్రజల్లో మద్దతు తగ్గుతుండటంతో, రాబోయే ఎన్నికల్లో ఓటమి భయం వెంటాడుతోందని కాంగ్రెస్ నేతలు వ్యాఖ్యానించారు. అందుకే ప్రజాస్వామ్య విలువలను పక్కన పెట్టి, అధికారంలో కొనసాగేందుకు ఇలాంటి రాజకీయ కుతంత్రాలకు పాల్పడుతోందని ఆరోపించారు. ప్రతిపక్షాలను అణచివేయడం ద్వారా మాత్రమే తమ ఉనికిని కాపాడుకోవాలన్న దురుద్దేశమే బీజేపీ వ్యూహమని అన్నారు. పార్లమెంట్లో చేపట్టిన ఈ నిరసన ద్వారా బీజేపీ కుట్రలను.. ప్రజల ముందుకు తీసుకెళ్లడమే కాంగ్రెస్ లక్ష్యమని చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడటం, రాజ్యాంగ విలువలను పరిరక్షించడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన అజెండా అని తెలిపారు. స్వతంత్ర సంస్థల స్వేచ్ఛను కాపాడాలంటే బీజేపీ రాజకీయాలకు చెక్ పెట్టాల్సిందేనని ఆయన పేర్కొన్నారు.

# మరో 20దేశాలపై ట్రంప్ సర్కార్ కొరడా

● అమెరికాలోకి నో ఎంట్రీ! ● ట్రంప్ సర్కార్ నయా రూల్స్



వాషంగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది ప్రారంభంలో ప్రకటించిన ట్రావెల్ బ్యాన్ను మరింత విస్తరించింది, మరో 20 దేశాలపై నిషేధాలు పరిమితుల విధించింది. వాటిలో 5దేశాలపై పూర్తిగా ప్రవేశం నిషేధం విధించగా, మరో 15 దేశాల పౌరులపై పాక్షిక పరిమితులు విధించింది. అమెరికా ప్రయాణం, వలసల ప్రవేశ ప్రమాణాలను కఠినతరం చేసే చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

ఇటీవల వైట్హౌస్ సమీపంలో ఇద్దరు నేషనల్ గార్డ్ సిబ్బందిని ఆఫ్ఘనిస్తాన్ జాతీయుడు కాల్చిచంపిన తర్వాత అక్రమ వలసలపై మరింత ఉక్కుపాదం మోపాలని ట్రంప్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జూన్లో 12దేశాల పౌరులు అమెరికాలోకి ప్రవేశించకుండా నిషేధం విధించారు. ఫ్గానిస్థాన్, మయన్మార్, చాద్, రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఈక్వటోరియల్ గినియా, ఎరిత్రియా, హైతీ, ఇరాన్, లిబియా, సోమాలియా, సూడాన్, యెమెన్ దేశాల పౌరులు అమెరికాలోని ప్రవేశాన్ని నిషేధించారు. ఇప్పుడు మరో ఏడు దేశాలు బురుండి, క్యూబా, లావోస్, సియెర్రా లియోన్, టోగో, టర్క్మెనిస్తాన్, వెనెజువెలా దేశాలపై పరిమితులు విధించారు. తాజాగా ఆ జాబితాలో బుర్కినోఫాసో, మాలి, నైజర్, దక్షిణ సూడాన్, సిరియాను చేర్చారు. పాలస్తీనా-అథారిటీ జారీచేసిన ప్రయాణపత్రాలు వారిపై కూడా అమెరికా ప్రయాణ నిషేధం విధించింది. పాక్షిక ఆంక్షలు ఎదుర్కొంటున్న దేశాల జాబితాలో మరో 15 చేర్చనున్నట్లు తెలిపింది.

పాలస్తీనీయులపై మరింత కఠిన నిషేధం :పాలస్తీనా అథారిటీ పాస్పోర్ట్ కలిగిన వారికి ఇప్పటికే వ్యాపారం, ఉద్యోగం, విద్య, పర్యటన కోసం అమెరికా రావడం దాదాపు అసాధ్యంగా మారింది. తాజా ప్రకటనతో అమెరికాకు వలస వెళ్లకుండా పూర్తిస్థాయి నిషేధం అమలులోకి వచ్చింది.అయితే ఈ నిషేధం వర్తించని వారు కూడా ఉన్నారు. ఇప్పటికే చెల్లుబాటు అయ్యే వీసాలు కలిగినవారు, గ్రీన్కార్డు హోల్డర్స్, దౌత్యవేత్తలు, క్రీడాకారులు వంటి కొన్ని ప్రత్యేక వీసా కేటగిరీలకు చెందినవారు, అమెరికా జాతీయ ప్రయోజనాలకు ఉపయోగపడతారని భావించిన వ్యక్తులకు మినహాయింపులు ఉంటాయని తెలిపింది. ఇవి జనవరి 1 నుంచి అమల్లోకి వస్తాయని ఓ ప్రకటనలో పేర్కొంది.అమెరికా ప్రవేశ ప్రమాణాలు, వలస విధానాలను మరింత కఠినతరం చేయడంలో భాగంగానే ఈ చర్యలు తీసుకున్నామని ట్రంప్ సర్కార్ పేర్కొంది. అయితే విమర్శకులు మాత్రం, ఇది అన్యాయంగా అనేక దేశాల ప్రజలను అమెరికాకు దూరం చేస్తోందని ఆరోపిస్తున్నారు. ఈ నిషేధం విధించడానికి వైట్హౌస్ వివరణ ఇచ్చింది. నిషేధం విధించిన దేశాల్లో అవినీతి, నకిలీ పౌర పత్రాలు, సరైన క్రిమినల్ రికార్డుల వంటి అంశాలు అమెరికా భద్రతా తనిఖీలను బలహీనపరుస్తున్నాయని వైట్ హౌస్ వెల్లడించింది. అలాగే వీసా గడువు ముగిసిన తర్వాత కూడా స్వదేశాలకు తిరిగి వెళ్లకుండా అమెరికాలో ఉండటం, తమ పౌరులను తిరిగి తీసుకెళ్లకపోవడంలో ప్రభుత్వాలు సహకరించకపోడం వంటి కారణాలను వివరించింది.

ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనూ ఇలాంటి నిర్ణయం తీసుకున్నారు. ఇరాన్ సహా ఏడు ముస్లిం మెజారిటీ దేశాల ప్రయాణికులపై నిషేధం విధించారు. అప్పట్లో ఈ నిర్ణయాన్ని అమెరికా సుప్రీంకోర్టు కూడా సమర్థించింది. ఇక, 2023లోనూ ట్రంప్ ఈ ప్రణాళికల గురించి ప్రస్తావించారు. రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపడితే గాజా స్ట్రిప్, లిబియా, సోమాలియా, సిరియా యెమెన్ వంటి దేశాల నుంచి పౌరుల రాకపై ఆంక్షలు విధిస్తానని తెలిపారు. దేశ భద్రతకు ముప్పు అని భావించేవారిని అమెరికాలోనికి ఎన్నటికీ రానివ్వబోమని అన్నారు.

# ఇకపై ఏది ఫ్రీ కాదు

● భారత ఎగుమతులపై అమెరికా భారీ సుంకాలు ● ట్రంప్ తీరుపై పరోక్షంగా విమర్శలు చేసిన కేంద్ర ఆర్థిక మంత్రి సీతారామన్

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తరువాత వాణిజ్య ఆంక్షలు మరింత తీవ్రతరం కావడంతో భారత ఎగుమతులపై భారీ సుంకాలు విధించాడు. అలాగే, రష్యా నుంచి చమురు దిగుమతిని సాకుగా చూపించి భారత వస్తువులపై అమెరికా 50 శాతం వరకు టారిఫ్లు విధించిన విషయం తెలిసిందే. ఈ తాజా పరిస్థితిపై ఇండియా ఎకనామిక్ కాన్క్లేవ్ 2025లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. ప్రపంచ వాణిజ్య వ్యవస్థపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం గ్లోబల్ ట్రేడ్ ఫెయిర్ గానీ, ఫ్రీ గానీ లేదు.. టారిఫ్లు, నాన్-టారిఫ్ అడ్డంకులు ఆర్థిక సాధనాలుగా కాకుండా వ్యూహాత్మక ఆయుధాలుగా మారిపోయాయి అని పేర్కొనింది. అయితే, భారత్ ఎప్పుడూ టారిఫ్లను ఆయుధాలుగా ఉపయోగించలేదు.. దేశీయ పరిశ్రమలు, ఉపాధిని కాపాడటమే మా లక్ష్యం అని నిర్మలా సీతారామన్ స్పష్టం చేసింది.




# జిల్లా కలెక్టర్లే ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లు

- అమరావతిలో జిల్లా కలెక్టర్ల సదస్సు
- చేసే పనిలో బాధ్యత, జవాబుదారీతనం ఉండాలన్న సీఎం

అమరావతి, డిసెంబర్ 17: జిల్లాల కలెక్టర్లు ప్రభుత్వానికి అంబాసిడర్లుగా పనిచేయాలని, ప్రభుత్వంపై సానుకూలత రావాలంటే అధికారులదే కీలకపాత్రగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు ఏపీ గురించే చర్చించుకునేలా... ప్రభుత్వంపై ప్రజలకున్న విశ్వసనీయత కొనసాగించేలా చూడాలని అధికారులకు మార్గదర్శనం చేశారు. పొలిటికల్ గవర్నెన్సు అనేది కీలకమని... కలెక్టర్లు తమ ప్రతిభ ద్వారా కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా చూడాలని సీఎం చెప్పారు. ప్రతీ నిమిషం తనని తాను మరింత ఉన్నతంగా తీర్చిద్దుకుంటున్నాని అధికారులకు ముఖ్యమంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్ లో ఇక నుంచి స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ ఉండాలని ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తరహా విధానాన్నే పరిపాలనలోనూ తెస్తున్నట్టు సీఎం ప్రకటించారు. రాష్ట్ర సచివాలయంలో రెండు రోజుల పాటు జరుగుతున్న 5వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో బుధవారం వివిధ అంశాలపై సీఎం జిల్లా కలెక్టర్లకు సూచనలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్లు, అధికారుల పనితీరును స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సే కొలమానంగా తీసుకుంటామని స్పష్టం చేశారు. కొన్ని జిల్లాలు అనుసరించే బెస్ట్ ప్రాక్టీసెస్ మిగతా జిల్లాల్లోనూ అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కొన్ని అంశాల్లో ప్రజాప్రతినిధుల సేవలను కూడా వినియోగించుకోవాలని సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరైనా నిత్య విద్యార్థిగానే ఉండాలని, నిరంతరం వివిధ అంశాలను తెలుసుకుంటూ అభివృద్ధిలో భాగస్వామి కావాలని చెప్పారు. కలెక్టర్ల సదస్సులో చర్చలు మొక్కుబడిగా సాగకుండా... అర్థవంతమైన సమీక్షలు, చర్చలు జరపాలన్నారు. ప్రజల్లో సంతృప్తిని పెంచేలా పౌరసేవలను అందించాలని కలెక్టర్లను కోరారు.

**ఫిర్యాదులన్నింటికీ పరిష్కారం చూపాలి**

ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'ప్రజా పాలనలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు వీలుగా ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నాం. ప్రజల నుంచి వచ్చిన గ్రీవెన్సులను కూడా వేగంగా పరిష్కరించి పారదర్శకంగా ఆన్‌లైన్‌లో ఉంచండి. లిటిగేషన్లపై ప్రజల్లో చైతన్యం పెంచి వాటిని పరిష్కరించుకునేలా అవగాహన పెంచుదాం. నీటి సమస్యలు, మద్ధతు ధరలు లేకపోవటం, భూ వివాదాలు, విద్యుత్ బిల్లులు ఎక్కువ రావటం లాంటి సమస్యలు కూడా గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా పెద్దఎత్తున వచ్చాయి. ఇప్పుడు మనం నీటి భద్రత తెచ్చాం, రైతులకు మెరుగైన ధరలు దక్కేలా చూస్తున్నాం. విద్యుత్ ఛార్జీలు పెంచకపోగా... తగ్గించాం. వ్యవస్థలో ఉండే లోపాలను అడ్డుగా పెట్టుకుని కొందరు పనిచేయకుండా తప్పించుకుంటున్నారు. రెవన్యూ శాఖలో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. ఫైళ్లను పరిష్కరించుకుండా తమ వద్ద నుంచి వేరే వారికి పంపించేస్తున్నారు. ఇకపై ఫిర్యాదులన్నింటికీ పరిష్కారం చూపాలి. డేటా డ్రివెన్ గవర్నెన్స్ ద్వారా నిర్ణయాలు తీసుకోవాలి. ప్రతీ శాఖ ఆన్‌లైన్ ద్వారా ఫైళ్లు నడపాలి సేవలు అందించాలి. చేసిన పనిని సామాజిక మాధ్యమాల్లో అందరూ గొప్పగా చెప్పుకునే స్థాయిలో మన చర్యలు ఉండాలి.' అని అన్నారు.

**పరిపాలనలో పవన్, లోకేష్ భేష్**

ఇళ్లు లేని పేదలు, రైతులు, మహిళలు, చిన్నారులు, యువత ఇలా అన్ని వర్గాలకు మంచి చేయడం ద్వారా ప్రజల్లో సానుకూలత వస్తుందని ముఖ్యమంత్రి సూచించారు. జీఎస్డీపీ, కేపీఐ, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించేలా చర్చించాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాల ద్వారా ఫలితాలు ఎలా వస్తున్నాయన్నదే ముఖ్యమని, మనం చక్కగా ప్రజలకు సేవలందిస్తున్నాం... కానీ మరింత సమర్థవంతంగా పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. లోటుపాట్లను సవరించుకుంటేనే ప్రజల్లో సంతృప్తి వస్తుందన్నారు. 5,757 మందికి కానిస్టేబుళుగా నియామక పత్రాలు ఇవ్వడం చాలా సంతోషమనిపించిందని సీఎం అన్నారు. నియామకపత్రం తీసుకున్న ఓ కానిస్టేబుల్ తన ఊరికి రోడ్డు లేదని ఉప ముఖ్యమంత్రికి సమాచారం అందిస్తే... అదే వేదిక నుంచి ఆ రోడ్డుకు రూ. 3.90 కోట్లు మంజూరు చేయించామన్నారు. ఉప ముఖ్యమంత్రి వేరే రంగం నుంచి వచ్చినా... పరిపాలనలో చక్కటి పనితీరు కనబరుస్తున్నారని, మంత్రి లోకేష్ గూగుల్ డేటా సెంటర్ విశాఖకు తీసుకువచ్చారని ప్రశంసించారు. గత పాలకుల నిర్వాకం వల్ల నిర్వీర్యం అయిపోయిన కేంద్ర ప్రాయోజిత పథకాలన్నీ పునరుద్ధరించామని చెప్పారు.

**సూపర్ సిక్స్... సూపర్ సక్సెస్**

'సూపర్ సిక్స్‌ను సూపర్ సక్సెస్ చేశాం. పేదలకు ఆర్ధికంగా అండగా ఉండేందుకే సూపర్ సిక్స్ పథకాలను తీసుకొచ్చాం. సామాజిక భద్రత పెన్షన్లను మొదటి తేదీనే అందిస్తున్నాం. తల్లికి వందనం ద్వారా ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు రెండు విడతల్లో ఒక్కో రైతుకు రూ.14 వేలు ఇచ్చాం. దీపం-2.0, స్త్రీశక్తి, మెగా డీఎస్సీ, కానిస్టేబుల్ ఉద్యోగాలు కూడా భర్తీ చేశాం. డ్వాక్రా, మెప్మాను ఇంటిగ్రేట్ చేస్తున్నాం. పెద్దఎత్తున గృహ నిర్మాణాలు చేపడుతున్నాం... అందరికీ ఇళ్లు అందేలా చేస్తున్నాం. పీ4 ద్వారా పేదలకు చేయూత అందించటమే లక్ష్యం. ప్రివెంటివ్, క్యురేటివ్, కాస్ట్ ఎఫెక్టివ్ మేనేజ్మెంట్ ద్వారా వైద్యారోగ్యాన్ని ప్రజలకు అందించాలి.' అని ముఖ్యమంత్రి అన్నారు.

**వేగంగా అనుమతులు మన లక్ష్యం :** విశాఖలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో రూ.13.26 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, అలాగే ఇప్పటివరకు రూ. 8.29 లక్షల కోట్ల పెట్టుబడులను ఎస్ఐపీబీ ద్వారా ఆమోదించామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ పెట్టుబడులతో 23 లక్షలకు పైగా ఉద్యోగాలు రాష్ట్రానికి వస్తాయని చెప్పారు. స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, గ్రీన్ హైడ్రోజన్ సిటీల ద్వారా పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని అన్నారు. వచ్చిన పెట్టుబడులకు అనుమతులు, భూ కేటాయింపుల విషయంలో కలెక్టర్లు కూడా వేగంగా స్పందించాలని సీఎం సూచించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానానికి వచ్చామని... పెట్టుబడులు పెట్టేవారికి అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అన్నిరంగాల్లోనూ లక్ష్యాలకు అనుగుణంగా కార్యాచరణ అమలైతే జీఎస్డీపీలో 15 శాతం వృద్ధి సాధ్యమేనని సీఎం స్పష్టం చేశారు. నీటి భద్రత, ఉద్యోగాల కల్పన, అగ్రిటెక్ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఈ వృద్ధిని సులభంగా సాధించవచ్చున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి సుస్థిరమైన పాలన అందిస్తున్నారని, ఇప్పుడు ప్రపంచం అంతా భారత్ గురించి ఆలోచన చేయకుండా ముందుకు వెళ్లటం లేదని సీఎం తెలిపారు. నాలెడ్జ్ ఎకానమీకి వెన్నుముక ఐటీ రంగమని... ఇందుకు అవసరమైన ఐటీ నిపుణులకు రాష్ట్రంలో లోటు లేదన్నారు.



**పీపీపీలో నిర్మిస్తే ప్రైవేట్ పరం కాదు**

జిల్లాల కలెక్టర్ల సమావేశంలో పీపీపీ పద్ధతిలో మెడికల్ కాలేజీల నిర్మాణంపై సీఎం స్పష్టత ఇచ్చారు. పీపీపీ ద్వారా వైద్య సేవలు మరింత మెరగవుతాయని అన్నారు. వైద్య కళాశాలలు ప్రైవేటు పరం చేసేశారని కొందరు మాట్లాడుతున్నారని... అయితే పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం చేపడుతున్నా... అవి ప్రభుత్వ కళాశాలల పేరుతోనే నడుస్తాయని చెప్పారు. మెడికల్ కాలేజీల నిబంధనలు కూడా రాష్ట్ర ప్రభుత్వమే నిర్దేశిస్తుందని స్పష్టం చేశారు. 70 శాతం మందికి ఎన్టీఆర్ వైద్య సేవలు ఆయా కళాశాలల్లోనే అందుతున్నాయని, సీట్లు కూడా పెరిగినట్టు వివరించారు. రూ.500 కోట్లతో రుషికొండ ప్యాలెస్ నిర్మించి డబ్బులు వృధా చేశారని, అవే డబ్బులతో రెండు మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తయి ఉండేదని చెప్పారు. రుషికొండ ప్యాలెస్ నిర్వహణ ఇప్పుడు ప్రభుత్వానికి భారంగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా పీపీపీ కింద ప్రాజెక్టులు చేపడుతోందని అన్నారు. రోడ్లను పీపీపీ ద్వారానే నిర్మిస్తున్నారని... అలాగని అది ప్రైవేటు వ్యక్తులది అయిపోతుందా అని సీఎం ప్రశ్నించారు. విమర్శలు చేస్తే భయపడేది లేదని, వాస్తవాలన్నీ ప్రజలకు తెలియ చేయాలన్నారు. గత ప్రభుత్వంలో చేసిన తప్పులు చాలా ఉన్నాయని, జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉండేవారని సీఎం అన్నారు. 13, 14 శాతం మేర అత్యధిక వడ్డీలతో అప్పులు తెచ్చి సమస్యలు సృష్టించారని, అనాలోచిత విధానాలతో అనవసరపు ఖర్చు పెరిగిందన్నారు. ఇప్పుడు స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికతో అప్పులు రీ-షెడ్యూలు చేస్తున్నామని సీఎం అన్నారు. చివరికి గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా వచ్చిన 70 శాతం ధ్వంసమైన రోడ్లను కూటమి ప్రభుత్వంలో మరమ్మతులు చేసి, కొత్తగా రోడ్లు వేస్తున్నామని సీఎం వెల్లడించారు.



# పీపీపీ విధానంలోనే ప్రభుత్వ వైద్య కళాశాలలు నిర్మిస్తున్నాం



- ప్రభుత్వమే నిబంధనలు పెడుతుంది... ప్రభుత్వమే నిర్దేశిస్తుంది
- పీపీపీ పద్ధతిన రోడ్ల నిర్మాణం చేపడితే... ప్రైవేట్ రోడ్లు అవుతాయా?
- విమర్శలు చేస్తే భయపడం.. ప్రజలకు వాస్తవాలు చెబుతాం
- 5వ కలెక్టర్ల కాన్ఫరెన్సులో సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు

అమరావతి, డిసెంబర్ 17 : పీపీపీ పద్ధతిన నిర్మిస్తున్న మెడికల్ కాలేజీలపై జరుగుతున్న దుష్ప్రచారంపై సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టత ఇచ్చారు. పీపీపీ పద్ధతిలో మెడికల్ కాలేజీలను నిర్మిస్తున్నా... అవి ప్రభుత్వ కాలేజీల పేరుతోనే నడుస్తాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. బుధవారం 5వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు మెడికల్ కాలేజీల నిర్మాణంపై స్పందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."పీపీపీ ద్వారా మెరుగ్గా సేవలు అందుతాయి. వైద్య కళాశాలలు ప్రైవేటు పరం చేసేశారని కొందరు మాట్లాడుతున్నారు. పీపీపీ పద్ధతిలో మెడికల్ కాలేజీలు నిర్మాణం చేపడుతున్నా... అవి ప్రభుత్వ కళాశాలల పేరుతోనే నడుస్తాయి. మెడికల్ కాలేజీల నిబంధనలు కూడా రాష్ట్ర ప్రభుత్వమే నిర్దేశిస్తుంది. 70 శాతం మందికి ఎన్టీఆర్ వైద్య సేవలు ఆయా కళాశాలల్లో అందుతాయి, సీట్లు కూడా పెరుతాయి. రూ.500 కోట్లతో రుషికొండ ప్యాలెస్ నిర్మించి డబ్బులు వృధా చేశారు. ఆ డబ్బు ఉంటే రెండు మెడికల్ కాలేజీలను నిర్మించుకునేవాళ్లం. రుషికొండ ప్యాలెస్ ఇప్పుడు ఓ వైట్ ఎలిఫెంట్‌గా మారింది. కేంద్ర ప్రభుత్వం కూడా పీపీపీ కింద ప్రాజెక్టులు చేపడుతోంది. విమర్శలు చేస్తే భయపడేది లేదు. వాస్తవాలన్నీ ప్రజలకు తెలియాలి. రోడ్లను పీపీపీ ద్వారానే నిర్మిస్తున్నారు. కానీ అవి ప్రైవేటు వ్యక్తులది అయిపోతాయా?"అని చంద్రబాబు ప్రశ్నించారు.

# కూటమి ప్రభుత్వ లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్లాలి

- గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం ప్రాధాన్యంగా తీసుకున్నా
- పంచాయతీరాజ్ సిబ్బంది శిక్షణలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచాం
- కలెక్టర్ల చొరవతో పల్లె పండుగ 1.0ను నిర్దేశిత గడువులోగా పూర్తి చేశాం
- 5వ కలెక్టర్ల సదస్సులో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జిల్లా కలెక్టర్లు నిబద్ధతతో పని చేస్తూ కూటమి ప్రభుత్వ లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్లాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు దిశా నిర్దేశం చేశారు. గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం ప్రాధాన్యంగా తీసుకున్నామనీ, అడవి తల్లి బాట పేరుతో చేపట్టిన ఈ ప్రాజెక్టును సంబంధిత జిల్లాల కలెక్టర్లు సమర్ధంగా అమలు చేస్తున్నారన్నారు. బుధవారం ఉదయం రాష్ట్ర సచివాలయంలో5వ కలెక్టర్ల సదస్సులో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, మంత్రివర్గ సహచరులు, ఉన్నతాధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "రాష్ట్ర అభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు అందిస్తున్న కలెక్టర్లకు అభినందనలు. భవిష్యత్తులోనూ కూటమి ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా సేవలందించాలి. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో పల్లె పండగ 1.0 పనులను గడువులోపు పూర్తి చేయగలిగామన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నరేగా నిధులతో గత ఏడాది చేపట్టిన పల్లె పండుగ 1.0 ద్వారా గ్రామాల్లో 4 వేల కిలోమీటర్ల మేర సిమెంటు రోడ్లు నిర్ణీత సమయానికి పూర్తి చేయగలిగాం. రైతులకి అండగా 22,500 మినీ గోకులాలు, 15 వేల నీటి తొట్టెలు, 1.2 లక్షల ఫామ్ పాండ్స్ నిర్మించాం. సకాలంలో పనులు పూర్తి చేయగలిగాము. 2025 %-% 2026 ఆర్ధిక సంవత్సరానికి 41.12 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించాం. మొత్తం 15.95 కోట్ల పని దినాల ద్వారా రూ. 4,330 కోట్ల వేతనాల రూపంలో చెల్లించాం. మెటీరియల్ కాంపోనెంట్ కింద మరో రూ. 1,056.85 కోట్లు బిల్లుల రూపంలో చెల్లించాం. ఇది గ్రామీణ ప్రజలకు ఆర్ధిక చేయూతను ఇచ్చింది.

**స్వచ్ఛ రథం సత్ఫలితాలనిస్తోంది :** గ్రామ పంచాయతీల స్వయం ఆదాయార్జన మార్గాలపై కూడా దృష్టి సారిస్తాం. టాక్స్, నాన్ టాక్స్ అసైన్మెంట్లు డిజిటలైజ్ చేసే కార్యక్రమంపై జిల్లా అధికార యంత్రాంగం దృష్టిపెట్టాలి. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ (%=+టూా%) శిక్షణ కార్యక్రమాల్లో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచాం. ఉద్యోగుల సామర్థ్యం పెంపుకి ఈ శిక్షణా తరగతులు ఎంతగానో తోడ్పడ్డాయి. గ్రామ స్థాయిలో ఎప్పటికప్పుడు పాలనా సామర్థ్యాల పెంపు కోసం కలెక్టర్లు కృషి చేయాలి. జూన్ నెలలో తీసుకువచ్చిన స్వచ్ఛ రథం కార్యక్రమం సత్ఫలితాలనిస్తోంది. జూన్ లో ఒక యూనిట్ తో ప్రారంభించగా నేటికి ఆ సంఖ్య 25కి చేరింది. పీఎం జన్మన్ పథకం, నరేగా సాయంతో మారుమూల గిరిజన గ్రామాలకు రహదారులు నిర్మించే కార్యక్రమాన్ని చేపట్టాం. రహదారుల నిర్మాణానికి అవసరం అయిన అటవీ అనుమతుల వ్యవహారంలో పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ 9కి 9 అనుమతులు పూర్తి చేసి 100 శాతం స్ట్రయిక్ సాధించారు. అల్లూరి జిల్లా కలెక్టర్ 88కి 79 పనులకు అనుమతులు క్లియర్ చేశారు. అడవి తల్లి బాట పనులపై కలెక్టర్లు శ్రద్ధ చూపుతున్నారనడానికి ఇది నిదర్శనం. మరింత ఉత్సాహంగా పని చేస్తూ నిబద్దతతో ప్రజలకు సేవలు అందించాలి" అన్నారు.




# సంక్రాంతి నాటికి 21 లక్షల పాస్ పుస్తకాల పంపిణీ



- కలెక్టర్లకు ప్రయివేట్ భూముల అక్రమ రిజిస్ట్రేషన్ల రద్దు అధికారం
- రెవెన్యూ సమస్యల పరిష్కారాని జేసీలు అధిక సమయమివ్వాలి
- ప్రతి రోజూ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించాలి
- కలెక్టర్ల సదస్సులో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

అమరావతి: రీ సర్వే చేసిన గ్రామాల్లో వచ్చే సంక్రాంతికి 21 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తామని ఏపీ రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రీ సర్వే 2.0ను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నామని, అయితే రెండు లక్షల వరకు ఉన్న జాయింట్ ఎల్పీఎంలను సబ్ డివిజన్ చేయించుకునేలా రైతులను, భూయజమానులను చైతన్య వంతులను చేయాలని కలెక్టర్లను కోరారు. బుధవారం సచివాలయంలో ప్రారంభమైన కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో మంత్రి అనగాని సత్యప్రసాద్ స్వాగతోపన్యాసం చేశారు. ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల ద్వారా వస్తున్న ఫిర్యాదులను వెనువెంటనే పరిష్కరించాలని అన్నారు. ఫిర్యాదులు ఒక్క సోమవారం రోజు మాత్రమే సేకరించే విధంగా కాకుండా ప్రతిరోజూ ప్రజల నుండి తీసుకునేలా ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి జాయింట్ కలెక్టర్లు పూర్తి బాధ్యత తీసుకోవాలని, వారు ఎక్కువ సమయం కేటాయించాలని చెప్పారు. భూముల రీ క్లాసిఫికేషన్ పై దాదాపు లక్ష ఫిర్యాదులు వచ్చాయని, వాటన్నింటినీ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

ఇటీవల కాలంలో రెవెన్యూ వ్యవస్థలో చాలా సంస్కరణలు తీసుకొచ్చామని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వ భూములు అక్రమ రిజిస్ట్రేషన్ జరిగితే కలెక్టర్లకు వాటిని రద్దు చేసే అధికారం ఇచ్చామని, ప్రయివేట్ భూముల అక్రమ రిజిస్ట్రేషన్లను రద్ద చేసే అధికారం కూడా కలెక్టర్లకు ఇస్తూ త్వరలో మార్గదర్శకాలు విడుదల చేస్తామని చెప్పారు. రాష్ట్ర ఆదాయం పెంపుదల కోసం వివిధ కంపెనీలకు, ప్రాజెక్టులకు ఇచ్చిన భూముల వినియోగం ఎలాఉందో కలెక్టర్లంతా క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

గత 18 నెలల కాలంలో 20 లక్షల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులను ఆకర్షించడం ఒక చరిత్ర అని, అది కూటమి ప్రభుత్వం సమిష్టి నాయకత్వంతోనే సాధ్యమైందని అన్నారు. ఈ పెట్టుబడులను వెనువెంటనే గ్రౌండ్ చేయించి మన యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు అందరూ ఒక టీమ్‌గా కష్టపడాల్సి ఉందన్నారు.

ప్రతీ ఇంటికీ సంపద, సంక్షేమం చేరాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలంతా ప్రభుత్వం అంటే కలెక్టర్లే అనుకుంటారని, అందుకే అత్యంత జాగ్రత్తగా పాలన అందించాలన్నారు. కొందరు నేతలు దొంగతనాల్ని కూడా సమర్థిస్తున్నారని, అలాంటి వారి పట్ల ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

## మహిళా క్రికెటర్ శ్రీచరణికి భారీ నగదు ప్రోత్సాహకం




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మహిళా క్రికెటర్ శ్రీచరణికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున నగదు ప్రోత్సాహకంగా రూ.2.5 కోట్ల చెక్ ను రాష్ట్ర మంత్రి నారా లోకేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొని శ్రీచరణిని అభినందించారు. క్రీడల్లో మహిళలు మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ, ప్రభుత్వం ఎల్లప్పుడూ క్రీడాకారులకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాప్ చైర్మన్ రవినాయుడు, ఎండి భరణి, స్పెషల్ సిఎస్ అజయ్ జైన్ పాల్గొన్నారు.

## సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజి, హైడ్రోజన్, రూఫ్ టాఫ్ సోలార్‌లకు 102 ప్రాజెక్టు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సిఐఐ సదస్సుకు ముందు ఇంధన శాఖకు సోలార్, విండ్,పంప్డ్ స్టోరేజి,హైడ్రోజన్,రూఫ్ టాఫ్ సోలార్ ఇంధన ప్రాజెక్టులకు సంబంధించి 102 ప్రాజెక్టు మంజూరు అయ్యాయియని విజయానంద్ వివరించారు. వాటిలో ఇప్పటికే 21 ప్రాజెక్టుగ్రౌండ్ కాగా మరో 16 ప్రాజెక్టులకు భూమి కేటాయింపు పూర్తయిందని చెప్పారు. మరో 45 ప్రాజెక్టులకు భూసేకరణ ప్రోసెస్ లో ఉందన్నారు. మిగతా 20 ప్రాజెక్టుడిపిఆర్,పీజిబిలిటీ స్టడీ దశలో ఉన్నట్టు సిఎస్ పేర్కొన్నారు. మొత్తం ప్రాజెక్టుల వి6 లక్షల 4వేల కోట్ల రూపాయలని అన్నారు.వాటిలో 18వేల 394 మెగావాట్ల విండ్,31వేల 944 మెగావాట్ల సోలార్ విద్యుత్,మరో 36వేల 210 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ కు సంబంధించిన ప్రాజెక్టుఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులకు మొత్తం 6 లక్షల 85వేల ఎకరాల భూమి కావాల్సి ఉండగా దానిలో లక్షా 47వేల 339 ఎకరారెవెన్యూ భూమి కావాల్సి ఉండగా ఇప్పటికే 38వేల ఎకరాలను కేటాయించారని మిగతా భూమిని కేటాయించాల్సి ఉంటుందని చెప్పారు.మిగతా కావాల్సిన భూమిని లీజు ప్రాతిపదికన నెడ్క్యాప్ ద్వారా తీసుకోవాల్సి ఉందని అన్నారు. కాగా ఇటీవల విశాఖపట్నంలో జరిగిన భాగస్వామ్య సదస్సులో ఇంధన శాఖకు సంబంధించి 50 ప్రాజెక్టులకు అవగాహనా ఒప్పందాచేసుకోవడం జరిగిందని విజయానంద్ పేర్కొన్నారు.ఈఎంఓయుల మొత్తం వి4 లక్షల 54 వేల కోట్ల రూపాయకాగా 2 లక్షల 48 వేల మందికి ఉపాధి అవకాశాలభిస్తాయని తెలిపారు.ఈప్రాజెక్టులన్నీ 45 రోజుల్లోగా గ్రౌండింగ్ చేయాలని ముఖ్యమంత్రి వర్యుఆదేశాజారీ చేశారని కావున జిల్లా కలెక్టర్లు తగిన చర్యతీసుకోవాలని సిఎస్ ఆదేశించారు.వివరించారు.వాటిలో ఇప్పటికే 21 ప్రాజెక్టుగ్రౌండ్ కాగా మరో 16 ప్రాజెక్టులకు భూమి కేటాయింపు పూర్తయిందని చెప్పారు.మరో 45 ప్రాజెక్టులకు భూసేకరణ ప్రోసెస్ లో ఉందన్నారు.మిగతా 20 ప్రాజెక్టుడిపిఆర్,పీజిబిలిటీ స్టడీ దశలో ఉన్నట్టు సిఎస్ పేర్కొన్నారు.మొత్తం ప్రాజెక్టుల వి6 లక్షల 4వేల కోట్ల రూపాయలని అన్నారు.వాటిలో 18వేల 394 మెగావాట్ల విండ్,31వేల 944 మెగావాట్ల సోలార్ విద్యుత్,మరో 36వేల 210 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ కు సంబంధించిన ప్రాజెక్టుఉన్నాయని తెలిపారు.

## భక్తులకు మరింత మెరుగైన సేవలు

- అందుబాటులో ఏపీ టెంపుల్స్ మొబైల్ యాప్
- యాప్ ద్వారా దర్శనం, ఆర్జిత టికెట్లు, గదుల బుకింగ్ సదుపాయం
- మనమిత్ర వాట్సప్ 95523 00009 ద్వారా కూడా దర్శనం, ఆర్జిత సేవలు పొందే అవకాశం



అమరావతి : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రముఖ ఆలయాల్లో భక్తులకు మరింత సులభమైన సేవలను అందించేందుకు ప్రభుత్వం ఇప్పటికే ఆన్లైన్ సేవలను ప్రారంభించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా భక్తులకు దర్శనం, ఆర్జిత సేవలు, వసతి గదులను సులభంగా బుకింగ్ చేసుకోవడానికి రాష్ట్ర దేవాదాయ శాఖ ఏపీ టెంపుల్స్ మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టిందని శ్రీశైల దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావు తెలిపారు. నేడు(బుధవారం) శ్రీశైలంలోని దేవస్థానం పరిపాలనా భవనంలో ఆన్‌లైన్ విధానంపై ఆయా విభాగాల అధికారులతో ఈవో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, ఏపీ టెంపుల్స్ మొబైల్ యాప్ పై శ్రీశైలం క్షేత్రంలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఏపీ టెంపుల్స్ మొబైల్ యాప్ ద్వారా దర్శనం, ఆర్జిత సేవా టికెట్, వసతి గదులను బుకింగ్ చేసుకుని శ్రీశైలం యాత్రకు రావొచ్చని చెప్పారు. ఏపీ టెంపుల్స్ మొబైల్ యాప్ ద్వారా ప్రసాదం టికెట్లు కొనుగోలు చేయడంతోపాటు విరాళాలు కూడా ఇవ్వవచ్చున్నారు. దేవస్థానం ఉద్యోగులు ఏపీ టెంపుల్స్ మొబైల్ యాప్ పై తమవంతుగా ప్రచారం చేసి భక్తుల్లో అవగాహన కల్పించాలన్నారు.

ఎక్కడి నుంచైనా సేవలు : మరోవైపు కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో సేవ, ఆర్జిత సేవ, దర్శనం, వసతి, ప్రసాదం టికెట్లు ఎక్కడి నుంచైనా పొందే సౌలభ్యం తీసుకొచ్చారు. అధికారులు నూతన వెబ్‌సైట్, వాట్సప్‌ను రూపొందించారు. వీటి ద్వారా ఆరచేతిలో టికెట్లు పొందే అవకాశం కల్పించారు.

## ఎట్టకేలకు పూర్తిగా కొలువైన సమాచార కమిషన్

అమరావతి : కేంద్ర ప్రధాన సమాచార కమిషనర్‌గా మాజీ ఐఏఎస్ అధికారి రాజ్‌కుమార్ గోయల్ ప్రమాణస్వీకారం చేశారు. ఆయనతో ప్రమాణం చేయించారు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము. రాష్ట్రపతి భవన్లో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ సహా పలువురు హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కమిటీ రాజ్‌కుమార్ గోయల్ పేరును ప్రతిపాదించింది. దాదాపు మూడు నెలలు ఖాళీగా ఉన్న ఈ ముఖ్యమైన రాజ్యాంగ సంస్థ ఇప్పుడు కొత్త అధిపతిని నియమించింది. రాజ్ కుమార్ గోయల్ నియామకం కేంద్ర సమాచార కమిషన్‌ను తిరిగి ఉత్తేజపరుస్తుందని భావిస్తున్నారు. ఈ నియామకాలలో తెలుగు మహిళ కూడా కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించడం గమనార్హం. రాజ్‌కుమార్ గోయల్ 1990 బ్యాచ్ అరుణాచల్ ప్రదేశ్-గోవా-మిజోరం-కేంద్రపాలిత ప్రాంతాల (ఏజీఎంయూటీ) క్యాడర్‌కు చెందిన ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఏఎస్) అధికారి. ఆయన ఆగస్టు 31న కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖలోని న్యాయ విభాగ కార్యదర్శిగా పదవీ విరమణ చేశారు. హోం శాఖలో కార్యదర్శి (సరిహద్దు నిర్వహణ)గా కూడా పనిచేశారు. కేంద్రంతో పాటు జమ్మూ కశ్మీర్లోనూ కీలక పదవులను నిర్వహించారు. కాగా, 1990 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి రాజ్ కుమార్ గోయల్ ఇటీవలే కేంద్ర ప్రభుత్వంలో న్యాయ శాఖ కార్యదర్శిగా సమాచార కమిషన్ పూర్తి స్థాయి సామర్థ్యంతో పని చేయనుంది.

సూర్య
8
suryaeditpage@gmail.com



# కలర్స్

LIFE IS A RAINBOW

# ఎట్టకేలకు పూర్తిగా కొలువైన సమాచార కమిషన్

## ప్రధాన కమిషనర్‌గా రాజ్‌కుమార్ గోయల్ ప్రమాణ స్వీకారం

## కమిషన్‌లో ముగ్గురు మహిళలకు చోటు

## ఏపికి చెందిన సుధారాణికి అవకాశం



**కేంద్ర ప్రధాన సమాచార కమిషనర్‌గా మాజీ ఐఏఎస్ అధికారి రాజ్‌కుమార్ గోయల్ తో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రమాణస్వీకారం చేయించారు రాష్ట్రపతి భవన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ సహా పలువురు హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కమిటీ రాజ్‌కుమార్ గోయల్ పేరును ప్రతిపాదించింది. దాదాపు మూడు నెలలు ఖాళీగా ఉన్న ఈ ముఖ్యమైన రాజ్యాంగ సంస్థ ఇప్పుడు కొత్త అధిపతిగా రాజ్ కుమార్ గోయల్ నియామకం కేంద్ర సమాచార కమిషన్‌ను తిరిగి ఉత్తేజపరుస్తుందని భావిస్తున్నారు. ఈ నియామకాలలో తెలుగు మహిళ కూడా కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించడం విశేషం. మరిన్ని వివరాలలోకి వెళితే...**

సుమారు 9 ఏళ్ల తర్వాత కేంద్ర సమాచార కమిషన్ పూర్తి స్థాయి సామర్థ్యంతో పని చేయనుంది. గత సెప్టెంబర్‌లో హీరాలాల్ సమరియా పదవీ కాలం ముగియడంతో సీఐసీ పోస్టు ఖాళీ అయింది. అదనంగా 8 మంది కొత్త సమాచార కమిషనర్లు కూడా నియమితులయ్యారు,

**సమాచార కమిషనర్లు**
- జయ వర్మ సిన్హా
- స్వాగత్ దాస్
- సంజీవ్ కుమార్ జిందాల్
- సురేంద్ర సింగ్ మీనా
- కుష్వంత్ సింగ్ సేథి
- పీఆర్ రమేశ్
- అశుతోష్ చతుర్వేది
- సుధారాణి రేలంగి

### ఎవరీ రాజ్‌కుమార్ గోయల్

రాజ్‌కుమార్ గోయల్ 1990 బ్యాచ్ అరుణాచల్ ప్రదేశ్-గోవా-మిజోరం-కేంద్రపాలిత ప్రాంతాల (ఏజీఎంయూటీ) క్యాడర్‌కు చెందిన ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఏఎస్) అధికారి. ఆయన ఆగస్టు 31న కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖలోని న్యాయ విభాగ కార్యదర్శిగా పదవీ విరమణ చేశారు. హోం శాఖలో కార్యదర్శి (సరిహద్దు నిర్వహణ) గా కూడా పనిచేశారు. కేంద్రంతో పాటు జమ్మూ కశ్మీర్లోనూ కీలక పదవులను నిర్వహించారు. కాగా, 1990 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి రాజ్ కుమార్ గోయల్ ఇటీవలే కేంద్ర ప్రభుత్వంలో న్యాయ శాఖ కార్యదర్శిగా పదవీ విర . ఈ నియామకంతో

### సీఐసీ సభ్యులు వీరే

కేంద్ర సమాచార కమిషన్‌కు ఒక సీఐసీ నేతృత్వం వహిస్తారు. గరిష్టంగా 10 మంది సమాచార కమిషనర్లు ఉంటారు. ప్రస్తుతం ఆనంది రామలిం గం, వినోద్ కుమార్ తివారీ సమాచార కమిషనర్లుగా ఉన్నారు. దీంతో మిగిలిన ఖాళీలకు మాజీ రైల్వే బోర్డు చీఫ్ జయ వర్మ సిన్హా, ఇంటెలిజెన్స్ బ్యూరో, హోం మంత్రిత్వ శాఖ, కేబినెట్ సెక్రటేరియట్‌లో కీలక పదవులు నిర్వహించిన మాజీ ఐపీఎస్ అధికారి స్వాగత్ దాస్, మాజీ సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీస్ (సీఎస్ఎస్) అధికారి సంజీవ్ కుమార్ జిందాల్, మాజీ ఐఏఎస్ అధికారి సురేంద్ర సింగ్ మీనా, మాజీ ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ అధికారి ఖుష్వంత్ సింగ్ సేథీను సమాచార కమిషనర్లుగా నియమించాలని కమిటీ సిఫార్సు చేసింది. సీనియర్ జర్నలిస్టులు పీఆర్ రమేష్, అశుతోష్ చతుర్వేదితో పాటు పెట్రోలియం, సహజ వాయువు నియంత్రణ బోర్డు (పీఎన్‌జీఆర్‌బీ) సభ్యురాలు (చట్టపరమైన) సుధా రాణి రేలంగిను కూడా సమాచార కమిషనర్లుగా నియమించేందుకు కమిటీ ప్రతిపాదించింది.

### సమాచార సారథుల ఎంపిక

కేంద్ర సమాచార కమిషన్ (సీఐసీ), కేంద్ర విజిలెన్స్ కమిషన్ (సీవీసీ) సారథుల ఎంపిక ప్రక్రియకు సంబంధించి లోక్‌సభ విపక్షనేత రాహుల్‌గాంధీ తన అసమ్మతి లేఖను ప్రభుత్వానికి అందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎంపిక సంఘం బుధవారం పీఎంవోలో సమావేశమైంది. ఇందులో సభ్యులుగా ఉన్న కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పాల్గొన్నారు. అయితే, ప్రధాన సమాచార కమిషనర్‌ను, 8 మంది కమిషనర్లను నియమించడంపై కమిటీ ఒక నిర్ణయానికి వచ్చినట్లు న్నుటికీ ' వీరి ఎంపికకు అనుసరించిన విధానంపై రాహుల్ అసంతృప్తి వ్యక్తంచేసి, పలు ప్రశ్నలు సంధించారు. . ప్రభుత్వం ప్రతిపాదించిన పేర్లతో విభేదిస్తున్నట్లు స్పష్టంచేశారు.

### ఎస్సీ ఎస్టీలకు ప్రాధాన్యత ఏదీ?

కేంద్ర సమాచార కమిషన్ నియామకాలపై ఇటీవల రాజకీయ దుమారం రేగిన విషయం తెలిసిందే ప్రధాని నేతృత్వంలో జరిగిన ఉన్నతస్థాయి త్రిసభ్య కమిటీ సమావేశం జరిగింది. ఈ త్రిసభ్య కమిటీలో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో పాటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సభ్యులుగా ఉంటారు. . ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు చెందిన వారికి కమిషన్‌లో తగిన ప్రాతినిధ్యం లేదంటూ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అసమ్మతి నోట్ సమర్పించారు. అయితే ఆ తర్వాత రాహుల్ వాదనను కేంద్ర ప్రభుత్వం తిప్పికొట్టింది.

### ముగ్గురు మహిళలు

తాజా నియామకాలతో కేంద్ర సమాచార కమిషన్‌లో చీఫ్‌తో సహా తొమ్మిది ఖాళీలు భర్తీ అయినట్లు లెక్క. ప్రస్తుతం కమిషన్‌లో ఆనంది రామలింగం, వినోద్ కుమార్ తివారీలు మాత్రమే కమిషనర్లుగా విధులు నిర్వర్తిసున్నారు. తాజా నియామకాలతో కమిషన్‌లో ఆనంది రామలింగంతో పాటు ముగ్గురు మహిళా కమిషనర్లు (మిగతా ఇద్దరు జయవర్మ సిన్హా, సుధారాణి) ఉండనున్నారు. ప్యానెల్‌లో ఈ సంఖ్యలో మహిళలు ఉండడం ఇటీవలి కాలంలో ఇదే తొలిసారి అని అధికార వర్గాలు తెలిపాయి. అదేవిధంగా దాదాపు తొమ్మిదేళ్ల తర్వాత కమిషన్‌లో సభ్యుల సంఖ్య పూర్తిస్థాయి బలానికి చేరనుంది. హీరాలాల్ సమరియాకు 65 ఏళ్లు నిండిన కారణంగా ఆయన ఈ ఏడాది సెప్టెంబరు 13న బాధ్యతల నుంచి వైదొలగడంతో సీఐసీ పదవి ఖాళీ అయింది. అలాగే



మిగతా ఎనిమిది పోస్టులు కూడా 2023 నవంబరు నుంచి ఖాళీగానే ఉన్నాయి.

### సీఐసీలో ప్రస్తుతం 30,838 పెండింగ్ కేసులు

సెప్టెంబర్ 13న హీరాలాల్ సమారియా పదవీకాలం ముగిసిన తర్వాత సీఐసీ పదవి ఖాళీగా ఉంది. సీఐసీలో ప్రస్తుతం 30,838 పెండింగ్ కేసులు ఉన్నాయి. 2014 నుంచి సీఐసీ పదవి చాలాసార్లు ఖాళీగా ఉంటోంది. ఈ పదవి కోసం మే నెలలో ప్రకటన జారీచేయగా 83 దరఖాస్తులు రాగా, కమిషనర్ల పోస్టులకు 161 మంది దరఖాస్తు చేసుకున్నారు.

**టి.వి.రమణమూర్తి**
**94415 67516**



# కేంద్ర సమాచార కమిషనర్ గా తెలుగు మహిళ సుధారాణి రేలంగి



ఆంధ్ర వనిత అత్యంత కీలక కేంద్ర సమాచార కమిషనర్ అయ్యారు. ఆమె పేరు సుధారాణి రేలంగి. ఏలూరు వాసి. ప్రస్తుతం పెట్రోలియం, సహజ వాయువుల రెగ్యులేటరీ బోర్డు సభ్యురాలిగా ఉన్న ఆమెను ఏకంగా కేంద్ర సమాచార కమిషనర్‌గా నియమించారు. ప్రధానమంత్రి ఆధ్వర్యంలోని నియామక కమిటీ ఆమె పేరును సిఫార్సు చేసింది.



న్యాయ రంగంలో సుదీర్ఘ అనుభవం, విస్తరించిన విశిష్ట కెరీర్, అద్వకసీ నుంచి తన ప్రయాణాన్ని ప్రారంభించి %×ూూ% కేడర్‌కు చెందిన సివిల్ సర్వీసుల్లో చేరిన సుధారాణి రేలంగి, ప్రస్తుతం పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్ రెగ్యులేటరీ బోర్డు (లో మెంబర్ (లీగల్)గా పని చేస్తున్నారు. న్యాయ మంత్రిత్వ శాఖకు చెందిన ఇండియన్ లీగల్ సర్వీస్ సీనియర్ అధికారిగా ఆమె, బోర్డు నియంత్రణ, శాసన, న్యాయ నిర్ణయ, కార్యనిర్వాహక కార్యకలాపాలకు దిశానిర్దేశం చేస్తూ, ట్రిబ్యునళ్లు, హైకోర్టు, సుప్రీంకోర్టులో జరిగే వ్యాజ్యాలు సహా అన్ని న్యాయ వ్యవహారాలను ఆమె పర్యవేక్షిస్తుంటారు.

ఈ బహుముఖ పాత్రలో, భారతదేశ చమురు, వాయు రంగం, హైడ్రోకార్బన్, ఎనర్జీ రంగాల నియంత్రణా వ్యవస్థకు న్యాయ సలహా సేవలను అందిస్తున్నారు. ఇంతకు ముందు ఆమె సీబీఐ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్‌గా, ఇండియన్ టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ లో జడ్జ్ అడ్వకేట్ జనరల్‌గా, న్యాయ శాఖ మంత్రిత్వ శాఖలో జాయింట్ సెక్రటరీ, లెజిస్లేటివ్ కౌన్సెల్‌గా సేవలందించారు. లీగల్ స్ట్రాటజీ, లిటిగేషన్, అంతర్జాతీయ న్యాయం, లీగల్ రీసెర్చ్, న్యాయ సలహా, లీగల్ రైటింగ్, ప్రభుత్వ వ్యవహారాలు, వ్యాపార కార్యక్రమాలు, లిటిగేషన్ మేనేజ్‌మెంట్, న్యాయ పరిపాలన, వివాద పరిష్కారం, క్రిమినల్ జస్టిస్, అంతర్జాతీయ సహకారం, ప్రజా విధానం వంటి విభిన్న నైపుణ్యాలను ఆమె ఈ ప్రయాణంలో సాధించారు.

శ్రీమతి రేలంగి ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్ర డిగ్రీ, సైన్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ సాధించారు. లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ అండ్ ఫైనాన్స్ నుంచి ఇంటర్నేషనల్ బిజినెస్ లా లో ఎగ్జిక్యూటివ్ ఎల్ఎల్ఎమ్ పూర్తి చేసి, తన అంతర్జాతీయ న్యాయ దృష్టిని మరింత విస్తరించారు. ఈమె స్వస్థలం ఏలూరు. పాఠశాల విద్య నుంచి డిగ్రీ వరకు ఏలూరులోని సెయింట్ థెరిసా విద్యాలయంలో చదివారు. సీఆర్ఆర్ కళాశాలలో లా డిగ్రీ పూర్తిచేశారు. లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ అండ్ ఫైనాన్స్ నుంచి ఇంటర్నేషనల్ బిజినెస్ లాలో ఎల్ఎల్ఎం చేశారు. 2003 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశారు. ఆ తర్వాత ఇండియన్ లీగల్ సర్వీస్‌కు ఎంపికయ్యారు. తెలుగువారైన ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్ 2013 నవంబరు నుంచి 2018 నవంబరు వరకు కేంద్ర సమాచార కమిషనర్‌గా సేవలందించారు. ఆ తర్వాత ఇప్పుడు సుధారాణి రేలంగి నియమితులయ్యారు. కేంద్ర సమాచార కమిషన్ ప్రధాన కమిషనర్‌గా న్యాయశాఖ మాజీ కార్యదర్శి రాజ్‌కుమార్ గోయల్ నియమితులయ్యారు. అలాగే రైల్వే బోర్డు మాజీ ఛైర్మన్ జయవర్మ సిన్హా, కేంద్ర సామాజిక న్యాయం, సాధికార శాఖ మాజీ కార్యదర్శి సురేంద్రసింగ్ మీనా, మాజీ ఐఎఫ్ఎస్ అధికారి కుశ్వంత్‌సింగ్ సేథి, మాజీ ఐపీఎస్ అధికారి స్వాగత్‌దాస్, మాజీ ఐఏఎస్ అధికారి సంజీవ్‌కుమార్ జిందల్, సీనియర్ పాత్రికేయుడు పీఆర్ రమేష్, ఆశుతోష్ చతుర్వేదిలు కమిషనర్లుగా నియమితులయ్యారు. ఇప్పటికే కమిషనర్లుగా సేవలందిస్తున్న ఆనంది రామలింగం, వినోద్‌కుమార్ తివారీతో కలిపి ఈ 9 మంది నియామకంతో కమిషన్‌లో మొత్తం 11 మంది కమిషనర్లను పూర్తిగా నియమించినట్లయింది. ఇందులో ముగ్గురు మహిళలకు చోటు దక్కింది. ఇటీవల ప్రధాన కమిషనర్‌గా పదవీ విరమణ చేసిన హీరాలాల్ సమరియా తెలంగాణ కేడర్ ఐఏఎస్ అధికారిగా పనిచేశారు.సుధారాణి రేలంగి అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా ఆమె-రెండు గోల్డ్ ఇన్సిగ్నియా అవార్డులు, ఒక సిల్వర్ ఇన్సిగ్నియా అందుకున్నారు. దేశంలోని కీలక చట్టబద్ధ హోదాల్లో పనిచేస్తూ, ఉన్నత స్థాయి నైతిక విలువలు, న్యాయ విజ్ఞతకు ప్రతీకగా నిలిచిన ఆమెను వివిధ సంస్థలు, పలువురు ప్రముఖులు అభినందించారు.

# మార్చి 26 నుంచి ఐపిఎల్ సంబరం

- 67 రోజులపాటు సందడే సందడి
- ఐపీఎల్ షెడ్యూల్పై స్పష్టత
- అబుదాబి మీటింగ్లో తేదీలు కన్ఫార్మ్!




2026 ఐపీఎల్ సీజన్కు సంబంధించిన షెడ్యూల్ దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది మార్చి 26న టోర్నీ ప్రారంభమై మే 31న ఫైనల్తో ముగుస్తుందని సమాచారం. ఈ మేరకు క్రీడా వర్గాలు పేర్కొన్నాయి. అయితే ఇవాళ వచ్చే సీజన్ కోసం ప్లేయర్ల మినీ వేలం అబుదాబీ వేదికగా జరుగుతోంది. ఈ వేలం సందర్భంగా సోమవారం సాయంత్రం ఐపీఎల్ నిర్వాహకులు సమావేశం అయ్యారు. ఈ మీటింగ్లోనే వచ్చేకు సీజన్కు సంబంధించిన తేదీలపై నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

అలాగే ఓపెనింగ్ మ్యాచ్కు బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వేదిక కానుందని తెలుస్తోంది. ఈ ఏడాది జూన్లో ఆర్సీబీ విజయోత్సవాల వేళ తొక్కిసలాట జరిగిన నేపథ్యంలో చిన్నస్వామిలో మ్యాచ్లు నిర్వహించడం నిషేధించారు. దీంతో వచ్చే ఏడాది ఆర్సీబీ హోం గ్రౌండ్ మ్యాచ్లు ఇంకో స్టేడియానికి తరలించనున్నారని వార్తలు వచ్చాయి. కానీ, చిన్నస్వామి మ్యాచ్లకు అక్కడి నుంచి తరలించేందుకు కర్ణాటక ప్రభుత్వం ఒప్పుకోవడం లేదు. అయితే అన్ని భద్రతా చర్యలతో అక్కడ మ్యాచ్లు నిర్వహించేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

ఐపీఎల్ - పీఎస్ఎల్ క్లాష్ : పాకిస్థాన్ డొమెస్టిక్ టోర్నీ పాకిస్థాన్ సూపర్ లీగ్ (%ూూా%) కూడా అదే రోజు ప్రారంభం కానుంది. పీఎస్ఎల్ టోర్నీ 2026 మార్చి 26న ప్రారంభం కానుంది. దాదాపు ఐపీఎల్ కూడా అప్పుడే ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. దీంతో మరోసారి ఐపీఎల్- పీఎల్ఎల్ ఒకే విండోలో జరిగేలా కనిపిస్తోంది. గతేడాది కూడా ఈ రెండు టోర్నీలు ఏప్రిల్- మే విండోలోనే జరిగాయి. కానీ ఇప్పుడు ఐపీఎల్ మార్చి 26 డేట్ కన్ఫార్మ్ అయితే- రెండు టోర్నీలు ఒకే రోజు షురూ అవుతాయి. ఇలా జరగడం ఇదే తొలిసారి కానుంది.

వీళ్లు దూరం : ఈసారి ఐపీఎల్ సీజన్కు పలువురు స్టార్ ప్లేయర్లు దూరం కానున్నారు. స్టార్ ఆల్రౌండర్ అండ్రీ రసెల్ ఐపీఎల్కు ఇటీవల రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇకపై అతడు కేకేఆర్ జట్టులో కోచింగ్ స్టాఫ్లో కనిపించనున్నాడు. అలాగే సౌతాఫ్రికా ప్లేయర్ ఫాఫ్ డూప్లెసిస్, ఆసీస్ స్టార్ గ్లెన్ మ్యాక్స్వెల్ ఈసారి సీజన్కు దూరం ఉంటున్నట్లు ప్రకటించారు. కారణాలు ఏంటో చెప్పలేదు. కానీ, రానున్న సీజన్లో ఆడడం లేదని ఇటీవల సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు.

మినీ వేలం : ఐపీఎల్ 2026 మినీ వేలంలోకి 369 మంది ప్లేయర్స్ అందుబాటులో ఉన్నారు. వేలం కోసం రిజిస్టర్ చేసుకున్న ప్లేయర్ల జాబితా నుంచి 1,005 మంది పేర్లను తొలగించింది బీసీసీఐ. అలాగే 35 మంది కొత్త ఆటగాళ్లకు అవకాశం కల్పించింది. మొదట బిడ్డింగ్ ప్రక్రియ బ్యాటర్లు, ఆల్ రౌండర్లు, వికెట్ కీపర్/బ్యాటర్లు, ఫాస్ట్ బౌలర్లు, స్పిన్ బౌలర్లు వంటి విభాగాల వారీగా క్యాప్డ్ ఆటగాళ్లతో ప్రారంభం అవుతుంది. తరువాత, అన్ క్యాప్డ్ ఆటగాళ్లకు కూడా ఇదే వరుస క్రమంలో జరిగే ఛాన్స్ ఉంది.

# ఐపిఎల్ వేలంలో భారీ ధర

- యాషిస్లో డకౌట్- గ్రీన్ కోసమే చర్చంతా!
- మూడో టెస్ట్ మ్యాచ్- విఫలమైన ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ కామెరూన్



ఐపీఎల్ 2026 మినీ వేలంలో ఆస్ట్రేలియా ఆల్రౌండర్ కామెరూన్ గ్రీన్ భారీ ధర పలికి మరోసారి వార్తల్లో నిలిచాడు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధరకు అమ్ముడుపోయిన మూడో ఆటగాడిగా గ్రీన్ రికార్డు సృష్టించాడు. అతడిని కోల్కతా నైట్ రైడర్స్ రూ.25.20 కోట్ల భారీ మొత్తానికి సొంతం చేసుకుంది. ఈ వేలం ఫలితాలు క్రికెట్ అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తించగా, గ్రీన్పై కోల్కతా పెట్టిన నమ్మకం మరోసారి చర్చనీయాంశంగా మారింది.అయితే వేలం ముగిసి కొన్ని గంటల వ్యవధిలోనే గ్రీన్కు నిరాశ ఎదురైంది. యాషెస్ సిరీస్లో భాగంగా అడిలైడ్ వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్ మ్యాచ్లో అతడు విఫలమయ్యాడు. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్లో బ్యాటింగ్కు వచ్చిన గ్రీన్ ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరాడు. రెండు బంతులు మాత్రమే ఎదుర్కొన్న అతడు ఇంగ్లాండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ బౌలింగ్లో బ్రైడన్ కార్స్కు క్యాచ్ ఇచ్చి డకౌట్గా వెనుదిరిగాడు. ఐపీఎల్లో భారీ ధర పలికిన వెంటనే అంతర్జాతీయ మ్యాచ్లో డకౌట్ కావడం అభిమానులను ఆశ్చర్యానికి గురి చేసింది.

ఈ మ్యాచ్లో టాస్ గెలిచిన ఇంగ్లాండ్ జట్టు ఆస్ట్రేలియాను ముందుగా బ్యాటింగ్కు ఆహ్వానించింది. ఆసీస్ ఇన్నింగ్స్ ఆరంభంలోనే ఇంగ్లాండ్ బౌలర్లు కట్టుదిట్టమైన బౌలింగ్తో ఒత్తిడి తెచ్చారు. ఓపెనర్లు ట్రావిస్ హెడ్, జేక్ వెదరాల్డ్ ఎక్కువసేపు క్రీజులో నిలబడలేకపోయారు. హెడ్ 28 బంతుల్లో 10 పరుగులు మాత్రమే చేసి ఔటయ్యాడు. వెదరాల్డ్ 27 బంతుల్లో 18 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన మార్నస్ లబుషేన్ కూడా పెద్ద స్కోరు చేయలేకపోయాడు. అతడు 40 బంతుల్లో 19 పరుగులకే పరిమితమయ్యాడు. అయితే మరో వైపు ఉస్మాన్ ఖవాజా మాత్రం నిలకడగా ఆడుతూ ఆసీస్ ఇన్నింగ్స్ను ఆదుకున్నాడు. ఖవాజా అద్భుతమైన బ్యాటింగ్తో హాఫ్సెంచరీ సాధించాడు. 126 బంతులు ఎదుర్కొని 82 పరుగులు చేశాడు. అతడి ఇన్నింగ్స్లో 10 ఫోర్లు ఉన్నాయి. కష్టకాలంలో జట్టును నిలబెట్టిన ఖవాజా ప్రదర్శనకు అభిమానులు, విశ్లేషకులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఖవాజాతో పాటు అలెక్స్ క్యారీ కూడా కీలక ఇన్నింగ్స్ ఆడాడు. క్యారీ 67 బంతుల్లో 44 పరుగులు చేసి క్రీజులో అజేయంగా నిలిచాడు. అతడి ఇన్నింగ్స్లో 4 ఫోర్లు ఉన్నాయి. ఈ ఇద్దరి భాగస్వామ్యం వల్ల ఆస్ట్రేలియా జట్టు కొంతమేర గౌరవప్రదమైన స్కోరుకు చేరింది. 47.2 ఓవర్లు ముగిసేసరికి ఆసీస్ జట్టు 5 వికెట్లు కోల్పోయి 185 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాడు. 3 కీలక వికెట్లు పడగొట్టాడు. బ్రైడన్ కార్స్, విల్ జాక్స్ తలో వికెట్ సాధించి జట్టుకు సహకరించారు. పేస్, స్వింగ్తో ఇంగ్లాండ్ బౌలర్లు ఆసీస్ బ్యాట్స్మన్లను కట్టడి చేశారు. ఈ యాషెస్ సిరీస్లో ఇప్పటికే రెండు టెస్టులు గెలిచిన ఆస్ట్రేలియా జట్టు 2-0 ఆధిక్యంలో కొనసాగుతోంది. మూడో టెస్టులోనూ మంచి స్థితిలో నిలవాలని ఆసీస్ ఆశిస్తోంది.ఇదిలా ఉండగా, ఐపీఎల్ వేలం తర్వాత కోల్కతా నైట్ రైడర్స్లో చేరడంపై కామెరూన్ గ్రీన్ ఆనందం వ్యక్తం చేశాడు. 'ఈ సంవత్సరం కోల్కతా జట్టులో భాగం కావడం చాలా సంతోషంగా ఉంది. ఈడెన్ గార్డెన్స్లో ఆడేందుకు, అక్కడి వాతావరణానికి అలవాటుపడేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. ఇది మా జట్టుకు మంచి సంవత్సరం కావాలని కోరుకుంటున్నా' అని గ్రీన్ ఓ వీడియో సందేశంలో తెలిపాడు.

# ప్రపంచ కప్ టిక్కెట్లపై వివాదం



అమెరికా, కెనడా మరియు మెక్సికోలో జరగనున్న 2026 టోర్నమెంట్ టిక్కెట్ల ధరలపై అభిమానుల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైన నేపథ్యంలో, ప్రపంచ కప్ నిర్వాహకులు మంగళవారం నాడు ఒక కొత్త తక్కువ ధర టిక్కెట్ల విభాగాన్ని ఆవిష్కరించారు. ఫుట్బాల్ ప్రపంచ పాలక మండలి ఫిఫా ఒక ప్రకటనలో, ఫైనల్తో సహా మొత్తం 104 మ్యాచ్ల కోసం 60 డాలర్ల ధరతో పరిమిత సంఖ్యలో "సపోర్టర్ ఎంట్రీ టైర్" టిక్కెట్లను సృష్టించినట్లు తెలిపింది.ఈ ప్రణాళిక "టోర్నమెంట్ అంతటా తమ జాతీయ జట్లను అనుసరించే ప్రయాణ అభిమానులకు మరింత మద్దతు ఇవ్వడానికి రూపొందించబడింది" అని అది పేర్కొంది. 60 డాలర్ల (51 యూరోలు) టిక్కెట్లు అర్హత సాధించిన జట్ల అభిమానుల కోసం కేటాయించబడతాయని మరియు ప్రతి జాతీయ సమాఖ్య కేటాయింపులో 10 శాతంగా ఉంటాయని ఫిఫా తెలిపింది.గత వారం టిక్కెట్ల ధరలను "అధికమైనవి" మరియు "ఖగోళ సంబంధమైనవి" అని అభివర్ణించిన అభిమానుల బృందం ఫుట్బాల్ సపోర్టర్స్ యూరప్ ఫిఫా చాలా తక్కువగా అందిస్తోందని ప్రతిస్పందించింది. "ఫిఫా తన అసలు ప్రణాళికలు కలిగించే నష్టాన్ని గుర్తించడాన్ని మేము స్వాగతిస్తున్నప్పటికీ, ఈ సవరణలు సరిపోవు," అని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది.గత వారం, ఖతార్లో 2022లో ఉన్న ధరల కంటే టిక్కెట్ల ధరలు దాదాపు ఐదు రెట్లు ఎక్కువగా ఉన్నాయని పేర్కొంది, 2026 కోసం ఫిఫా నిర్ణయించిన ధరలను "ప్రపంచ కప్ సంప్రదాయానికి ఒక స్మారక ద్రోహం"గా అభివర్ణించింది. "ఒక అభిమాని తమ జట్టును మొదటి మ్యాచ్ నుండి ఫైనల్ వరకు అనుసరించాలంటే వారికి కనీసం 6,900 డాలర్లు ఖర్చవుతుంది," అని అది ఆ సమయంలో పేర్కొంది, 2018లో విడుదల చేసిన బిడ్ పత్రంలో ప్రపంచ కప్ నిర్వాహకులు 21 డాలర్ల నుండి టిక్కెట్లను అందిస్తామని వాగ్దానం చేశారని కూడా జోడించింది.'బుజ్జగింపు వ్యూహం' మంగళవారం నాడు, ఫిఫా పాక్షికంగా టిక్కెట్ల విషయంలో వెనక్కి తగ్గడం, వచ్చే ఏడాది టోర్నమెంట్ కోసం ధరలను ఎలా నిర్ణయించారనే దానిలోని లోపాలను బయటపెట్టిందని పేర్కొంది. "ప్రస్తుతానికి, ప్రపంచవ్యాప్తంగా వచ్చిన ప్రతికూల వ్యతిరేకత కారణంగా ఇది కేవలం ఒక బుజ్జగింపు వ్యూహం తప్ప మరేమీ కాదని మేము ఫిఫా ప్రకటనను చూస్తున్నాము," అని తెలిపింది. ఇది ఫిఫా టికెటింగ్ విధానం ఖచ్చితమైనది కాదని, హడావిడిగా, మరియు ఫిఫా సొంత సభ్య సంఘాలతో సహా సరైన సంప్రదింపులు లేకుండా నిర్ణయించబడిందని చూపిస్తుంది. "ప్రజాబాహుళ్యానికి అందుబాటులో ఉన్న కేటాయింపుల ఆధారంగా, దీని అర్థం ప్రతి మ్యాచ్కు మరియు జట్టుకు అత్యుత్తమంగా కేవలం కొన్ని వందల మంది అభిమానులు మాత్రమే 60 అమెరికన్ డాలర్ల ధరలను సద్వినియోగం చేసుకోగలుగుతారు, అయితే అధిక సంఖ్యాకులు మునుపెన్నడూ లేనంత అధికంగా, దోపిడీ ధరలను చెల్లించవలసి ఉంటుంది."దివ్యాంగ అభిమానులకు లేదా వారి సహచరులకు ఎలాంటి ఏర్పాట్లు చేయడంలో విఫలమవడంపై కూడా ఆ సంస్థ విమర్శించింది. బ్రిటన్ ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్ ఎఫ్ఎస్ఇ అభిప్రాయాన్ని ప్రతిధ్వనిస్తూ, ఫిఫా యొక్క చౌకైన టికెట్ వర్గం సరిపోదని పేర్కొన్నారు. "కొన్ని తక్కువ ధరల మద్దతుదారుల టిక్కెట్లపై ఫిఫా చేసిన ప్రకటనను నేను స్వాగతిస్తున్నాను," అని స్టార్మర్ రాశారు."కానీ ఇంగ్లాండ్ టిక్కెట్ల కోసం పొదుపు చేసిన వ్యక్తిగా, టిక్కెట్లను మరింత సరసమైనవిగా చేయడానికి ఫిఫా మరిన్ని చర్యలు తీసుకోవాలని నేను ప్రోత్సహిస్తున్నాను, తద్వారా కాకుండా ఉంటుంది."




## ఆసియా క్రీడల ట్రయల్స్లో
# తెలంగాణ సెయిలర్లకు 4 పతకాలు



హైదరాబాద్, డిసెంబర్ 17:ముంబై వేదికగా జరిగిన 2026 ఆసియా క్రీడల మొదటి సెలక్షన్ ట్రయల్స్లో తెలంగాణ సెయిలర్లు పతకాల పంట పండించారు. వివిధ విభాగాల్లో పోటీపడిన రాష్ట్ర క్రీడాకారులు ఒక స్వర్ణం, రెండు రజతాలు, ఒక కాంస్య పతకం సాధించి జాతీయ స్థాయిలో రాష్ట్ర కీర్తిని చాటారు. అండర్-18 జూనియర్ స్కిఫ్ విభాగంలో లాహిరి కొమరవెల్లి - ఈశ్వ సూరగాణి గౌడ్ జోడీ అగ్రస్థానంలో నిలిచి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఇదే విభాగంలో దీక్షిత కొమరవెల్లి - అబ్దుల్ రహీమ్ ద్వయం స్వల్ప పాయింట్ల తేడాతో రజత పతకాన్ని గెలుచుకుంది. సీనియర్ స్కిఫ్ క్లాస్లో తనుజ కామేశ్వర్ - ధరణి లావేటి జోడీ రజతంతో మెరవగా, వినోద్ దండు - అరవింద్ మహ్లోట్ బృందం కాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది.

పతకాలు సాధించిన వారిలో ఎక్కువమంది యాట్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ (వైసీహెచ్) సెయిలర్లే కావడం విశేషం. హుస్సేన్ సాగర్లో అంతర్జాతీయ కోచ్ల పర్యవేక్షణలో శిక్షణ పొందిన వీరు, ముంబైలో 45 రోజుల పాటు సాధన చేసి పతకాలు సాధించారు. ముఖ్యంగా భారత్ లోని అత్యుత్తమ నేవీ క్రీడాకారిణులు హర్షిత తోమర్, శీతల్ వర్మలకు దీటుగా తనుజ, ధరణి పోటీ పడటం అందరినీ ఆకట్టుకుంది.

మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలల (ఎంజేపీటీ) నుంచి ఎంపికైన ఈశ్వ గౌడ్ , అరవింద్ మహ్లోట్ కేవలం ఏడు నెలల శిక్షణలోనే జాతీయ స్థాయి పతకాలు సాధించి తమ సత్తా చాటారు. వీరి ప్రతిభను ఎంజేపీటీ కార్యదర్శి బి. సైదులు కొనియాడారు.ప్రస్తుతం ఈ విజేతలు కోచ్ శివప్రసాద్ ఆధ్వర్యంలో సుచరిత అకాడమీలో ఫిట్నెస్ శిక్షణ పొందుతున్నారు. వచ్చే ఏడాది జనవరి, ఫిబ్రవరి నెలల్లో జరగబోయే తదుపరి ట్రయల్స్కు ముందు అనుభవం కోసం చెన్నైలో నిర్వహించే ఇండియా ఇంటర్నేషనల్ రెగట్టాలో వీరు పాల్గొననున్నారు. లోపాలను సరిదిద్దుకుని జపాన్ ఆసియా క్రీడలకు అర్హత సాధించడమే తమ అంతిమ లక్ష్యమని యాట్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షుడు సుహీమ్ షేక్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం, సంక్షేమ పాఠశాలల ప్రోత్సాహం ఈ విజయాల్లో కీలక పాత్ర పోషించాయని ఆయన పేర్కొన్నారు.

# భారత ఫుట్ బాల్పై మెస్సీ ఆశ




భారతదేశంలో ఫుట్బాల్కు "ఉజ్వల భవిష్యత్తు" ఉందని లియోనెల్ మెస్సీ ఆశాభావం వ్యక్తం చేశాడు మరియు మూడు రోజుల సుడిగాలి పర్యటన సందర్భంగా తనకు లభించిన "ఉదార ఆతిథ్యం"కి కృతజ్ఞతలు తెలిపాడు, ఈ పర్యటనలో నాలుగు వేర్వేరు నగరాల్లో అర్జెంటీనా మేధావిని చూడటానికి వేలాది మంది అభిమానులు ఎగబడ్డారు. జామ్నగర్లోని అనంత్ అంబానీ స్థాపించిన వంటారా వన్యప్రాణుల రక్షణ, పునరావాసం మరియు పరిరక్షణ కేంద్రాన్ని సందర్శించడానికి తన బసను ఒక రోజు పొడిగించిన తర్వాత, బుధవారం మియామిలోని తన స్థావరానికి మెస్సీ బయలుదేరాడు. 38 ఏళ్ల మెస్సీ ఇన్స్టాగ్రామ్లో భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్, బాలీవుడ్ నటి కరీనా కపూర్ ఖాన్ మరియు అనేక మంది యువ ఫుట్బాల్ క్రీడాకారులతో తన సంభాషణలను కలిగి ఉన్న పర్యటన యొక్క ఒక నిమిషం హైలైట్స్ క్లిప్పు పోస్ట్ చేశాడు. "భారతదేశంలో ఫుట్బాల్కు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని నేను ఆశిస్తున్నాను" అని అతను వీడియో కింద రాశాడు.భారత ఫుట్బాల్ అత్యల్ప స్థితిలో ఉన్న సమయంలో అతని శుభాకాంక్షలు వస్తున్నాయి.వాణిజ్య భాగస్వామి లేకపోవడం వల్ల దేశీయ సీజన్ ఆగిపోయింది మరియు వరుస పేలవమైన ఫలితాల తర్వాత జాతీయ జట్టు అదృష్టం స్వేచ్ఛగా పతనంలో ఉంది.పరిపాలనా సమస్యలపై కొనసాగుతున్న కోర్టు కేసు విధాన పక్షవాతాన్ని మరింత తీవ్రతరం చేసింది.ప్రపంచంలో అత్యంత గుర్తింపు పొందిన మరియు ఆరాధించబడే క్రీడాకారులలో ఒకరైన ఈ సూపర్ స్టార్ స్ట్రైకర్, ఈ పర్యటనలో ఎటువంటి పోటీ ఫుట్బాల్ ఆడలేదు.ఈ పర్యటనలో అతనితో పాటు ఉరుగ్వే గొప్ప మరియు సన్నిహిత స్నేహితుడు లూయిస్ సువారెజ్ మరియు అర్జెంటీనా సహచరుడు రోడ్రిగో డి పాల్ కూడా ఉన్నారు.కోల్కతాతో సహా నాలుగు నగరాల్లో టిక్కెట్లు ఉన్న ఈవెంట్ల కోసం మెస్సీ స్టేడియంలో కనిపించాడు, రాజకీయ నాయకులు మరియు అధికారులు అతన్ని చుట్టుముట్టడంతో, సీటు కోసం వేలల్లో డబ్బు చెల్లించిన అభిమానులకు ఐకాన్ యొక్క స్పష్టమైన దృశ్యాన్ని నిరాకరించడంతో పరిస్థితి వికారంగా మారింది.దీనితో ఆందోళన చెందిన ప్రేక్షకులు సాల్ట్ లేక్ స్టేడియంలో విధ్వంసానికి పాల్పడ్డారు, దీనితో మెస్సీని మొదట అనుకున్న సమయం కంటే త్వరగా తిరిగి పంపించారు.అయితే, అతను హైదరాబాద్, ముంబై మరియు ఢిల్లీలకు తన సందర్శనలు సజావుగా గడిచిపోయాయి, యువ ఆటగాళ్లతో కొద్దిసేపు ఆడటంతో పాటు చిత్రాలకు పోజులివ్వడం మరియు తన కొన్ని వార్మప్ రొటీన్లను ప్రదర్శించడం ద్వారా అభిమానులను ఆకర్షించాడు."...మేము ఈ ప్రేమనంతా మాతో తీసుకువెళుతున్నాము మరియు మేము ఖచ్చితంగా తిరిగి వస్తాము, ఒక రోజు మ్యాచ్ ఆడటానికి లేదా మరొక సందర్భంలో ఆశిస్తున్నాము, కానీ మేము ఖచ్చితంగా భారతదేశాన్ని సందర్శించడానికి తిరిగి వస్తాము" అని ఢిల్లీలో పర్యటన యొక్క చివరి దశ తర్వాత అతను చెప్పాడు.

# జాతీయ జట్టుకు కమలిని




తమిళనాడులోని మధురైకి చెందిన 17 ఏళ్ల క్రికెటర్ కమలినీ గుణలన్, జాతీయ వేదికపై తన ప్రతిభను ప్రదర్శించడానికి సిద్ధంగా ఉంది. దేశవాళీ క్రికెట్లో తన నైపుణ్యాలను ప్రదర్శించిన తర్వాత, ఆమె రాబోయే శ్రీలంకతో జరిగే టీ20 క్రికెట్ సిరీస్లో బ్యాటర్గా మరియు వికెట్ కీపర్గా భారత మహిళల క్రికెట్ జట్టులో చోటు సంపాదించుకుంది.ఐదు మ్యాచ్ల మహిళల టీ20 సిరీస్ డిసెంబర్ 21 నుండి 30 వరకు విశాఖపట్నం మరియు తిరువనంతపురంలో జరగనుంది. ఈ సిరీస్లోని మొదటి రెండు మ్యాచ్లు విశాఖపట్నంలో, మిగిలిన మ్యాచ్లు తిరువనంతపురంలో జరుగుతాయి. ఈ సిరీస్ కోసం భారత మహిళల క్రికెట్ జట్టులో 15 మంది క్రీడాకారిణులు ఉన్నారుబీ కమలిని కొత్తగా జట్టులోకి ఎంపికైంది.12 ఏళ్ల వయస్సు నుండే తన కుమార్తెకు క్రికెట్పై ఉన్న ఆసక్తిని గమనించి, కమలిని తండ్రి గుణలన్ ఆమెను ఒక క్రికెట్ అకాడమీలో చేర్పించారు. కమలిని క్రికెట్ శిక్షణ కోసం వారి కుటుంబం చెన్నైకి మారింది. ఆ తర్వాత, చెన్నై సూపర్ కింగ్స్ అకాడమీలో శిక్షణ పొందిన కమలిని, తన జట్టుకు ఓపెనింగ్ బ్యాట్స్మెన్గా మరియు వికెట్ కీపర్గా స్థానిక మ్యాచ్లలో అద్భుతంగా రాణించింది.

సూర్య www.suryaa.com

# సినిమా



ఇటీవలి కాలంలో టెక్నాలజీ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్.. మన రోజువారి జీవితంలో భాగం అయిపోతూ వస్తోంది. కానీ అదే టెక్నాలజీని కొందరు తప్పుగా ఉపయోగిస్తూ..ఇతరులకు తీవ్రమైన మానసిక వేదన.. నష్టాలు.. కలిగిస్తున్నారు. ముఖ్యంగా సినిమా ఇండస్ట్రీలో ఉండే హీరోయిన్స్.. ఈ సమస్యను ఎక్కువగా ఎదుర్కొంటున్నారు. సోషల్ మీడియాలో నిమిషాల వ్యవధిలోనే నకిలీ ఫోటోలు..డీప్ ఫేక్ వీడియోలు..అసత్య కథనాలు వైరల్ అవుతున్నాయి.

## రష్మిక తరువాత శ్రీలీల కూడా అదే బాటలో

ఇంతకుముందు హీరోయిన్ రష్మిక మందన్నకు సంబంధించిన డీప్ ఫేక్ వీడియో దేశవ్యాప్తంగా పెద్ద సంచలనం సృష్టించింది. అప్పట్లో చాలామంది.. ఈ విషయంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ కూడా చేశారు. అయినప్పటికీ.. ఆ ఘటన తర్వాత కూడా ఏఐ దుర్వినియోగం ఆగలేదు. ఆ తర్వాత కూడా ఎంతోమంది హీరోయిన్స్ ఈ సమస్యలు ఎదుర్కొన్నారు. ఇప్పుడు ఇదే సమస్య శ్రీలీలకూ ఎదురైంది. ఇక ఇదే విషయంపై ఇన్‌స్టాగ్రామ్ లో ఎమోషనల్ అయ్యింది ఈ హీరోయిన్. సోషల్ మీడియాలో ఒక ఎమోషనల్ పోస్ట్ షేర్ చేస్తూ..ఏఐతో తయారయ్యే నకిలీ కంటెంట్‌కు మద్దతివ్వొద్దని చెప్పింది. టెక్నాలజీ మన జీవితాన్ని సులభం చేయడానికి ఉండాలి కానీ ఇబ్బంది పెట్టడానికి కాదని ఆమె అభిప్రాయం వ్యక్తం చేసింది. "నేను చేతులు జోడించి ప్రతి సోషల్ మీడియా యూజర్‌ను ఒకటే కోరుతున్నాను. దయచేసి ఏఐతో తయారయ్యే అర్థంలేని కంటెంట్‌కు మద్దతివ్వకండి. టెక్నాలజీని ఉపయోగించండి.. అంతేగాని దుర్వినియోగం చేయకండి. రెండింటి మధ్య చాలా తేడా ఉంది. టెక్నాలజీ జీవితం సులభం చేయడానికి ఉండాలి, కష్టం చేయడానికి కాదు" అని స్పష్టంగా చెప్పింది. అంతేకాదు, సినిమా రంగంలో పనిచేసే ప్రతి అమ్మాయి గురించి కూడా ఆమె మాట్లాడింది. "సినిమా రంగంలో ఉన్న ప్రతి అమ్మాయి ఎవరికో ఒకరి కూతురు, మనవరాలు, సోదరి, స్నేహితురాలు లేదా సహోద్యోగి అయి ఉంటుంది. మేము అందరం కూడా సురక్షిత వాతావరణంలో పని చేస్తున్నామనే నమ్మకంతో ఈ ఇండస్ట్రీలో ఉండాలనుకుంటున్నాం. సినిమాలతో బిజీగా ఉండడం వల్ల ఆన్‌లైన్‌లో జరుగుతున్న చాలా విషయాలు నాకు తెలియలేదు. వాటిని నా దృష్టికి తీసుకొచ్చిన వారందరికీ ధన్యవాదాలు. సాధారణంగా నేను చిన్న విషయాలను పట్టించుకోను. కానీ ఇది మాత్రం చాలా బాధాకరంగా ఉంది. నా తోటి నటీమణులు కూడా ఇదే సమస్యను ఎదుర్కొంటున్నారు" అని తెలిపింది. "గౌరవంతో, ప్రేక్షకులపై నమ్మకంతో మీ అందరిని మా వెంట నిలవమని కోరుతున్నాను. ఇకపై ఈ విషయాన్ని అధికారులే చూసుకుంటారు" అని శ్రీలీల తన పోస్ట్‌ను ముగించింది.



## మైత్రి, ఉషా పిక్చర్స్ చేతిలో 'శంబాల'

వెర్సటైల్ యాక్టర్ ఆది సాయి కుమార్ నటిస్తున్న సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'శంబాల : ఎ మిస్టికల్ వరల్డ్'. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్ అన్నభిమోజు, మహీధర్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రానికి యగంధర్ ముని దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో అర్చన అయ్యర్, స్వసిక, రవివర్మ, మధునందన్, శివ కార్తీక్ తదితరులు కీలక పాత్రల్ని పోషించారు. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన బిజినెస్ పూర్తయిన సంగతి తెలిసిందే. అయితే ఈ చిత్రంపై ఉన్న క్రేజ్, బజ్, డిమాండ్ మేరకు ఫ్యాన్సీ రేటుకే మేకర్స్ అమ్మేశారు. 'శంబాల' నుంచి ఇప్పటి వరకు రిలీజ్ చేసిన ప్రతీ కంటెంట్ ఆడియెన్స్‌లో అంచనాల్ని పెంచేసింది. ఇక సోషల్ మీడియాలో అయితే శంబాల మేకింగ్ వీడియో, టీజర్, ట్రైలర్ ఇలా అన్నీ కూడా ట్రెండ్ అయ్యాయి. ఇక డిసెంబర్ 25 రాబోతోన్న 'శంబాల' బ్లాక్ బస్టర్ అని ట్రేడ్ సర్కిళ్లలో బలంగా వినిపిస్తోంది. దీనికి తగ్గట్టుగా భారీ డిస్ట్రిబ్యూషన్ సంస్థలు 'శంబాల'ని అన్ని ఏరియాల్లో డిస్ట్రిబ్యూట్ చేస్తున్నాయి. నైజాం ఏరియాలో మైత్రి, ఏపీ, సీడెడ్ ఏరియాలో ఉషా పిక్చర్స్ 'శంబాల' మూవీని భారీ ఎత్తున డిస్ట్రిబ్యూట్ చేస్తున్నాయి. ఇక ఓవర్సీస్‌లో సైతం ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు. ఓవర్సీస్ బాధ్యతల్ని మూన్ షైన్ సినిమాస్ తీసుకుంది. ఇక కర్ణాటకలో ఈ సినిమాను కుమార్ బెంగళూర్ ఫిల్మ్స్ డిస్ట్రిబ్యూట్ చేస్తోంది. ఇప్పటికే 'శంబాల' క్రేజ్‌ను క్యాష్ చేసుకునేందుకు ఓటీటీ సంస్థలో ఆహా పోటీ పడి గెలిచింది.



## ఎన్టీఆర్ మళ్లీ అదే రిస్క్

జక్కన్న తెరకెక్కించిన పాన్ ఇండియా వండర్ ఆర్ఆర్ఆర్. గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్‌తో కలిసి మెన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ నటించిన ఈ మూవీ ప్రపంచ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారడమే కాకుండా ఎన్నో ఏళ్లుగా కలగా మిగిలిపోయిన ఆస్కార్ కలని నిజం చేసి కోట్లాది భారతీయుల ప్రశంసల్ని సొంతం చేసుకుంది. ఈ సినిమాతో ఎన్టీ



ఆర్ వరల్డ్ వైడ్‌గా క్రేజ్‌ని సొంతం చేసుకోవడం, హాలీవుడ్ డైరెక్టర్స్ దృష్టిని ఆకర్షించడం తెలిసిందే. ఆ క్రేజ్‌తో బాలీవుడ్ మేకర్స్ ఎన్టీఆర్ వెంట పడ్డారు. అలా ఎన్టీఆర్‌తో వార్ 2 చేయించారు. బాలీ వుడ్ క్రేజీ ఫిల్మ్ కంపనీ యష్ రాజ్ ఫిల్మ్స్ ఈ భారీ యాక్షన్ స్పై థ్రిల్లర్‌ని నిర్మించింది. యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో భాగంగా తెరకెక్కిన ఈ మూవీతో ఎన్టీఆర్ బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వడం తెలిసిందే. హృతిక్ రోషన్ హీరోగా నటించగా అయాన్ ముఖర్జీ తెరకెక్కించాడు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా ఏ భాషలోనూ ఆశించిన స్థాయిలో ప్రేక్షకుల్ని ఆకట్టుకోలేక ఎన్టీఆర్ అభిమానులకు షాక్ ఇచ్చింది. ముందు నుంచి ఎన్టీఆర్‌ది పవర్ ఫుల్ రోల్ అంటూ పరిచయం చేసిన మేకర్స్ చివరికి నెగెటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్ ఇవ్వడంతో ఒక్కసారిగా అభిమానులు షాక్ కు గురై వార్ 2పై తీవ్ర అసంతృప్తిని వెల్లగక్కారు. దీంతో భారీ అంచనాల మధ్య విడుదలైన వార్2 డిజాస్టర్ అనిపించుకుంది. రూ.300 పైచిలుకు బడ్జెట్‌తో నిర్మిస్తే అంతకు మించి బాక్సాఫీస్ వద్ద కలెక్షన్‌లు రాబట్టలేక చతికిల పడిపోయి మేకర్స్‌కి భారీ నష్టాలని మిగిల్చింది. దీంతో వార్ 2 అంగీకరించి ఎన్టీఆర్ తప్పు చేశాడని ఫ్యాన్స్‌తో పాటు తెలుగు ప్రేక్ష కులు ఫీలయ్యారు. ఎన్టీఆర్ బాలీవుడ్ ఎంట్రీ పేరుతో రిస్క్ చేశాడని, మళ్లీ అలాంటి తప్పు చేయొద్దని కామెం ట్‌లు చేశారు. ఇదిలా ఉంటే ఎన్టీఆర్ మళ్లీ అదే రిస్క్ చేయబోతున్నాడా? ...బాలీవుడ్ సినిమా పేరుతో మళ్లీ కెరీర్‌ని రిస్క్‌లో పెట్టబోతున్నాడా? అంటే అవుననే వార్తలు జోరందుకున్నాయి. ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో ఓ భారీ పాన్ ఇండియా మూవీని చేస్తున్న విషయం తెలిసిందే. దీనికి సంబంధించిన షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే ఎన్టీఆర్ మరో సారి బాలీవుడ్ మూవీలో నటించబోతున్నాడని జోరుగా వార్తలు షికారు చేస్తున్నాయి.



## ఏఎన్ఆర్ కళాశాల కోసం 2 కోట్ల స్కాలర్‌షిప్ ఫండ్‌ని అనౌన్స్ చేసిన నాగ్



కింగ్ నాగార్జున అక్కినేని కృష్ణా జిల్లా గుడివాడలోని ఏఎన్ఆర్ కళాశాల వజ్రోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులు, సిబ్బంది, హాజరైన వారందరికీ ఒక చిరస్మరణీయ క్షణాన్ని అందించారు. ఈ సంద ర్భంగా నాగార్జున మాట్లాడుతూ,.. తన తల్లిదండ్రులైన అక్కినేని నాగేశ్వరరావు, అన్నపూర్ణ అక్కినేని జ్ఞాపకార్థం అక్కినేని కుటుంబం ఏఎన్ఆర్ కళాశాలలో 2 కోట్ల రూపాయల స్కాలర్‌షిప్ నిధిని ఏర్పాటు చేయనున్నట్లు అనౌన్స్ చేశారు. ఈ నిర్ణయం తాను, తన సోదరి సుశీల, సోదరుడు వెంకట్, మొత్తం ఏఎన్ఆర్ కుటుంబం కలిసి తీసుకున్నట్లు తెలిపారు. "ఈ నిధిని సరైన పద్ధతిలో అమలు చేయడానికి మేము ఏఎన్ఆర్ కళాశాల యాజమాన్యంతో కలిసి పని చేస్తాము. సంవత్సరాల క్రితం మా నాన్నగారు ఈ సంస్థకు లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చారు, ఆయన వారసత్వాన్ని కొనసాగించడం మా బాధ్యత. ఈ ప్రకటనకు విద్యార్థులు, అధ్యాపకుల నుంచి కరతాళ ధ్వనులు లభించాయి. ఇది కేవలం కుటుంబం యొక్క ఉదారతను మాత్రమే కాకుండా, విద్య, సమాజ సేవతో వారికి ఉన్న శాశ్వత అనుబంధాన్ని కూడా చాటింది.

## "గుర్రం పాపిరెడ్డి" బలమైన కథా నేపథ్యంతో ఫన్ జోన్ లో ఉంటుంది



నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న సినిమా "గుర్రం పాపి రెడ్డి". ఈ చిత్రాన్ని డా. సంధ్య గోలీ సమర్పణలో ప్రొడ్యూసర్స్ వేణు సద్ది, అమర్ బురా, జయకాంత్ (బాబీ) నిర్మిస్తున్నారు. డార్క్ కామెడీ కథతో ఇప్పటి వరకు మనం తెరపై చూడని కాన్సెప్ట్‌తో దర్శకుడు మురళీ మనోహర్ రూపొం దిస్తున్నారు. "గుర్రం పాపిరెడ్డి" సినిమా ఈ నెల 19న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో సినిమా హైలైట్స్ తెలిపారు హీరో నరేష్ అగస్త్య.

– నేను ఇప్పటిదాకా ఇలాంటి మూవీ చేయలేదు. గతంలో నేను నటించిన చిత్రాల్లో నా క్యారెక్టర్స్ సెటిల్డ్ గా ఉంటాయి. "గుర్రం పాపిరెడ్డి"లో నా క్యారెక్టర్ కొంచెం ఎనర్జిటిక్ గా నేనే లీడ్ తీసుకునేలా ఉంటుంది. మా డైరెక్టర్ మురళీ మనోహర్ ఈ కథ చెప్పాక బాగా నచ్చింది. ఆ తర్వాత మేము ఈ ప్రాజెక్ట్ వర్క్స్ కోసం ఏడాది పాటు ట్రావెల్ చేశాం. రాజు వెడ్స్ రాంబాయి హీరోయిన్ తేజస్వినీ మా మూవీ ప్రమోషన్స్ లో "గుర్రం పాపిరెడ్డి" బదులు గేదెల పాపిరెడ్డి అని చెప్పింది. ఆమె చెప్పింది తప్పు టైటిల్ అయినా బాగా వైరల్ అయ్యింది. ఆమె వల్ల మా సినిమా ఇంకొంతమందికి తెలిసింది.

– ఈ చిత్రంలో నేనొక పని కోసం వస్తాను. ఆ పని చేసేందుకు నాకు తెలిసిన వాళ్లలో కొందరు తెలివిలేని వాళ్లు కావాలి. వాళ్లను సెలెక్ట్ చేసుకుంటా. వాళ్లు నన్ను ప్రశ్నించినా మ్యానేజ్ చేయగలిగిన వాళ్లనే సెలెక్ట్ చేసుకుంటా. నేను వచ్చిన పని ఏంటి అనేది ట్రైలర్ లో కూడా రివీల్ చేయలేదు. ఒక శవం కోసం వేట సాగిస్తుంటాం. ఆ శవం ఎవరిది, ఏంటి అనేది కథలోని మెయిన్ పాయింట్.

– తెలివైన వాడు తెలివితక్కువ పనిచేస్తే, తెలివి లేని వాళ్లు తెలివైన పనిచేస్తే వాళ్ల జీవితాల్లో వచ్చిన పరిణామాలు ఏంటి అనేది ఈ మూవీ స్టోరీ లైన్. డార్క్ కామెడీ మూవీస్ అనే జానర్ లో మనకు గతంలో మూవీస్ వచ్చాయి గానీ అవి డార్క్ కామెడీ అని ట్యాగ్ పెట్టలేదు. ఎవరైనా కొన్ని ఇబ్బందుల్లో ఉంటే వాడికి బాధ కానీ మనకు నవ్వొస్తుంది. అదే డార్క్ కామెడీ. ఈ మూవీలోని క్యారెక్టర్స్ ఇబ్బంది పడుతుంటే ఆ సందర్భాలు ప్రేక్షకులనేలా ఉంటాయి. సినిమా అంతా ఫన్ జోన్ లో వెళ్తుంటుంది. ఈ మూవీకి బలమైన కథ ఉంది. ప్రతి సీన్ కామెడీగా వెళ్తున్నా వెనక ఒక స్ట్రాంగ్ స్టోరీ రన్ అవుతుంటుంది. ఇంటర్వెల్ కు ఆడియెన్స్ షాక్ అవుతారు.

– ఈ సినిమాను మా ప్రొడ్యూసర్స్ కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. ముఖ్యంగా అమర్ గారు సినిమా అనుకున్న బడ్జెట్ పెరిగినా క్వాలిటీ తగ్గకుండా చూసుకున్నారు. యోగి బాబు గారి కోసం మేము వెయిట్ చేశాం. బ్రహ్మానందం గారితో నాకు కాంబినేషన్ సీన్స్ లేవు గానీ యోగి బాబు గారితో ఉన్నాయి. ఆయన ఎంతో ఫ్రెండ్లీగా ఉండేవారు. నన్ను బైక్ మీద రామోజీ ఫిలిం సిటీలో తిప్పారు. ఫొటో తీసుకుందాం రా నరేష్ అంటూ సెల్ఫీ తీసుకున్నారు. ఇవన్నీ తనకు మెమొరీస్ అని ఆయన చెప్పడం హ్యాపీగా అనిపించింది.

## 'జిన్' పెద్ద సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను

సాదలమ్మ ఫిల్మ్ ప్రొడక్షన్స్, బిల్వ స్టూడియోస్ బ్యానర్‌ల మీద నిఖిల్ ఎం. గౌడ నిర్మించిన చిత్రం 'జిన్'. ఈ మూవీకి చిన్మయ్ రామ్ దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో అమ్మిత్ రావ్, పర్వేజ్ సింబా, ప్రకాష్ తుమినాడ్, రవి భట్, సంగీత వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఈ చిత్రం డిసెంబర్ 19న గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజ్ కందుకూరి, వీరభద్రం చౌదరి, సోహెల్ వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. భూతనాల చెరువు నేపథ్యం ఏంటి? కాలేజ్‌లో దాగి వున్న మిస్టరీ ఏంటి? అనే ఆసక్తికర ప్రశ్నలు రేకెత్తించేలా ట్రైలర్‌ను కట్ చేశారు. నలుగురు యువకులు ప్రేతాత్మలకు చిక్కడం, ఆ కాలేజీ భవనం నుంచి బయటకు రాలేకపోవడం, మధ్యలో జిన్ రాక వంటి అంశాలతో ఆద్యంతం ఆసక్తికరంగా ట్రైలర్‌ను చూపించారు. ఈ ట్రైలర్‌తోనే అందరినీ భయపెట్టించేశారు మేకర్స్. ఇందులోని విజువల్స్, ఆర్ఆర్ అందరినీ కట్టిపడేసేలా ఉన్నాయి. ట్రైలర్ లాంఛ్ అనంతరం ఈ కార్యక్రమంలో.. రాజ్ కందుకూరి మాట్లాడుతూలి .. "జిన్' టైటిల్ చాలా బాగుంది. గుడ్ జిన్, బ్యాడ్ జిన్ అని జిన్‌లో రెండు రకాలుంటాయి. హారర్ చిత్రాలకు రిస్క్ ఫ్యాక్టర్ తక్కువగా ఉంటుందని నేను భావిస్తాను. కరెక్ట్‌గా భయపెడితే ఆడియెన్స్ హారర్ చిత్రాల్ని ఆదరిస్తారు. సినిమాకు భాషా సరిహద్దులుండవు.



## 'పురుష' నుంచి వైష్ణవి పాత్ర

ఓ సినిమాను ఆడియెన్స్‌లోకి తీసుకెళ్లడం, చిత్రం విడుదలకు ముందే హైప్ పెంచడం అంటే మామూలు విషయం కాదు. కానీ 'పురుష:' టీం మాత్రం కేవలం కాన్సెప్ట్ పోస్టర్లు, ట్యాగ్ లైన్స్, ఇంట్రడక్షన్ పోస్టర్లతోనే అందరినీ ఆకట్టుకుంటున్నారు. బత్తుల సరస్వతి సమర్పణలో కళ్యాణ్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద బత్తుల కోటేశ్వరరావు 'పురుష:' సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో పవన్ కళ్యాణ్ బత్తుల హీరోగా పరిచయం కాబోతోన్నారు. ఈ సినిమాకు వీరు వులవల దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రంపై ఆడియెన్స్‌లో మంచి బజ్ క్రియేట్ అయిన సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు మూడు ప్రధాన పాత్రలకు సంబంధించిన పోస్టర్లు వచ్చిన సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు హీరోయిన్ వైష్ణవి కొక్కుర పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను గమనిస్తే ఆమె పాత్ర ఎలా ఉండబోతోందో అర్థం అవుతోంది. భార్యాభర్తల మధ్య గొడవ, ఒకే ఒరలో రెండు కత్తులు ఉండలేవు అనేట్టు సింబాలిక్‌గా చూపించినట్టు అనిపిస్తోంది. ఇక పోస్టర్లో 'కంటి చూపుతో కాదు కన్నీళ్లతో చంపేస్తా' అనే డైలాగ్ చూస్తుంటే ఈ పాత్ర ఎలా ఉంటుందో అందరికీ అర్థమై ఉంటుంది. మొత్తానికి ఒకరి నొకరు అలా సీరియస్‌గా చూసుకుంటూ ఉండటాన్ని గమనిస్తే ఈ చిత్రంలో భార్యాభర్తల పోరు ఏ రేంజ్‌లో చూపిస్తారో అర్థం చేసుకోవచ్చు. పవన్ కళ్యాణ్‌తో పాటుగా ఈ చిత్రంలో కసిరెడ్డి, సప్తగిరి పాత్రలు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తాయని పోస్టర్లను చూస్తే అర్థం అవుతోంది. ఇక ఈ చిత్రంలో వైష్ణవి కొక్కుర పోషిస్తున్న పాత్రకు సంబంధించిన పోస్టర్‌ని రిలీజ్ చేసి అందరినీ ఆకట్టుకున్నారు. ఇంకా ఇతర పాత్రలకు సంబంధించిన పోస్టర్లు ఇంకెంతగా ఆకట్టుకుంటాయో చూడాలి. ఈ చిత్రంలో వైష్ణవి కొక్కుర, విషిక, హాసిని సుధీర్‌లు కథానాయికలుగా నటించిన సంగతి తెలిసిందే. ఈ మూవీలో వెన్నెల కిషోర్, వి.టి.వి.గణేష్, అనంత శ్రీరామ్, పమ్మి సాయి, మిర్చి కిరణ్ వంటి కమెడియన్స్ అందరినీ కడుపుబ్బా నవ్విస్తారని టీం చెబుతోంది. ప్రస్తుతం ఈ సినిమాకి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044